అందుకే.. పంచశీల ఒప్పందం



2

# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ - శనివారం 14 ఫిబ్రవరి 2026 | సంపుటి: 10 | సంచిక: 40 | పేజీలు:12 | వెల రూ.5

ఆ డొమైన్ పేరుకు రూ. 634 కోట్లు




2

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | GUNTUR | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

# కాంగ్రెస్‌కు కిరీటం

## అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు కైవసం

### గాంధీభవన్‌లో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

### రేవంత్‌కు ప్రియాంక గాంధీ అభినందనలు



| కార్పొరేషన్లు | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | ఇతరులు |
|---|---|---|---|---|
| రామగుండం (60) | 38 | 13 | 1 | 8 |
| నిజామాబాద్ (60) | 17 | 1 | 28 | 14 |
| మహబూబ్‌నగర్ (59/60) | 29 | 15 | 7 | 8 |
| మంచిర్యాల (60) | 44 | 8 | 5 | 3 |
| కరీంనగర్ (66) | 14 | 9 | 30 | 13 |
| నల్గొండ (48) | 27 | 9 | 4 | 8 |
| కొత్తగూడెం (60) | 22 | 8 | 1 | 29 |

వివరాలు 3లో

| మున్సిపాలిటీలు మొత్తం 116 | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | హంగ్ |
|---|---|---|---|
| | 66 | 13 | 36 |

గమనిక: వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ దక్కించుకుంది

| మున్సిపాలిటీలు వార్డులు 2582 | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | ఇతరులు |
|---|---|---|---|---|
| | 1347 | 717 | 261 | 256 |

గమనిక: నారాయణ పేట జిల్లా మక్తల్ మున్సిపాలిటీ 6వ వార్డు బీజేపీ అభ్యర్థి కన్నుమూయడంతో ఎన్నిక జరుగలేదు.

## రెండేండ్ల మా పాలనకు సంపూర్ణ ఆమోదం

### గెలుపునందించిన ప్రజలకు ధన్యవాదాలు

### ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు ఈ విజయం అంకితం

### మున్సిపల్ ఎన్నికల్లో గెలుపుపై సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 13: మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల తీర్పు.. రెండేండ్ల తమ ప్రజా పాలనకు సంపూర్ణ ఆమోదంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివర్ణించారు. పేద, మధ్య తరగతి ప్రజల సంక్షేమం, ప్రపంచ స్థాయి ప్రణాళికలు, కార్యాచరణతో ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు ఈ తీర్పు ద్వారా తమ సంపూర్ణ ఆమోదం తెలిపారని తన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, పారదర్శక పాలనకు పునరంకితమవుతూ.. భవిష్యత్తులో ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్లను గొప్పగా అభివృద్ధి చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని సీఎం తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు జరిగిన ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టిన ప్రజలకు

...మిగతా 2లో

## క్యాంపు రాజకీయాలపై అప్రమత్తమైన ఎన్నికల సంఘం

### కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లకు మార్గదర్శకాలు

### విజేతలు ప్రైవేట్, టూరిస్ట్ బస్సుల్లో వెళ్లొద్దు

### ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే నోటీసులివ్వాలని ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో): రాష్ట్ర వ్యాప్తంగా 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఫలితాలు వెల్లడయ్యాయి. శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ ప్రక్రియ రాత్రి వరకూ కొనసాగింది.

...మిగతా 2లో

## అభివృద్ధి, సంక్షేమానికే పట్టణ ప్రజల ఓటు: డిప్యూటీ సీఎం భట్టి




హైదరాబాద్, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో): మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో పట్టణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నేతలు ప్రతి రోజు గాలి కబుర్లు చెబుతూ కట్టు కథలు వినిపిస్తూ రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న విమర్శలను గమనించి ఎన్నికలలో సరైన తీర్పు ఇచ్చారని స్పష్టం చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డితో కలిసి నిర్వహించిన మీడియా ప్రతినిధుల సమావేశంలో భట్టి మాట్లాడుతూ ప్రజల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత ఈ ఫలితాలతో స్పష్టమైందన్నారు. పట్టణ ప్రజలు ఇచ్చిన ఈ తీర్పుతో ప్రజా ప్రభుత్వం బాధ్యత మరింత పెరిగిందనీ, అత్యున్నత ప్రమాణాలతో పాలన అందిస్తామని తెలిపారు. పార్లమెంటు ఎన్నికల్లో, ఆ తరువాత కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఆ తరువాత పంచాయతీ ఎన్నికల్లో వరుసగా ప్రజా ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారనీ, ప్రతిపక్షలు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు.

## ఇందిరమ్మ ప్రభుత్వ పనితీరుపై తీర్పు: మంత్రి పొంగులేటి



హైదరాబాద్, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో): మున్సిపల్ ఎన్నికల ఫలితాలు రెండేళ్ల ఇందిరమ్మ ప్రభుత్వ పనితీరుపై తీర్పుగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలే కాదు, పట్టణ ప్రజలు కూడా ప్రభుత్వ పనితీరుపై పూర్తి సంతృప్తితో ఉన్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు. ఈ ఎన్నికలు రెండేళ్ల ప్రభుత్వ పనితీరుకు రెఫరెండమ్ అని తాను వ్యక్తిగతంగా ముందుగానే ప్రకటించాననీ, ఫలితాలు కూడా అదే విధంగా ఉన్నాయని పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ కనీసం పోటీ కూడా ఇవ్వలేకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనమనీ, కులాలు, మతాలు, ప్రాంతాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రతిపక్షాల ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టారన్నారు. ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వ పక్షాన నిలిచి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరిచారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.



## బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

### పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో): మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం అందించి, ప్రజా ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టారని పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ అన్నారు. ఈ ఎన్నికలలో విపక్షాల విష ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి,

...మిగతా 2లో

## బీజేపీ బలపడింది: రామచందర్‌రావు

హైదరాబాద్, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో): మున్సిపల్ ఎన్నికలలో బీజేపీ బలపడిందనీ, ఎక్కువ ఓట్లు, సీట్లు సాధించామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై ఆయన మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదనీ, త్రిముఖ పోరులో బీజేపీకి కొంత నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదనీ, అనేక చోట్ల హంగ్ వచ్చిందనీ రాష్ట్ర ప్రజలు మంచి తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. బీజేపీని ఓడించడానికి బీఆర్ఎస్, కాంగ్రెస్ కలిసి పనిచేశాయని ఈ సందర్భంగా రామచందర్‌రావు వ్యాఖ్యానించారు.

## దౌర్జన్యం చేస్తే..దండనే..!

### చట్టం ఎవరి చుట్టం కాదు • పోలీసులను దూషిస్తే...సహించం • రాష్ట్ర డీజీపీ హెచ్చరికలు



హైదరాబాద్,ఫిబ్రవరి 13(మనం,ప్రత్యేక ప్రతినిధి): విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై దౌర్జన్యాలకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని రాష్ట్ర డీజీపీ బి.శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈక్రమంలో శుక్రవారం రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న పోలీసులు, ప్రభుత్వ అధికారుల పై దౌర్జన్యాలకు పాల్పడినా, దురుసుగా ప్రవర్తించినా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని హెచ్చరించారు. నిబంధనల మేరకు ఎన్నికలను నిర్వహించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్న సిబ్బందిని దుర్భాషలాడటం, వారి మీద దాడులకు దిగడం వంటి చర్యలను

...మిగతా 2లో

## అక్రమ సరోగసి కేసులో ఈడీ దూకుడు

2

డాక్టర్ నమ్రత అరెస్ట్...రిమాండ్

నిందితురాలిపై మనీలాండరింగ్ కేసు నమోదు



3

## ఖాతా తెరిచిన కవిత?

## పీఎంఓ కొత్త భవనం 'సేవా తీర్థ్' ప్రారంభం

### పలు కొత్త పథకాలకు ఆమోదం తెలిపిన ప్రధాని మోదీ

రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ సాయమందించే 'పీఎం-రాహత్' పథకం ఆరంభం

వ్యవసాయ మౌలిక సదుపాయ నిధులు రూ. 2 లక్షల కోట్లకు పెంపు

స్టార్టప్ వ్యవస్థ వేగవంతానికి రూ.10 వేల కోట్ల నిధులు

ఢిల్లీ, ఫిబ్రవరి 13: ప్రధానమంత్రి కార్యాలయం కొత్త భవనం 'సేవా తీర్థ్'ను ప్రధాని మోడీ ప్రారంభించారు. స్వాతంత్ర్యానంతరం తొలిసారిగా పీఎంఓ కార్యాలయం కొత్త భవనంలోకి మారడం ఈ సందర్భంగా గమనార్హం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని రూ.100 ప్రత్యేక నాణేన్ని కూడా విడుదల చేశారు. ఇకనుంచి అత్యాధునిక వసతులున్న ఈ భవనం నుంచే ప్రధాని తన అధికారిక కార్యకలాపాలు కొనసాగిస్తారు.

'సేవా తీర్థ్'తోపాటు పలు కీలక మంత్రిత్వ శాఖలున్న కర్తవ్య భవన్ 1, 2 లను ప్రధాని ప్రారంభించారు. ప్రస్తుతమున్న పలు మంత్రిత్వ శాఖల భవనాలు, కార్యాలయాలు పాతవి కావడంతో రోజువారీ కార్యకలాపాలకు ఇబ్బందిగా మారుతోంది. దీంతో సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా అత్యాధునిక వసతులతో కొత్త భవనాల నిర్మాణం జరిగింది. ఇప్పటివరకు వేర్వేరు చోట్ల ఉన్న పీఎంఓ, జాతీయ భద్రతా మండలి కార్యాలయం, కేబినెట్ సెక్రటేరియట్లను ఇప్పుడు ఒకే ప్రాంగణం లోకి మార్చనున్నారు. కర్తవ్యభవన్ 1, 2లోకి న్యాయ, రక్షణ, ఆర్థిక, వైద్య ఆరోగ్య, వ్యవసాయం వంటి కీలక మంత్రిత్వ శాఖలను తరలించనున్నట్లు సమాచారం.




### 'పీఎం-రాహత్' పథక ఫైలుపై తొలి సంతకం

'సేవాతీర్థ్' ప్రారంభం సందర్భంగా ప్రధాని పలు పథకాలకు ఆమోదం తెలిపారు. అందులో 'పీఎం-రాహత్' ఒకటి. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం కింద రూ.1.5 లక్షల మేర నగదు రహిత చికిత్స అందనుంది. రోడ్డు ప్రమాద బాధితులకు గోల్డెన్

...మిగతా 2లో

# పీఎంఓ కొత్త భవనం 'సేవా తీర్థ్' ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

అవర్లో ఉచిత వైద్యం అందించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో దీనిని ప్రారంభించడం విశేషం. రోడ్డు ప్రమాద బాధితుడిని ఆసుపత్రికి తీసుకువచ్చిన వెంటనే వైద్య సేవలు ప్రారంభించాల్సి ఉంటుంది. ఒకవేళ తమవద్ద సౌకర్యాలు లేకపోతే వెంటనే మరో ఆసుపత్రికి పంపాల్సి ఉంటుంది. అందుకోసం సదరు ఆసుపత్రి వారే రవాణా సౌకర్యాలు కల్పించాలి. బాధితుడు డిశ్చార్జి అయిన తర్వాత వైద్య సేవలు అందించిన ఆసుపత్రి అందుకు సంబంధించిన బిల్లును ప్యాకేజీకి అనుగుణంగా పోర్టల్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. ప్రమాదం జరిగిన నాటి నుంచి ఏడు రోజుల వరకు ఈ సేవలు పొందొచ్చని గతంలో కేంద్రప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది.

ఈ పీఎం రాహత్‌తో ప్రారంభంతో పాటు.. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు నిధులను రూ.2 లక్షల కోట్లకు పెంచారు. దేశ స్టార్టప్ వ్యవస్థను వేగవంతం చేసేందుకు రూ.10 వేల కోట్ల నిధులు కేటాయింపు ఫైలుపై మోడీ సంతకాలు చేశారు.

# అక్రమ సరోగసి కేసులో ఈడీ దూకుడు

- డాక్టర్ నమ్రత అరెస్ట్...రిమాండ్
- నిందితురాలిపై మనీలాండరింగ్ కేసు నమోదు

**హైదరాబాద్,ఫిబ్రవరి 13(మనం,ప్రత్యేక ప్రతినిధి):** దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన అక్రమ సరోగసీ రాకెట్ కేసులో ఈడీ దూకుడు పెంచింది. ఈ కేసుకు సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణలపై డాక్టర్ నమ్రతను ఈడీ అధికారులు శుక్రవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.కాగా యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ అండ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో నమ్రత పసిపిల్లల దందా సాగించినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. సంతానం లేని దంపతుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి, వారికి సరోగసీ ద్వారా బిడ్డను అందిస్తామని నమ్మించి పెద్ద ఎత్తున నగదు చేతులు మార్చినట్లు ఈడీ గుర్తించింది. ముఖ్యంగా పేదరికంతో బిడ్డలను పెంచుకోలేని గర్భిణులను ఏజెంట్ల ద్వారా గుర్తించి, పుట్టిన వెంటనే శిశువులను కొనుగోలు చేసేవారని ఈడీ ఆరోపించింది. ఆడశిశువుకు రూ. 3.5 లక్షలు, మగశిశువుకు రూ. 4.5 లక్షలు చెల్లించి, వారిని సంతానం లేని దంపతులకు అమ్మేవారని దర్యాప్తులో వెల్లడైంది.ఈ రాకెట్‌పై హైదరాబాద్ గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు వివరాలు, ఎఫ్ఐఆర్‌లను ఈడీ స్వాధీనం చేసుకున్న విషయం విదితమే. అయితే ఆయా కేసులలో బెయిల్ పొందిన డాక్టర్ నమ్రతపై ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టింది. నిందితురాలు ఈడీ విచారణకు సహకరించకపోవడంతో తాజాగా పీఎంఎల్ఏ చట్టం కింద ఆమెను అరెస్ట్ చేశారు. ఇదిలా ఉండగా యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ అండ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో సికింద్రాబాద్‌లో ఉన్న ఆసుపత్రి లైసెన్సు రద్దు కాగా, విశాఖపట్నం కేంద్రంగా ఈ దందాను కొనసాగించినట్లు ఈడీ గుర్తించింది.

# దౌర్జన్యం చేస్తే..దండనే..!

(మొదటి పేజీ తరువాయి)

ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నరు. ప్రజాప్రతినిధులైనా, అభ్యర్థులైనా, రాజకీయ పార్టీల కార్యకర్తలైనా చట్టానికి ఎవరూ అతీతులు కారని, విధి నిర్వహణలో ఉన్న అధికారులను అడ్డుకుంటే చట్టం తన పని తాను చేసుకుపోతుందని తేల్చి చెప్పారు. ఏ రాజకీయ పార్టీకి చెందిన వారైనా, ఎంతటి ప్రభావశీల వ్యక్తులైనా సరే... ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులపై చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రభుత్వ, పోలీసు ఉద్యోగులపై ఏవైనా ఫిర్యాదు చేయదలుచుకుంటే రాష్ట్ర ఎన్నికల సంఘానికి, వారి పై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. రాజకీయ పలుకుబడితో చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుంటే చూస్తూ ఊరుకోమని తేల్చిచెప్పారు. .ఇప్పటికే పోలీసుల మీద, ప్రభుత్వ ఉద్యోగుల మీద చేసిన దౌర్జన్యాల గురించి విచారణ సాగుతోందన్నారు.

ఆయా ఘటనలపై నమోదైన కేసులపై సత్వరమే విచారణ పూర్తి చేసి తగు చర్యలు తీసుకోవాలని సీపీ, ఆయా జిల్లా ఎస్పీ లకు, సిపిలకు ఆదేశాలు జారీ చేశామని చెప్పారు.వోట్ల లెక్కింపు సందర్భంగా రాజకీయ నాయకులు, రాజకీయ శ్రేణులు ఎన్నికల సిబ్బందికి సహకరిస్తూ ఆదేశాలిచ్చామని డీజీపీ బి. శివధర్ రెడ్డి స్పష్టం చేశారు.

# కొడంగల్‌లో కాంగ్రెస్ ప్రభంజనం

**మహబూబ్ నగర్, ఫిబ్రవరి 13:** ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ.. తెలంగాణలోని అత్యధిక మున్సిపాలిటీల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతోంది. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది.

ఇదిలా ఉంటే రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో మాత్రం అధికార కాంగ్రెస్ కు షాక్ తగిలింది. హోరాహోరీగా సాగిన ఎన్నికల పోరులో మెజారిటీ వార్డులను గెలుచుకుని ఇక్కడ గులాబీ జెండాను ఎగురవేసింది. రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల కాంగ్రెస్ ముందంజలో ఉన్నప్పటికీ, ఇబ్రహీంపట్నం వంటి కీలక పట్టణాల్లో బీఆర్ఎస్ విజయం సాధించడం గమనార్హం. మొత్తంగా మధ్యాహ్నం వరకు వెలువడిన ఫలితాలను బట్టి రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ మెజారిటీ మున్సిపాలిటీలపై పట్టు సాధించే దిశగా సాగుతుండగా, బీఆర్ఎస్ కొన్ని కీలక స్థానాల్లో తన ఉనికిని చాటుకుంది.

# బాధపడకండి..

## పార్టీ ఓటమిపై గులాబీ శ్రేణులకు ధైర్యం చెప్పిన కేటీఆర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్ వేదికగా



కేటీఆర్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించామని వ్యాఖ్యానించారు. తమ విజయంతో కాంగ్రెస్ నేతల నోళ్లు మూతపడ్డాయని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో మనం ఓడిపోయామని బాధపడొద్దని గులాబీ శ్రేణులకు ధైర్యం చెప్పారు. 'నేనే రాజు.. నేనే మంత్రి' అన్నవాళ్లు చరిత్రలో కలిశారని కేటీఆర్ అన్నారు. రేవంత్రెడ్డికి దమ్మంటే ఫిరాయింపు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు వెళ్లాలని సవాల్ విసిరారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ కార్యకర్తలు బాగా పనిచేశారని కేటీఆర్ ప్రశంసించారు. 117 స్థానాల్లో మాకు మంచి ఫలితాలు వచ్చాయని కేటీఆర్ తెలిపారు. పలు జిల్లాల్లో అధికార దుర్వినియోగం జరిగిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కయ్యాయని విమర్శించారు. సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోటీ చేశామన్న కేటీఆర్.. కాంగ్రెస్, బీజేపీని అడ్డుకునేందుకే సీపీఐతో కలిసి పోరాడామని చెప్పుకొచ్చారు. కొత్తగూడెం కార్పొరేషన్లో సీపీఐకి మద్దతిచ్చామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేర్కొన్నారు.

# క్యాంపు రాజకీయాలపై అప్రమత్తమైన ఎన్నికల సంఘం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికైన కౌన్సిలర్లు, కార్పొరేటర్లు ఈనెల 16న సమావేశమై ఆయా మున్సిపాలిటీలలో చైర్మన్లు, వైస్ చైర్మన్లను కార్పొరేషన్లలో మేయర్లు, డిప్యూటీ మేయర్లను ఎన్నుకోనున్నారు. అయితే, శుక్రవారం వెల్లడైన ఫలితాలలో దాదాపు 40 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో హంగ్ ఏర్పడింది. దీంతో స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికల బరిలోకి దిగి విజయం సాధించిన వారికి డిమాండ్ పెరిగింది. ఈ నేపథ్యంలో క్యా ంపు రాజకీయాలకు గిరాకీ పెరిగింది. హంగ్ ఏర్పడిన చోట రాజకీయ పార్టీలు జాగ్రత్త పడుతున్నాయి. అధికార కాంగ్రెస్‌తో పాటు ప్రతిపక్ష బీఆర్ఎస్ కూడా విజేతలను వివిధ ప్రాంతాలకు తరలిస్తూ క్యాంపు రాజకీయాలకు తెరలేపాయి. మున్సిపల్ చైర్మన్, మేయర్ పదవులు దక్కించుకోవడానికి ఒకరిద్దరు ఇండిపెండెంట్లు అవసరమైన చోట ఇతర పార్టీల అభ్యర్థులకు గాలం వేస్తున్నాయి. ఈ పరిస్థితులపై రాష్ట్ర ఎన్నికల సంఘం అప్రమత్తమైంది. కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లాల ఎన్నికల అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసింది. నిఘా, తనిఖీ బృందాలను మరింత అప్రమత్తం చేయాలని ఆదేశించింది. ఈనెల 16న చైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నికలు ముగిసే వరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని స్పష్టం చేసింది. ఎన్నిక ధృవపత్రం స్వయంగా విజేతలకే అందజేయాలని తెలిపింది. ఎన్నికల కోడ్ కట్టుబడి ఉంటామని విజేతలు డిక్లరేషన్ ఇవ్వాలని ఆదేశించింది. డిక్లరేషన్ నమూనాను ఎన్నికల అధికారులకు పంపించింది. ప్రస్తుతం బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో ఉంటుందనీ, ముగ్గురికి మించి గుంపుగా ఉండరాదని స్పష్టం చేసింది. ముందస్తు అనుమతి లేకుండా ఎన్నికల కోడ్ ఉల్లంఘించేలా ప్రైవేట్, టూరిస్టు బస్సుల్లో వెళ్లొద్దని పేర్కొంది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన విజేతలు, పార్టీలకు వెంటనే నోటీసు ఇవ్వాలని జిల్లాల అధికారులను ఎస్ఈసీ ఆదేశించింది. కోడ్ ఉల్లంఘిస్తే డిక్లరేషన్, ఎన్నికల నిబంధనల మేరకు విజేతలపై చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. ఎప్పటికప్పుడు నివేదికలు పంపించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాల్లో స్పష్టం చేసింది.

# అందుకే.. పంచశీల ఒప్పందం

**డెహ్రాడూన్, ఫిబ్రవరి 13:** స్వాతంత్ర్యం తర్వాత భారత్-చైనా సంబంధాల గురించి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం కోసమే అప్పటి భారత ప్రధాని జవహర్లాల్ నెహ్రూ 1954లో పంచశీల ఒప్పందం చేసుకొని ఉంటారన్నారు. డెహ్రాడూన్ లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీడీఎస్.. భారత్-చైనా చారిత్రక సంబంధాలపై ప్రసంగించారు. ఆ ఒప్పందంలో భాగంగానే టిబెట్ ను చైనాలో భాగమని భారత్ గుర్తించిందన్నారు. 'బ్రిటిషర్లు వెళ్లిపోయిన తర్వాత.. సరిహద్దు ప్రాంతాలను నిర్ణయించుకునే అవకాశం భారత్కు వచ్చింది. తూర్పున మెక్మోహన్ రేఖ, లద్దాఖ్లోని ప్రాంతాల గురించి నెహ్రూకు అవగాహన ఉండి ఉండొచ్చు. కానీ, ఈ ప్రదేశంపై (టిబెట్ సరిహద్దు ప్రాంతం) కాదు. అందుకే ఆయన చైనాతో పంచశీల ఒప్పందంపై ముందుకెళ్లారని భావిస్తున్నా. ఇదే చైనీయుల విషయానికొస్తే.. టిబెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని వారు సరిహద్దుల నుంచి లాసా (టిబెట్లోని నగరం), షిన్జియాంగ్ లకు వెళ్లిపోయారు.

ఈ ప్రత్యేక ప్రాంతం రెండు దేశాలకు ఎంతో ముఖ్యమైనదిగా మారింది. అందుకే చైనీయులు ఇక్కడ స్థిరత్వాన్ని కోరుకున్నారు. ఆ సమయంలో భారత్ కూడా చైనాతో మంచి సంబంధాలు కొనసాగించాలని భావించింది. ఈ క్రమంలోనే 1954లో టిబెట్ను చైనాలో భాగంగా గుర్తించింది. పంచశీల ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి'' అని సీడీఎస్ చౌహాన్ వివరించారు. పొరుగు దేశాలు ఒకరి అంతర్గత వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదని, శాంతియుతంగా ముందుకు సాగాలనే ఉద్దేశంతో భారత్-చైనాల మధ్య 1954లో పంచశీల ఒప్పందం (ఐదు సూత్రాలు) జరిగింది. నాటి భారత ప్రధాని నెహ్రూ, చైనా ప్రధాని చౌ ఎన్లైలు సంతకాలు చేశారు. అయితే, చైనా వైఖరి చూస్తుంటే ఈ ఒప్పందం కేవలం వాణిజ్యం కోసమేనని అర్థమవుతోందని.. సరిహద్దు అంశంలో ఇది ఏమాత్రం ప్రతిబింబించలేదని సీడీఎస్ అభిప్రాయపడ్డారు.

# కాంగ్రెస్‌కు కిరీటం

**హైదరాబాద్, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో):** రాష్ట్రంలో జరిగిన మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీ పూర్తి ఆధిక్యత సాధించింది. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ హవా కనిపించింది. అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆ పార్టీ అభ్యర్థులే విజయం సాధించారు. త్రిముఖ పోరు జరిగిన ఈ ఎన్నికలలో కొన్ని చోట్ల అధికార కాంగ్రెస్ పార్టీకి కొన్ని చోట్ల బీఆర్ఎస్, మరికొన్ని చోట్ల బీజేపీ గట్టి పోటీ ఇచ్చాయి. అయినప్పటికీ చివరికి అధికార పార్టీ అభ్యర్థులదే పై'చేయి'అయింది. కాగా, ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంక గాంధీతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. మున్సిపల్, కార్పొరేషన్లలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేసిన ప్రియాంక సీఎంను అభినందించారు. పట్టణ ప్రాంతాల్లో పార్టీకి వచ్చిన మద్దతు ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ విజయంతో పార్టీ కేడర్‌లో నూతన ఉత్సాహం నెలకొన్నదని ఆమె అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో సీఎం కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. పార్టీ శ్రేణులతో సమన్వయం, స్థానిక స్థాయిలో బలమైన ప్రచారం కాంగ్రెస్ విజయానికి దోహదపడ్డాయని అభిప్రాయపడ్డారు. ఇదిలా ఉండగా, మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో గెలుపొందడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యాలయమైన గాంధీభవన్‌లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత విహెచ్ కొద్దిసేపు బ్యాండు వాయించి పార్టీ శ్రేణులను ఉత్సాహపరిచారు.





# రెండేండ్ల మా పాలనకు సంపూర్ణ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం లక్షలాది కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితమన్నారు. పార్టీ పట్ల వారికి ఉన్న అనంతమైన అభిమానానికి నిదర్శనమన్నారు. భుజాలు కాయలు కాసేలా పార్టీ జెండాను మోసి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లిన ప్రతి కార్యకర్తకు ఈ విజయం అంకితమని పేర్కొన్నారు.

# బీఆర్ఎస్, బీజేపీ విష ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

## పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పారదర్శక పాలన అందిస్తున్న నేపథ్యంలో ప్రజలు విశ్వాసంతో కాంగ్రెస్‌కు ఓటు వేశారన్నారు. సామాన్యుల సంక్షేమం, మహిళా సాధికారత, రైతు సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన వంటి అంశాల్లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోయే విధంగా తెలంగాణ రైజింగ్ లక్ష్యంతో కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రజలు మరోసారి ఆశీర్వదించారని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

# ఆ డొమైన్ పేరుకు రూ. 634 కోట్లు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** వెబ్ సైట్ లను యాక్సెస్ చేయడానికి ఉపయోగించే ఒక డొమైన్ నేమ్ కోట్ల ధర పలికింది. ఆశ్చర్యంగా ఉన్నా కూడా ఇది వాస్తవం. 30 ఏండ్ల క్రితం రూ.300 పెట్టుబడితో కొనుగోలు చేసిన ఒక డొమైన్ ఇప్పుడు రూ.634 కోట్లు పలికిందన్న వార్త సంచలనంగా మారింది. మలేసియాకు చెందిన వ్యాపారవేత్త అరిసాన్ ఇస్మాయిల్ 'ఏఐ.కామ్' డొమైన్ ను క్రిప్టో.కామ్ సీఈఓ 70 మిలియన్ డాలర్లకు కొనుగోలు చేశారు. అంటే సుమారు రూ.634 కోట్లు. ఈ డీల్ ఏప్రిల్ 2025లోనే జరిగింది. అయితే దీనిని సూపర్ బౌల్ ఎల్ఎక్స్ (అమెరికన్ ఫుట్ బాల్ గేమ్) సందర్భంగా రీలాంచ్ చేయడంతో తాజాగా ఈ ఒప్పందం వెలుగులోకి వచ్చింది.

# స్టేట్ మీడియా అక్రిడేషన్ కమిటీ ఏర్పాటు

**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు అక్రిడిటేషన్ల మంజూరు ప్రక్రియను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు స్టేట్ మీడియా అక్రిడిటేషన్ కమిటీని ఏర్పాటు చేస్తూ సమాచార, పౌర సంబంధాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్, 2025 ప్రకారం ఈ కమిటీ పనిచేయనుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీలో ప్రభుత్వం, వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులకు చోటు కల్పించారు.

కమిటీకి మీడియా అకాడమీ ఆఫ్ తెలంగాణ చైర్మన్ అధ్యక్షత వహించనున్నారు. కో-చైర్మన్గా సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఉంటారు. జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధుల నుంచి తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్,, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్), తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు.

ప్రింట్ మీడియా సంస్థల ప్రతినిధులుగా ఈనాడు నుంచి ఎ. రంగారావు, సియాసత్ నుంచి అమీర్ అలీ ఖాన్, దిశ డైలీ నుంచి బ్యూరో చీఫ్ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, పొద్దు నుంచి బైస రామదేవిలను సభ్యులుగా నియమించారు. అదేవిధంగా ఎలక్ట్రానిక్ మీడియా నుంచి మురళీకృష్ణ, ఫోటో జర్నలిస్ట్స్ నుంచి బి.హెచ్.కె. గాంధీ, వీడియో జర్నలిస్ట్స్ నుంచి నాగేశ్వరరావు, మహిళా జర్నలిస్టులుగా రాధిక, ది హిందూ నుంచి స్వాతి వడ్లమూడి, డెస్క్ జర్నలిస్ట్స్ ప్రతినిధిగా బి. శ్రీనివాస్ రావు వ్యవహరించనున్నారు.

**ఇతర కీలక సభ్యులు, బాధ్యతలు..**

హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధి, ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యుడు, టీజీఆర్టీసీ ప్రతినిధి, దక్షిణ మధ్య రైల్వే ప్రతినిధి కూడా ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. ఐ అండ్ పీఆర్ శాఖ జాయింట్ డైరెక్టర్ ఈ కమిటీకి సభ్య కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

అర్హులైన జర్నలిస్టుల దరఖాస్తులను పరిశీలించి అక్రిడిటేషన్ కార్డులను జారీ చేసే బాధ్యతను ఈ కమిటీ నిర్వహిస్తుంది. అలాగే జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమిటీలకు ఆమోదం తెలిపే అధికారాన్ని ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్కు ప్రభుత్వం అప్పగించింది.

# భయపడేది లేదు

- కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్య

**హైదరాబాద్, ఫిబ్రవరి 13:** వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేస్తామని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. ఓవైసీ కళ్లలో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని ముక్కల చేశారని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పాలిట అదే మరణ శాసనం కాబోతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్లో బీజేపీ 30 డివిజన్లను కైవసం చేసుకుంది. దీనిపై కరీంనగర్లో కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు.

# గిరి ప్రదక్షణ మార్గం శంకుస్థాపన

## వర్చువల్గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 13 మనం న్యూస్:** దేవాలయాలే మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని, గిరి ప్రదక్షణ చేసిన ప్రతి భక్తునికి కైలాసగిరి పుణ్యఫలం దక్కాలని గౌ.ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు.

శుక్రవారం శ్రీకాళహస్తి స్వామి దేవస్థానంలో ఆలయ ఆవరణలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్లాల్, శ్రీకాళహస్తి, తిరుపతి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, ఆరని శ్రీనివాసులు, గిరి ప్రదక్షణ మార్గం శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం వర్చువల్ గా ప్రారంభించగా.. తిరుపతి జిల్లా నుంచి శ్రీకాళహస్తి ఆలయం ప్రాంగణం నుంచి ఆలయం ఈవో బాపిరెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, బీజేపీ నాయకులు కోలా ఆనంద్, జిల్లా అటవీ శాఖ అధికారి సాయి ప్రసాద్, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్మన్ చెంచు నాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యుల తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్..

ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి అని తెలిపారు. 42 ఆలయాలను



గుర్తించి మహా శివరాత్రి పర్వదినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు.

మహా శివరాత్రి హిందూ ధర్మానికి, సనాతన ఆచారాలకు అనుగుణంగా జరుపుకుంటున్నాం అని ఈ సందర్భంగా శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గం ప్రారంభించడం ఆనందం కలిగించిందన్నారు.

హిందూ ధార్మిక సంస్థలు, సనాతన ధర్మ పరిరక్షణలో అందరికంటే ఒక అడుగు ముందుండే వ్యక్తి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

వారి ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభసూచకమని తెలిపారు. కైలాసగిరి ప్రదక్షణ చేసే భక్తుల కోసం మార్గాన్ని ఏర్పాటు చేసి రెండు విభాగాలుగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కూటమి ప్రభుత్వంలో దూప దీప నైవేద్యం స్కీం కింద 5,821 ఆలయాలకు నెలకి రూ. 10 వేల చొప్పున పంపుతున్నామనాన్మని 2027 పుష్కరాల సందర్భంగా పురాతన ఆలయాల పరిరక్షణకు చర్యలు 495 ఆలయాల పునర్నిర్మాణ కార్యక్రమానికి రూ. 608 కోట్లు వెచ్చించి పనులు చేపట్టామని ఏజెన్సీ ప్రాంతాల్లో, వెనుకబడిన ప్రాంతాల్లో శ్రీవాణి ఆలయాల పేరిట టీటీడీ ఆర్థిక సహకారంతో 5 వేల ఆలయాలకి రూ. 750 కోట్లు కేటాయించి చిన్న చిన్న ఆలయాలు నిర్మిస్తున్నాం అని తెలిపారు. ఇప్పటికి 697 ఆలయాలకు, 113.25 కోట్ల నిధులు మంజూరు చేస్తూ అనుమతులు ఇచ్చాం అని

1516 ఆలయాలకు పాలకవర్గాలు నియమించాల్సి ఉంటే 1,002 నియమించామని, మిగిలినవి కూడా నియామకాలు త్వరలో చేపడతామని గోదావరి పుష్కరాల పేరిట 31 ప్రధాన ఆలయాలను రూ. 37 కోట్లతో అభివృద్ధి చేస్తూ ఆంధ్రప్రదేశ్ ను ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు.

శ్రీకాళహస్తి దేవస్థానం అభివృద్ధి, గిరి ప్రదక్షణ మార్గం నిర్మాణం మరియు ఆలయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గిరి ప్రదక్షణ మార్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గ అభివృద్ధికి సుమారు రూ.10 కోట్లు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు అన్నారు. గిరి మార్గం రెండు వైపులా స్వచ్ఛత, హరితీకరణ కార్యక్రమాలు చేపట్టి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు. గిరి ప్రదక్షణ చేసిన ప్రతి భక్తుడికి కైలాసగిరి పుణ్యఫలం దక్కాలని ఆకాంక్షించారు.

దేవాలయాలే మన సంస్క ృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొంటూ, గతంలో జరిగిన నిర్లక్ష్యాలను పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలక మండలి బాధ్యతాయుతంగా వ్యవహరించి ఆలయ ఆస్తులు, నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆలయంలో ధర్మ పరిరక్షణకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని అని తెలిపారు. దేవదాయశాఖ మంత్రి అనంత రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అయ్యప్ప దేవాలయం, లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణం (రూ.3.70 కోట్లు), కోటకుండ-కొత్తపాలెం రోడ్డు (రూ.4 కోట్లు), వాడపల్లి, ఏడు వాగల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి గోదావరి కరకట్ట రోడ్డు (రూ.4 కోట్లు) వంటి పనులు మంజూరయ్యాయని తెలిపారు.

ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ నిధులతో సుమారు 22 ప్రధాన దేవాలయాలకు రోడ్లు, వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. చిన్న ఆలయాలకు కూడా రవాణా సౌకర్యాల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు.

| మున్సిపాలిటీలు | కాంగ్రెస్ | బీఆర్ఎస్ | బీజేపీ | ఇతరులు |
|---|---|---|---|---|
| **ఆదిలాబాద్** | | | | |
| ఆదిలాబాద్ (49/49) | 11 | 6 | 21 | 11 |
| **భద్రాద్రి కొత్తగూడెం** | | | | |
| ఇల్లెందు (24/24) | 19 | 3 | - | 2 |
| అశ్వారావుపేట (22/22) | 17 | 2 | 1 | 2 |
| **హనుమకొండ** | | | | |
| పరకాల (22/22) | 13 | 6 | 3 | - |
| **జగిత్యాల** | | | | |
| జగిత్యాల (50/50) | 23 | 4 | 6 | 17 |
| ధర్మపురి (15/15) | 15 | - | - | - |
| రాయికల్ (12/12) | 3 | 3 | 5 | 1 |
| కోరుట్ల (33/33) | 18 | 8 | 6 | 1 |
| మెట్‌పల్లి (26/26) | 6 | 6 | 10 | 4 |
| **జనగామ** | | | | |
| జనగామ (30/30) | 12 | 13 | - | 5 |
| స్టేషన్‌ఘన్‌పూర్ (18/18) | 13 | 5 | - | - |
| **జయశంకర్ భూపాలపల్లి** | | | | |
| భూపాలపల్లి (30/30) | 16 | 10 | 2 | 2 |
| **జోగులాంబ గద్వాల** | | | | |
| గద్వాల (37/37) | 16 | 11 | 7 | 3 |
| అయిజ (20/20) | 7 | 13 | - | - |
| వడ్డేపల్లి (10/10) | 1 | 1 | - | 8 |
| అలంపూర్ (10/10) | 5 | 5 | - | - |
| **కామారెడ్డి** | | | | |
| కామారెడ్డి (49/49) | 19 | 10 | 18 | 2 |
| ఎల్లారెడ్డి (12/12) | 10 | 1 | - | 1 |
| బాన్సువాడ (19/19) | 11 | 3 | 3 | 2 |
| బిచ్కుంద (12/12) | 10 | 2 | - | - |
| **కరీంనగర్** | | | | |
| జమ్మికుంట (30/30) | 10 | 12 | 4 | 4 |
| హుజురాబాద్ (30/30) | 16 | 8 | 5 | 1 |
| చొప్పదండి (14/14) | 10 | 1 | 3 | - |
| **ఖమ్మం** | | | | |
| ఏదులాపురం (32/32) | 24 | 2 | - | 6 |
| వైరా (20/20) | 12 | 5 | - | 3 |
| మధిర (22/22) | 18 | 1 | - | 3 |
| కల్లూరు (20/20) | 12 | 7 | - | 1 |
| సత్తుపల్లి (23/23) | 17 | 6 | - | - |
| **కుమురం భీం ఆసిఫాబాద్** | | | | |
| ఆసిఫాబాద్ (20/20) | 7 | 9 | - | 4 |
| కాగజ్‌నగర్ (30/30) | 9 | 11 | 5 | 5 |
| **మంచిర్యాల** | | | | |
| లక్షెట్టిపేట (15/15) | 11 | 3 | 1 | - |
| బెల్లంపల్లి (34/34) | 14 | 14 | 1 | 5 |
| చెన్నూరు (18/18) | 11 | 4 | 2 | 1 |
| క్యాతనపల్లి (22/22) | 7 | 10 | - | 5 |
| **మహబూబాబాద్** | | | | |
| మహబూబాబాద్ (36/36) | 13 | 11 | 1 | 11 |
| కేసముద్రం (16/16) | 8 | 8 | - | - |
| డోర్నకల్ (15/15) | 11 | 4 | - | - |
| మరిపెడ (15/15) | 9 | 5 | - | 1 |
| తొర్రూరు (16/16) | 7 | 9 | - | - |
| **మహబూబ్‌నగర్** | | | | |
| భూత్పూర్ (10/10) | 7 | 1 | 2 | - |
| దేవరకద్ర (12/12) | 6 | 4 | 1 | 1 |
| **ములుగు** | | | | |
| ములుగు (20/20) | 12 | 5 | 1 | 2 |
| **మేడ్చల్ మల్కాజిగిరి** | | | | |
| మూడుచింతలపల్లి (24/24) | 9 | 14 | 1 | - |
| అలియాబాద్ (20/20) | 8 | 7 | 3 | 2 |
| ఎల్లంపేట్ (24/24) | 8 | 12 | 4 | - |
| **నాగర్‌కర్నూల్** | | | | |
| నాగర్‌కర్నూల్ (24/24) | 18 | 6 | - | - |
| కల్వకుర్తి (22/22) | 13 | 3 | 5 | 1 |
| కొల్లాపూర్ (19/19) | 16 | 3 | - | - |
| **నల్గొండ** | | | | |
| చండూరు (10/10) | 6 | 3 | - | 1 |
| చిట్యాల (12/12) | 9 | 2 | - | 1 |
| దేవరకొండ (20/20) | 11 | 6 | 1 | 2 |
| హాలియా (12/12) | 11 | 1 | - | - |
| మిర్యాలగూడ (48/48) | 31 | 14 | 1 | 2 |
| నందికొండ (12/12) | 11 | 1 | - | - |
| **నారాయణపేట** | | | | |
| నారాయణపేట (24/24) | 7 | 2 | 11 | 4 |
| మక్తల్ (15/16) | 12 | - | 3 | - |
| కోస్గి (16/16) | 16 | - | - | - |
| మద్దూరు (16/16) | 9 | 6 | - | 1 |
| **నిర్మల్** | | | | |
| నిర్మల్ (42/42) | 24 | 2 | 13 | 3 |
| భైంసా (26/26) | 1 | - | 6 | 19 |
| ఖానాపూర్ (12/12) | 3 | 4 | 4 | 1 |
| **నిజామాబాద్** | | | | |
| బోధన్ (38/38) | 17 | 5 | 3 | 13 |
| ఆర్మూర్ (36/36) | 19 | 5 | 8 | 4 |
| భీమ్‌గల్ (12/12) | 8 | 4 | - | - |
| **పెద్దపల్లి** | | | | |
| పెద్దపల్లి (36/36) | 27 | 1 | 1 | 7 |
| సుల్తానాబాద్ (15/15) | 12 | 1 | 1 | 1 |
| మంథని (13/13) | 11 | 1 | - | 1 |
| **రాజన్న సిరిసిల్ల** | | | | |
| సిరిసిల్ల (39/39) | 6 | 27 | 5 | 1 |
| వేములవాడ (28/28) | 13 | 5 | 8 | 2 |
| **రంగారెడ్డి** | | | | |
| ఇబ్రహీంపట్నం (24/24) | 8 | 13 | 2 | 1 |
| చేవెళ్ల (18/18) | 11 | 4 | 3 | - |
| మొయినాబాద్ (26/26) | 10 | 7 | 4 | 5 |
| శంకర్‌పల్లి (15/15) | 9 | 4 | - | 2 |
| షాద్‌నగర్ (28/28) | 15 | 11 | 1 | 1 |
| ఆమనగల్ (15/15) | 1 | 8 | 6 | - |
| **సంగారెడ్డి** | | | | |
| అందోలు-జోగిపేట (20/20) | 16 | 3 | - | 1 |
| గడ్డపోతారం (18/18) | 3 | 14 | - | 1 |
| గుమ్మడిదల (22/22) | 4 | 15 | 2 | 1 |
| ఇంద్రేశం (18/18) | 6 | 9 | 2 | 1 |
| ఇస్నాపూర్ (26/26) | 10 | 12 | - | 4 |
| జిన్నారం (20/20) | 6 | 8 | 4 | 2 |
| కోహీర్ (16/16) | 8 | 5 | 1 | 2 |
| నారాయణఖేడ్ (15/15) | 11 | 3 | 1 | - |
| సదాశివపేట (26/26) | 17 | 7 | 1 | 1 |
| సంగారెడ్డి (38/38) | 22 | 10 | 2 | 4 |
| జహీరాబాద్ (37/37) | 14 | 15 | 3 | 5 |
| **వరంగల్** | | | | |
| నర్సంపేట (30/30) | 21 | 6 | 1 | 2 |
| వర్ధన్నపేట (12/12) | 5 | 6 | - | 1 |
| **సూర్యాపేట** | | | | |
| హుజూర్‌నగర్ (28/28) | 19 | 4 | - | 5 |
| కోదాడ (35/35) | 26 | 3 | - | 6 |
| నేరేడుచర్ల (15/15) | 9 | 5 | - | 1 |
| సూర్యాపేట (48/48) | 31 | 11 | 1 | 5 |
| తిరుమలగిరి (15/15) | 5 | 10 | - | - |
| **వికారాబాద్** | | | | |
| వికారాబాద్ (34/34) | 17 | 11 | 4 | 2 |
| పరిగి (18/18) | 8 | 8 | - | 2 |
| తాండూరు (36/36) | 19 | 12 | 3 | 2 |
| కొడంగల్ (12/12) | 10 | 1 | - | 1 |
| **వనపర్తి** | | | | |
| వనపర్తి (33/33) | 20 | 8 | 2 | 3 |
| పెబ్బేరు (12/12) | 7 | 5 | - | - |
| ఆత్మకూరు (10/10) | 6 | 1 | 3 | - |
| అమరచింత (10/10) | 3 | 3 | 3 | 1 |
| కొత్తకోట (15/15) | 10 | 3 | 1 | 1 |
| **యాదాద్రి భువనగిరి** | | | | |
| ఆలేరు (12/12) | 7 | 3 | 2 | - |
| భువనగిరి (35/35) | 22 | 4 | 4 | 5 |
| చౌటుప్పల్ (20/20) | 13 | 3 | 3 | 1 |
| మోత్కూరు (12/12) | 8 | 3 | - | 1 |
| పోచంపల్లి (13/13) | 6 | 5 | 1 | 1 |
| యాదగిరిగుట్ట (12/12) | 8 | 1 | 2 | 1 |
| **మెదక్** | | | | |
| మెదక్ (32/32) | 14 | 15 | 2 | 1 |
| నర్సాపూర్ (15/15) | 6 | 5 | 4 | - |
| రామాయంపేట (12/12) | 8 | 3 | 1 | - |
| తూప్రాన్ (16/16) | 4 | 9 | 3 | - |
| **సిద్దిపేట** | | | | |
| చేర్యాల (12/12) | 5 | 7 | - | - |
| దుబ్బాక (20/20) | 4 | 11 | 2 | 3 |
| గజ్వేల్ (20/20) | 7 | 11 | 1 | 1 |
| హుస్నాబాద్ (20/20) | 16 | 4 | - | - |

# ఖాతా తెరిచిన కవిత వడ్డేపల్లి మున్సిపాలిటి కైవసం



హైదరాబాద్,ఫిబ్రవరి 13(మనం,ప్రత్యేక ప్రతినిధి): తెలంగాణ మున్సిపల్ ఎన్నికలలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో ఒక మున్సిపాలిటీ చేరింది. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరపున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి కవిత వెంట ఉన్నారు. తెలంగాణ జాగృతి బలోపేతం కోసం ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనలకు ఒక్క సీటు కూడా దక్కలేదు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసిన కవిత మద్దతుదారులు 8 వార్డులను కైవసం చేసుకోవడంతో ఆమె ఖాతాలోకి ఒక మున్సిపాలిటీ చేరింది. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించిన విషయం విదితమే. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం రాష్ట్ర రాజకీయాలలో ఆసక్తిగాకరంగా మారడంతో పాటు చర్చనీయాంశమైంది.

**సంబరం మాయం:**

మున్సిపల్ ఎన్నికలలో ఓ మున్సిపాలిటీని కైవసం చేసుకున్న అనంతరం జాగృతి శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. అయితే తమ పార్టీ గెలుపుకు కవితకు ఎలాంటి సంబంధం లేదని వడ్డేపల్లి శ్రీనివాస్ ప్లేట్ ఫిరాయించడం హాట్ టాపిక్ గా మరాంది. ఈ పరిణామాలతో కవితకు గెలుపు సంబరం కాస్త గంటల వ్యవధిలోనే మాయమైందనే చర్చ నిపిస్తోంది. మరి ఈ గెలుపు వెనుక తెలంగాణ జాగృతి కవిత ఉందా లేదా అన్న అంశం తేలాల్సి ఉంది.

## అంకితం

ఆమె నా ప్రాణం..
నా ఏకాంతలోకం..
ఉవ్వెత్తున లేచే కడలి అలల వంటి

నా కష్టాలకు నిశ్చల తీరం!
అలసటను తరిమేసే
ఏకైక తారక మంత్రం ఆమె
మా వీధి మలుపులో వేచి చూసే

ఆమె కళ్ళవెలుగు..
ఆ వెలుగుకు తోడయ్యే పెదవిపై చిరునవ్వు..
ఎడారి లాంటి నిరుపేద బతుకున
నిండు పున్నమి వెన్నెల సోన!

వెట్టి చాకిరీ సముద్రంలో
నేను మునగకుండా
ఒడ్డుకు చేర్చే ఆశల పడవ
ఆమె చెలిమి!

లోకం నన్ను
వెలకట్టే పనిముట్టుగా చూసినా..
నన్ను మనిషిగా గుర్తించే
ఏకైక మనసు తనది!

రోజంతా పని చేశాక
చేతిలో కూలి డబ్బు పడగానే
మనసు ఆగదు!

చిన్న కానుకనో, ఇష్టమైన పువ్వునో..
ఏదైనా సరే, నా కష్టార్జితమంతా
ఆమె పెదవులపై విరిసే
చిరునవ్వుకే అంకితం!

లక్షల ధనం ఉన్న సిరిమంతుడిని కాకపోవచ్చు
గానీ
నా జేబులోని ప్రతి పైసా..
ఆమె కళ్ళలో మెరుపు చూడటానికే
తహతహలాడుతుంది!

లోకం ఎప్పుడూ ఇంతే..
కలిసి నడిచే జంటను చూస్తే
వెక్కిరింతలు,
పేదవాడి ప్రేమంటే ఎగతాళి

కానీ,
ఈ ఇరుకు సందుల ఈసడింపులకు
అందని దూరంలో..
మాకంటూ ఒక సరికొత్త
స్వతంత్రలోకాన్ని నిర్మించుకుంటాం!

డబ్బుతో కొనలేని నా ప్రతి శ్వాస..
ఆమె ఆనందానికే అంకితం!

**- విల్సన్ రావు కొమ్మవరపు**
8985435515



## ఓ వామ లోచనీ...

సాగరతీరాన-
సౌందర్యానికి నిర్వచనం చెబుతున్న తీరున
వయ్యారంగా నిలబడి,
ఆ సాగరకెరటాలతో పోటీపడుతూ,
ఎగిరిపడుతూన్న నీ ఉంగరాల ముంగురులను
నీ వామహస్తాంగుళులతో
వెనక్కు సుతారంగా
దువ్వుకుంటూన్న
ఓ వామలోచనీ...!

నా కోసం అభిసారికవై వచ్చిన నీవు-
పది క్షణాల నా ఆలస్యానికి
అలుకల సత్యభామవై
చిరు అలుకతో ముఖం తిప్పుకుని
సాగరం వైపుకు చూడకు!

ఎందుకంటే... నీ కళ్ళను చూసి
రెండు పౌర్ణమిచంద్రబింబాలని భ్రమపడి
ఆ సాగరం- పగలే రెట్టింపు ఉత్సాహంతో
ఉప్పొంగుతుంది సుమా!

చిరుకోపానలంతో ఉడికిపోతూన్న నీవు
వేడినిట్టూర్పులు విడవకు మరి...
ఎందుకంటే- నీ ఆ చిట్టినిట్టూర్పులకే
సాగరం- ఆటుపోట్లతో అల్లకల్లోలం
అవగలదు సుమా!
నీ కళ్ళ సూర్యుళ్ళ ప్రళయకోపతాపాలనూ,
నీ కళ్ళ చంద్రుళ్ళ ప్రణయప్రసన్నచంద్రికలనూ
నా పైనే కురిపించు కువలయనేత్రీ...!
ఎందుకంటే... వాటిపై హక్కు లన్నీ నావే నని
నా ఎదకాగితంపై నీ వలపుల తొలిసంతకం
చేసివున్నా వనీ
మరిచిపోకు హేమసుందరగాత్రీ!!!

**- 'రఘువర్మ'**
9290093933

ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు
**manamlekhalu@gmail.com**
మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.
**– ఎడిటర్**

# హక్కులను చిదిమేస్తున్న బాల్య వివాహాలు

'పెళ్లి' రెండక్షరాల చిన్న పదమైనప్పటికీ, వ్యక్తి జీవితాన్ని మూడొంతులు మోసే తంతు. బాల్యాన్ని మరిపింపజేసి, తోడు దొరికే విలువైన జీవనానికి పాదు. ఉన్నత చదువు ముగించుకుని, ఉద్యోగంలో స్థిరపడి, తర్వాత పెళ్లి గురించి ఆలోచించేందుకు ఓ నిర్దిష్టమైన వయస్సును కేంద్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈమేరకు కనీస వివాహ వయస్సు యువతికి 18, యువకుడికి 21 ఏళ్లు ఉండాలని చట్టం చేసింది. కానీ, ఈ చట్టానికి తిలోదకాలిస్తూ బాల్య వివాహాలు జరిగిపోతున్నాయి. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం గతంతో పోలిస్తే మన దేశంలో బాల్య వివాహాలు తగ్గాయి. అయితే గ్రామీణ, తక్కువ ఆదాయ కుటుంబాల్లో ఇప్పటికీ బాల్య వివాహాలు జరుగుతున్నాయి. ప్రాంతాల వారిగా తేడాలు ఉన్నప్పటికీ, నివేదిక స్థూలంగా ఆశాజనకమైన అంకెలను అందించింది. బాలికల్లో 25 శాతం, బాలురుల్లో 15 శాతం వరకు కనీస చట్టబద్ధ వయస్సు రాకముందే పెళ్లి జరిగిపోతున్నట్లు 2019-21 సర్వే స్పష్టం చేసింది. గత సర్వేలతో పోలిస్తే బాల్య వివాహాల సంఖ్య తగ్గినప్పటికీ, కోవిడ్-19 ప్రభావంతో బాల్య వివాహాల శాతం కొంతమేరకు పెరిగినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. శారీరక వృద్ధి, మానసిక, భావోద్వేగాల పెరుగుదల, విద్యావకాశాలపై తీవ్ర ప్రభావం చూపించిన బాల్య వివాహం, పిల్లల హక్కును ఉల్లంఘించడమే అవుతుంది. ఆట పాటలతో గడిపే స్వేచ్ఛా జీవితాన్ని హరించడమవుతుంది. మానసిక పరిపక్వత రాని వయస్సులో పెళ్లి చేయడం వల్ల బరువైన బాధ్యతలు మీదపడి వొంటరితనం, కుంగుబాటుకు దారితీసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సామాజిక ఆచారాలు, విశ్వాసాలు, దారిద్ర్యం వంటివి బాల్య వివాహాలకు ప్రధాన కారణమవుతున్నాయి. పెద్దగా చదువు లేకపోవడం, విద్యావకాశాలు లేని ప్రాంతాల్లో ఈ వివాహాలు ఎక్కువగా జరుగుతున్నాయి. రజస్వల అయితే చాలు, పెళ్లీడు వచ్చిసినట్లేనని తల్లిదండ్రులు భావించడం, వారిలో అవిద్య, వలసలు, గిరిజన ప్రాంతాలు, కుటుంబంలో అధిక సంఖ్యలో ఆడపిల్లలు ఉండటం వంటివి బాల్య వివాహాలకు ప్రేరకాలుగా నిలుస్తున్నాయి.

జన జీవితాలను అతలాకుతలం చేసిన కరోనా... పేద కుటుంబాల్లోని బాలికల ఆశలను చిదిమేసింది. ఉన్నత చదువుతో జీవితంలో స్థిరపడాలని కన్న కలలు ఆవిరయ్యాయి. కరోనా వల్ల కుటుంబ ఆర్థిక పరిస్థితులు తలకిందులైన స్థితిలో తల్లిదండ్రుల మాటను కాదనలేక పెళ్లిపీటలెక్కిన ఉదంతాలు ఎక్కువగానే చోటు చేసుకున్నాయి.'లాక్డౌన్'నిబంధనలతో వివాహ ఖర్చులు గణనీయంగా తగ్గడంతో ఈ కాలంలో కొంతమంది తల్లిదండ్రులు అవకాశంగా భావించారు. దీంతో బాల్య వివాహాలను అరికట్టడంలో అంతర్జాతీయ సంస్థలు 25 ఏళ్లుగా చేసిన కృషి దూరమై, పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చినట్లయింది. సామాజిక, ఆర్థిక పరిస్థితులు, పాఠశాలలు మూతపడటం, కరోనా సాకుగా చూపించి తల్లిదండ్రులు బాల్య వివాహాలు చేసినట్లు తెలుస్తోంది. 13 నుంచి 16 ఏళ్ల వయస్సు వారికి పేద కుటుంబాల్లో ఈ వివాహాలు జరిగాయి. వైరస్ వ్యాప్తితో సొంత ఊర్లకు తిరిగివచ్చిన కొంతమంది తమ ఆడపిల్లల పెళ్లి కోసం అప్పులు చేయకుండా తక్కువ ఖర్చుతో పెళ్లి అవుతుందని వయస్సుతో సంబంధం లేకుండా వివాహాలు జరిపించారు. కోవిడ్ మొదలైన నాటి నుంచి ఏడాది పాటు వేల సంఖ్యలో తెలంగాణ రాష్ట్రంలోనూ బాల్య వివాహాలు జరిగాయి. బాధితులు, ఇరుగు పొరుగు వారిచ్చిన సమాచారం మేరకు కొన్ని ప్రాంతాల్లో అధికారులు బాల్య వివాహాలను నిలిపి వేయించారు. అడ్డుకున్న వాటి కంటే గుట్టుగా జరిగిపోయినవే ఎక్కువ ఉన్నాయని సంబంధిత అధికారులు అంచనా వేశారు. అయితే గతంతో పోలిస్తే 27 శాతం అధికంగా బాల్య వివాహాలు జరిగినట్లు తేల్చారు.



బాల్య వివాహాల నిరోధ చట్టం అమలులో ఉన్నప్పటికీ పూర్తి స్థాయిలో అమలు కావడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో సర్పంచి, గ్రామ కార్యదర్శి, అంగన్వాడి సిబ్బంది బాల్య వివాహాలను అడ్డుకునే వీలున్నా, స్థానిక వొత్తిడులు, దాడులకు భయపడి వెనకడుగు వేస్తున్నారు. వివాహాలను అడ్డుకున్నాక ఆ బాలికల సంరక్షణ కమిటీ(సీడబ్ల్యుసీ) ముందు ప్రవేశపెట్టి వాంగ్మూలం నమోదు చేస్తున్నప్పుడు తమకు చదువుకోవాలన్న ఆసక్తి ఉన్నా, తల్లిదండ్రుల మాట కాదనలేక పెళ్లికి ఒప్పుకుంటున్నట్లు తెలియజేస్తున్నారు. కొందరు తమ కూతురు వయస్సు 18 ఏళ్లుగా నిరూపించేలా తప్పుడు పత్రాలు సృష్టిస్తున్నారు. ఆధార్కార్డులో పుట్టిన తేదీని మార్చుతున్నారు. తల్లిదండ్రుల సొంత నిర్ణయాలతో ఆడపిల్లలు బలవంతపు వివాహ బంధంలో చిక్కుకుపోతున్నారు. సామాజిక కట్టుబాట్లు, వరకట్నం, కుటుంబాల్లో లింగ వివక్ష కారణంగా తల్లిదండ్రుల నిర్ణయాలకు ఆడపిల్లలు తలవొంచుతున్నారు. చాలా మందికి పెళ్లిపీటల మీదకు వచ్చే వరకూ కాబోయే భర్తతో తమ అభిప్రాయాలు చెప్పుకునే అవకాశం ఉండటం లేదు. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలను నివారించడానికి పటిష్ట చర్యలు చేపట్టాలని భారత్‌లో బాల్య వివాహాల నిర్మూలన అధ్యయన నివేదికలో యూనిసెఫ్ ఇదివరకే స్పష్టం చేసింది. 18 ఏళ్లలోపు వివాహాలైన వారిలో 45 శాతం మంది భర్త ఎంపికలో తల్లిదండ్రులమాటకు ఎదురు చెప్పలేకపోవడం, మరో45 శాతం మంది కుటుంబ సభ్యుల మాటను శిరసా వహించడం బాల్య వివాహాలకు కారణమవు తున్నాయి. కటిక పేదరికానికి చెందినవారిలో 36 శాతం, పేద రికంలో 30 శాతం, మధ్యతరగతివారిలో 24 శాతం, ఎగువ మధ్యతరగతిలో 16, ధనిక వర్గాల్లో 5 శాతం మేరకు బాల్య వివాహాలు జరుగుతున్నాయి. బాల్య వివాహాలకు గురవుతున్న వారిలో చదువులేనివారు 45 శాతం ఉండగా, ప్రాథమిక విద్య ఉన్నవారు 40 శాతం, మాధమిక విద్యలో ఉన్నవారు 23 శాతం, ఉన్నత విద్యకు చెందిన బాలికలు 3 శాతం వరకు ఉన్నారు. వివాహ వయస్సు వచ్చిన తర్వాత పెళ్లిళ్లు చేసుకున్నవారు కుటుంబ పనుల్లో నిమగ్నమవుతుండగా, బాల్య వివాహాలు చేసుకున్నవారు భర్తతో కనీస అభిప్రాయాలు చెప్పుకోలేని పరిస్థితుల్లో ఉండి శారీరక మానసిక హింసకు గురవుతున్నట్లు నివేదకలో పేర్కొంది.

బాల్య వివాహ దురాచారం 2030 నాటికి సమసిపోయేలా చేయాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అడుగడుగునా అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. చట్టబద్ధమైన వయస్సును 18 నుంచి 21కి మారుస్తూ కేంద్రం తీసుకొచ్చిన బాల్య వివాహాల నిషేధ (సవరణ) బిల్లు-2021 ఒక ఎత్తయితే, రాష్ట్రాల్లోని జిల్లా, మండల, గ్రామీణ స్థాయిలో బాల్య వివాహ నిరోధక కమిటీలున్నా, వాటికి సరైన అవగాహన కల్పించడం లేదు. ఇందుకు ఉదాహరణగా జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 నివేదికను పేర్కొనవచ్చు. దేశవ్యాప్తంగా ప్రతి 50 మంది బాలికల్లో ఒకరు బాల్య వివాహానికి గురవుతున్నారు. కేరళ, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు తదితర రాష్ట్రాలలో బాల్య వివాహాల శాతం తక్కువగా ఉన్నప్పటికీ, పశ్చిమబెంగాల్ 6.3, ఝార్ఖండ్ 4.6, ఒడిషా 2.6, రాజస్థాన్ 2.3, ఉత్తరప్రదేశ్ 1.7, ఉత్తరాఖండ్ 1.7 శాతం మేరకు బాల్య వివాహాలు జరిగాయి. మరో ఐదేళ్లలో 'బాల్య వివాహం' అనే పదం సమసిపోతుందని, ఈమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారిస్తుందని ఆశిద్దాం.

**- కోడం పవన్ కుమార్**
9848992825

# 'ప్రేమ'కు పట్టం కట్టిన వాలంటైన్





ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా పాశ్చాత్య దేశాల్లో ప్రారంభమైన వాలంటైన్స్ వారోత్సవాలు ప్రతి ఏట ఫిబ్రవరి 07 నుంచి 14 వరకు నిర్వహించడంతో పాటు చివరి రోజు 14 ఫిబ్రవరిన వాలంటైన్స్ దినం లేదా ప్రేమికుల దినంగా కూడా పెద్ద ఎత్తున పాటించడం నేటి డిజిటల్ యువతకు అలవాటుగా మారింది. ప్రేమ, ఆప్యాయతలే అమూల్య ఇంధనాలుగా ప్రపంచ మానవాళి శాంతియుతంగా గడుపుతున్నది. శిశువుకు తొలి ప్రేమను పరిచయం చేస్తుంది అమ్మ. చిరునవ్వుల శిశువు నాన్న ఆప్యాయతను రుచి చూస్తుంది. అమ్మనాన్నలతో ప్రారంభమైన ప్రేమానురాగాలు, అనంత ఆప్యాయతలు క్రమంగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల వరకు విస్తరించి జీవితాన్ని సుసంపన్నం చేస్తుంది. ప్రేమ నిండిన హృదయాల్లో ద్వేషానికి తావు లేదు. ప్రేమానురాగాల రుచి చూడలేని అభాగ్యుల జీవితాలు గాఢాంధకారంలోనే ముగుస్తాయి. మానవ సంబంధాలతో మొదలైన ప్రేమలు చెట్లు, పువ్వులు, పెంపుడు జంతువులు, ఆట వస్తువులు, పుస్తకాలు లాంటి వాటి వరకు విస్తరించి వ్యక్తి జీవితంలో రంగుల సింగిడిలను రుచి చూపిస్తాయి. కౌమార దశలో అబ్బాయికి అమ్మాయిని చూసినా, అమ్మాయి అబ్బాయిని చూసినా ఏదో తెలియని వ్యతిరేక ధృవాల ఆకర్షణ ప్రేమ పేరుతో ప్రారంభమవుతుంది.

రోమన్ కాథలిక్ చర్చికి చెందిన సేయింట్ వాలంటైన్ చొరవతో యువ ప్రేమికులను ఏకం చేయడం, ప్రేమకు పట్టాభిషేకం చేయడాని తన ప్రాణాలను సహితం అర్పించడం జరిగింది. ఈ రోజున యువ జంట ఒకరినొకరు మనసు విప్పి తమ ప్రేమానురాగాలను, అప్యాయతలనుధైర్యంగా వ్యక్తం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తారు. రోమన్ యువ సైనికులు పెళ్లిళ్లు చేసుకోవడాన్ని నిషేధించారు నాటి రోమన్ చక్రవర్తి క్లాడియస్-2. చక్రవర్తి విధించినా వివాహ నిషేధాజ్ఞలను బేఖాతరు చేస్తూ ప్రేమకు పట్టం కట్టడానికి పూనుకొన్న సేయింట్ వాలంటైన్ ఆ యువ జంటలను ఏకం చేస్తూ పెళ్లి పీటల వరకు తీసుకురావడం జరిగింది. తన నిషేధాజ్ఞలకు విరుద్ధంగా యువ సైనికులకు వివాహాలు చేసిన సేయింట్ వాలంటీన్కు క్రీ. శ. 14 ఫిబ్రవరి 269న మరణ శిక్ష విధించడంతో సేయింట్ వాలంటీన్ అమరత్వం పొందారు. తన ప్రాణాలకు తెగించి ప్రేమికులను ఏకం చేయడానికి కృషి చేసిన సేయింట్ వాలంటీన్ వర్ధంతి 14 ఫిబ్రవరి రోజున వాలంటీన్స్‌డేను నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది.

సనాతన భారతంలో ప్రేమించుకున్న యువతీయువకులు రోడ్లు, పార్కులు, పబ్బుల్లో తమ ప్రేమలను వ్యక్తం చేసుకోకుండా ఒక పద్ధతిలో కుటుంబ సభ్యుల సమక్షంలో వివాహాలు నిశ్చయం చేసుకొని మంగళ సూత్రాల మూడు ముళ్లు పడిన అనంతరం మాత్రమే ఆలింగనాలు, ముద్దులు లాంటి శారీరక స్పర్శలకు అనుమతి ఇవ్వబడుతుంది. అయినప్పటికీ నేటి ఆధునిక డిజిటల్ భారతీయ యువత ప్రేమకు, కామానికి తేడా తెలియకుండానే క్షణాల్లో ప్రేమించుకోవడం, ఆలింగన ముద్దుల హద్దులు దాటడం, అన్ని రకాల శారీరక సుఖాలను అనుభవించడం, అటు పిమ్మట వాయు వేగంగా విడిపోవడం కూడా చూస్తున్నాం.

తల్లితండ్రులు కుదిర్చిన అరేంజ్డ్ మ్యారేజీలు కానీ ప్రేమ వివాహాలు కానీ ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న తర్వాతనే యువ ప్రేమికుల జంట వివాహ బంధంతో ఏకం కావాలని, తమ వైవాహిక జీవితాన్ని కడదాక ఆసాంతం ఆస్వాదించాలని, ఆదర్శ జంటగా ఆనంద హరివిల్లుల కుటుంబ జీవనం గడపాలని కోరుకుందాం. కామం కమ్మిన ఆకర్షణకు, అంతరంగిక ప్రేమామృత బంధాలకు మధ్య తేడాను అర్థం చేసుకొని సన్మార్గంలో తమ జీవితాలను కొనసాగించాలని మార్గనిర్దేశనం చేద్దాం. మూడుముళ్ల బంధాలు మామిడి తోరణాలు వాడిపోక ముందే విడిపోకుండా, విడాకులే కానరాని యువ భారతాన్ని కనులారా చూసి తరిద్దాం.

**(14 ఫిబ్రవరి వాలంటైన్స్ డే)**

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
9949700037

# ఏడు రంగుల ప్రేమ



ప్రతి ఏడాది ఫిబ్రవరి నెల రాగానే వాలెంటైన్ వారం గుర్తుకు వస్తుంది. ప్రేమకు చెందిన ఏడు భావాలను ప్రతిబింబించే ఈ వారం, ఒకప్పుడు మౌనంగా మిగిలిపోయిన హృదయాలను కూడా నెమ్మదిగా తాకుతుంది. ఈ రోజుల్లో ప్రేమ కేవలం బంధంగా కాక, జ్ఞాపకంగా, తపనగా, నిశ్శబ్ద ఆశగా మన హృదయాల్లో నిలుస్తోంది. కొందరికి ఇది ఆనందోత్సవం, మరికొందరికి చిరునవ్వుల వెనుక దాగిన నిశ్శబ్ద వేదన. ఒంటరిగా ఉన్నవారైనా, ఎవరో ఒకరిని హృదయంలో దాచుకుని జీవించే వారు కూడా ఉన్నారు. వాలెంటైన్ వారం ఫిబ్రవరి 7న రోజ్‌డేతో ప్రారంభమై, ఫిబ్రవరి 14న వాలెంటైన్ డేతో ముగుస్తుంది. ఈ ఏడు రోజుల ప్రయాణంలో ప్రతి రోజు ఒక ప్రత్యేక భావాన్ని జోడిస్తూ ముందుకు సాగుతుంది. దాంతో ప్రేమికుల హృదయాలు ఉత్సాహంతో, ఎదురుచూపులతో నిండిపోతాయి. ముఖ్యంగా యువతలో ఈ వారం ప్రత్యేకమైన ఉత్సాహాన్ని పెంచుతోంది. అయితే ఈ వేడుకలు ఇక యువజంటలకే పరిమితం కావడం లేదు. వివాహిత జంటలు కూడా వాలెంటైన్ వారాన్ని ఆనందంగా జరుపుకుంటూ, తమ కలిసిన క్షణాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. ప్రేమను వ్యక్తపరుస్తూ భార్యాభర్తలతో తీసుకున్న ఫోటోలు, ప్రేమభరితమైన మాటలతో కలిసి సామాజిక మాధ్యమాల టైమ్‌లైన్‌లను ఏడు రోజులూ నింపుతున్నాయి. వాలెంటైన్ వారంలో తొలి రోజు అయిన రోజ్ డేకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున చెప్పలేని భావాలు మాటల రూపం దాలుస్తాయి. చేతిలో ఒక గులాబీ పువ్వు, హృదయంలో భావోద్వేగం-ఇవి మాటల కంటే ఎక్కువగా ప్రేమను వ్యక్తం చేస్తాయి. అందుకే పుష్పాల దుకాణాలు అన్ని రంగుల గులాబీలతో కళకళలాడుతుంటాయి. ప్రతి రంగు గులాబీ ఒక ప్రత్యేక భావాన్ని సూచిస్తుంది. వాటిలో ముఖ్యంగా రక్తవర్ణ ఎర్ర గులాబీలే ఎక్కువగా మనసులను ఆకట్టుకుంటున్నాయి.

ఈ ప్రతి రోజు ప్రేమకు ఒక కొత్త అర్థాన్ని జోడిస్తూ హృదయాలను మరింత దగ్గర చేస్తుంది. ఈ అన్ని భావాల సమ్మేళనమే చివరికి వాలెంటైన్‌డేలో ప్రేమగా రూపు దిద్దుకుంటుంది. వాలెంటైన్ వారం, ఏడు రోజుల్లో ప్రేమకు వేర్వేరు రూపాలను చూపుతూ, ప్రతి హృదయంలో ప్రేమను, ఆనందాన్ని, సన్నిహి తతను ఆలోచనలుగా నింపుతుంది.

**- డా. కృష్ణ కుమార్ వేపకొమ్మ**

# మారుతున్న జీవనశైలి



మనిషి ఆరోగ్యంగా ఉండాలను కోవడంతప్పు కాదు. గౌరవంగా, సుఖసంతోషాలతో జీవించాలనుకోవడం కూడా దురాశ కాదు. ఇవన్నీ ప్రతి పౌరుడి సహజమైన ఆకాంక్షలే, ప్రాథమిక హక్కులే. కానీ ఈ లక్ష్యాలు నిజమవ్వాలంటే ముందుగా మన జీవనశైలిపై మనకే నియంత్రణ ఉండాలి. కానీ ఆరోగ్యం లేకపోతే ఆ విజయం కూడా భారమే. శరీరం, మనస్సు రెండూ సమతుల్యంలో ఉన్న ప్పుడే మనిషి నిజమైన ఆనందాన్ని అనుభవించగల డు. అందుకే చిత్తశుద్ధి, సంకల్పబలం, క్రమశిక్షణతో కూడిన మంచి జీవనశైలిని ఆలంబిస్తే ఆరోగ్యం, సంపద, సంతోషం మన వెంటనే నడుస్తాయి.ఏ మంచి కార్యమైనా, ఏ అద్భుతమైన విజయమైనా రాత్రికి రాత్రే సాధ్యం కాదు. ఓర్పు, స్థిరత్వం, నిరంతర ప్రయత్నం అవసరం. అలాంటి జీవన విధానమే మనిషిని అంతిమ విజేతగా నిలబెడుతుంది. అదే పరిపూర్ణ జీవితానికి బాటలు వేస్తుంది.

నేటి మనిషి జీవనశైలిలో ఆరోగ్య అలవాట్ల కంటే అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లే ఎక్కువయ్యాయి. ఫాస్ట్ ఫుడ్, అధిక కొవ్వులు, చక్కెరతో నిండిన ఆహారం, సమయానికి భోజనం చేయకపోవడం వంటి అలవాట్లు మన శరీరాన్ని నెమ్మదిగా దెబ్బతీస్తున్నాయి. ఫలితంగా ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, గుండెజబ్బులు, కాలేయ సమస్యలు విపరీతంగా పెరుగుతున్నాయి.

దేశవ్యాప్తంగా 45 ఏళ్లలోపు వ్యక్తుల మరణాలకు సుమారు 42 శాతం మేర జీవనశైలి లోపాలే కారణమని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ అధ్యయనం చెబుతోంది. ధూమపానం, మద్యం సేవనం ప్రధాన రిస్క్ ఫ్యాక్టర్లుగా మొదటి స్థానాల్లో ఉన్నాయి.



ఐటీ రంగంలో పనిచేసే యువత రోజుకు 10 నుంచి 12 గంటలు కంప్యూటర్ల ముందు కూర్చునే పరిస్థితి. దీని వల్ల వెన్నుముక సమస్యలు, మెడ నొప్పులు, కండరాల బలహీనత పెరుగుతున్నాయి. మరో వైపు ఫ్యాట్ లివర్ లాంటి సమస్యలు 'నిశ్శబ్ద హంతకుల్లా' వ్యాపిస్తున్నాయి. మన జీవనశైలి మారకపోతే మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది.

వ్యసనాల బారిన పడి ఎవరైనా మరణిస్తే, అది ఆ వ్యక్తి ఒక్కరి నష్టం కాదు. అతని కుటుంబానికి చేసిన ఘోరమైన నమ్మక ద్రోహం పెద్దలు చెప్పినట్లే-ఆరోగ్యం చేజారితే కీర్తి, ధనం, గౌరవం ఏదీ మనిషికి ఆనందాన్ని ఇవ్వదు. ఈ ఆధునిక ప్రపంచంలో ఏ కార్యం సాధించాలన్నా ముందుగా కావలసింది ఆరోగ్యం.

నిజంగా ఆరోగ్యంగా ఉన్నవాడే అసలైన ధనవంతుడు.ప్రతి మనిషిలో ఏదో ఒక ప్రతిభ ఉంటుంది. ప్రతి జీవితానికి ఓ అర్థం, ఓ ప్రయోజనం ఉంటుంది. జీవితంలో అన్నీ కోల్పోయినా ఒక్కటి మాత్రం మిగిలే ఉంటుంది-భవిష్యత్తు. దానిని తీర్చి దిద్దు కోవడం మన చేతుల్లోనే ఉంది. మంచి ఆహారం, క్రమమైన వ్యాయామం, తగిన నిద్ర, సానుకూల ఆలోచనలు, కుటుంబంతో గడిపే నాణ్యమైన సమయం-ఇవన్నీ మంచి జీవన శైలిలో భాగాలు. అలాగే టైం మేనేజ్‌మెంట్ కంటే ముఖ్యమైనది సెల్ఫ్ మేనేజ్‌మెంట్.

మనల్ని మనం నియంత్రించుకున్నప్పుడే కాలాన్ని సద్వినియోగం చేసుకోగలం. ప్రతి ఒక్కరూ 'టైం బిలియనీర్లే'. కానీ ఆ కాలాన్ని ఎలా వినియోగిస్తున్నామన్నదే ముఖ్యం. ఆరోగ్యం, వికాసం, ఆర్థిక విజయం కోసం కాలాన్ని సరైన దిశలో పెట్టుబడి పెట్టినప్పుడే జీవితం అర్థవంతమవుతుంది.

భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పనిచేయాలి, కానీ ఈ క్షణాన్ని పూర్తిగా ఆస్వాదించాలి. సుఖదుఃఖాల మేళవింపే జీవితం అని గ్రహించాలి. నేటి ఆధునిక జీవన కురుక్షేత్రంలో పోరాటం ఆయుధాలతో కాదు?. దురలవాట్లు,మానసిక అస్థిరత, సంపాదనే అంతిమ ధ్యేయంగా వ్యక్తిగత జీవితంలో-సామాజిక వ్యవస్థలోనూ పోరాడుతూ దారి తప్పు తున్నాడు. వాటి వ్యామోహంలో చిక్కుకొని విలువైన జీవితాన్ని కోల్పో తున్నాడు. సమయం,ఆరోగ్యం,బంధాలు-వీటికి ధర లేదు. ప్ర్భొకానీ ఇవి కోల్పోయినప్పుడే వాటి 'విలువ' తెలుస్తుంది.అందుకే ఈ క్షణం నుంచే సమయాన్ని సద్వినియోగించుకోవాలి.

'ఆరోగ్యాన్ని' కాపాడు కోవాలి,బంధాల్ని నిలబెట్టుకోవాలి.ఈ గొలుసు కట్టుతోనే మనిషి జీవితానికి సార్థకత వస్తుంది. ఈ మూడింటిని కలిపే శక్తి ఒక్కటే.. మంచి జీవనశైలి.అదే మనిషికి నిజమైన సంపద.అదే మనిషికి నిజమైన గౌరవం. అదే మనిషికి అంతిమ విజయం.

**- మేకిరి దామోదర్**
9573666650

## ప్రేమద్విపదలు

మనసుతోటన చెలి
మల్లెల తీరు
తాపపు తీగలు
తనువుపై పారు
విరితోట వలపుల
విరహపు బాట
సిరివెన్నెల కురిసె
జిగెలుగా తోట
మనసు వికలమైన
మల్లెలమరపు
తనువులోలోపల
తాపపు తలపు
శిలలుకరిగితేను
చిత్రమే మనకు

శిలలు తలనువంచు
శిల్పి చేతలకు
ప్రియుడు శిల్పిమరియు
ప్రియురాలు శిలయె
ప్రియ కరిగెను ఉలి
ప్రేమకు సరియె

**- రేడియమ్**
9291527757

# శ్రీలక్ష్మి నర్సింహస్వామి ఆశీస్సులు.. ధర్మపురి ప్రజల ఆశీర్వాదం

- ధర్మపురిలో క్లీన్ స్వీప్ కావడంతో నాపై మరింత బాధ్యత పెరిగింది
- సాగు, తాగు నీటి సమస్యకు పరిష్కారాం చూపిస్తా..
- కష్టాలు, కన్నీళ్లు, అవమానాలను ఓర్పుతో భరించా
- అధికారం ఉందని వీర్ర వీగడం లేదు
- మీడియాతో చిట్ చాట్‌లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్



ధర్మపురి/జగిత్యాల 13( మనం ప్రతినిధి ): ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మినర్సింహస్వామి ఆశీస్సులు, ధర్మపురి ప్రజల ఆశీర్వాదంతో మున్సిపాల్ ఎన్నికల్లో 15 స్థానాలకు గాను 15స్థానాలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించారని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ అధికారం ఉందని వీర్ర వీగితే ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారని అన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికారంలో ఉన్న పెద్దలు కొందరు అధికారం ఉందని అహంకారంతో వ్యవరిస్తే ధర్మపురి ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని మంత్రి అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ధర్మపురిలోనే అందుబాటులో ఉంటు ప్రజల సమస్యలను పరిష్కరిస్తు ధర్మపురి అభివృద్ధికి కృషి చేస్తున్నానని మంత్రి తెలిపారు. అధికారంలో లేని సమయంలో అనేక కష్టాలకు, కన్నీళ్లతో పాటుఅవమానాలకు గురి అయ్యానని, ఓపికతో పని చేస్తు ముందుకు సాగితే విజయం సాధ్యమైయిందని మంత్రి అన్నారు. ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ఏనాడు అధికార దుర్వినియోగానికి పాల్పడలేదని మంత్రి అన్నారు. అధికారం ఉందని వీర్ర వీగలేదని మంత్రి తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న నాయకులు ఏలా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారో గుర్తు చేశారు. మున్సిపాల్ ఎన్నికల ఫలితాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో తీసుకు వచ్చిన రెండేళ్ల ప్రజాపాలనను చూసి ఇచ్చిన తీర్పుగా అభివర్ణించారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో తనపై మరింత బాధ్యత పెరిగిందని మంత్రి అన్నారు. రానున్న మూడేళ్లలో ధర్మపురి నియోజకవర్గంలోని ప్రజలకు తాగునీటి కష్టాలతో పాటు సాగునీటి కష్టాలు తీర్చుతానని మంత్రి హమీ ఇచ్చారు. ధర్మపురిలో బస్సు డిపోతో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటు పాలిటెక్నిక్, రెవెన్యూ డివిజన్ కేంద్రం వంటి అనేక వసలు కల్పించడానికి కృషి చేస్తానని మంత్రి అన్నారు. ధర్మపురి విజయంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి రానున్న పుష్కరాలకు ధర్మపురికి పెద్ద ఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని మంత్రి అన్నారు. తనను కలిసేందుకు వచ్చే వారు ఎవ్వరు మధ్య వర్తులను ఆశ్రయించాల్సిన అవసరం లేదని నేరుగా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసుకు వచ్చి కలువవచ్చని ప్రజలను కోరారు.

# సజావుగా కార్పొరేషన్ ఓట్ల లెక్కింపు



- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- రామగుండం కౌంటింగ్ కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

గోదావరిఖని, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ రామగుండంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరుగుతుందని అన్నారు. ప్రతి డివిజన్ కు ఒక టేబుల్ కేటాయించామని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తిస్థాయిలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో నిబంధనలు ప్రకారం కౌంటింగ్ సజావుగా జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్వోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మంథని పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం




- కాంగ్రెస్ పార్టీ విజయాన్ని అందించిన మంథని పట్టణ ప్రజలందరికీ కృతజ్ఞతలు రాష్ట్రమంత్రి శ్రీధర్ బాబు

మంథని ఫిబ్రవరి13 (మనంన్యూస్): రాబోయే రోజుల్లో మంథని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని రాష్ట్రమంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు అన్నారు.శుక్రవారం మనం పేపర్ విలేఖరితో ఫోన్లో శ్రీధర్ బాబు మాట్లాడుతూ సంక్షేమమే అభివృద్ధి ధ్యేయంగా మంథని మునిసిపాలిటీ సుందరంగా తీర్చి దిద్దుతామన్నారు. మంథని మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 11 మంది అభ్యర్థులు కౌన్సిలర్ లుగా గెలుపొంది మునిసిపాలిటీని హస్తగతం చేసుకున్న సందర్భంగా మంథని పట్టణ ప్రజలకు శ్రీధర్ బాబు.కృతజ్ఞతలు తెలిపారు.అభివృద్ధిని మాటల్లో కాకుండా చేతుల్లో చూపిస్తామని, మంథని పట్టణ ప్రజల సహకారంతో మంథని అభివృద్ధి బాటలో ప్రయాణిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపుకు కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు,ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

# సుల్తానాబాద్ మున్సిపాలిటీని కైవసం చేసుకున్న కాంగ్రెస్

సుల్తానాబాద్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ నీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది, 01, వ వార్డు లో ఈర్ల స్వరూప (కాంగ్రెస్),02 వ వార్డులో గాజుల రాజమల్లు ( కాంగ్రెస్), 03 వ వార్డు లో కందునూరి సమత (బీజేపీ), 04 వ వార్డులో బిరుదు కృష్ణ (కాంగ్రెస్),05 వ వార్డులో గరిగే శోభారాణి (కాంగ్రెస్),06వ వార్డు లో బాకం సాయి కిరణ్ (కాంగ్రెస్),07 వ వార్డు లో ఉట్ల వర ప్రదీప్ (కాంగ్రెస్), 08వ వార్డు లో చింతల రాజు (కాంగ్రెస్),09వ వార్డు లో టికే ప్రభాకర్ (కాంగ్రెస్), 10 వ వార్డు లో అంతటి పుష్పలత(కాంగ్రెస్),11వ వార్డులో కల్వల శంకరమ్మ (బి ఆర్ ఎస్),12 వ వార్డు లోఅమీరిశెట్టి శ్రావణి (ఏఐఎఫ్బిపి),13 వ వార్డు లో సిద్ధ తిరుపతి ( కాంగ్రెస్),14 వ వార్డు లో వేగోళం పద్మ (కాంగ్రెస్),15 వ వార్డులో గాదాసు మంజుల (కాంగ్రెస్) లు గెలుపొందారు.



# ఘనంగా స్లేట్ హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు

- విద్యార్థి అభివృద్ధికి సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ముఖ్యం




జగిత్యాల, పిబ్రవరి 13 (మనం ప్రతినిధి): పాఠశాల కేవలం విద్యా కేంద్రంగా మాత్రమే కాకుండా విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి ధ్యేయంగా కార్యక్రమాలు నిర్వహించడా ఎంతో ముఖ్యమని జగిత్యాల జిల్లా కేంద్రం బూసి లక్ష్మీనారాయణ ఫంక్షన్ హాల్ లో స్లేట్ హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులు అలరించిన సాంస్క ృతిక కార్యక్రమాలతో శుక్రవారం ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రిన్సిపల్ స్వప్న,కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి,డైరెక్టర్లు తిరుపతి రెడ్డి,రాజ్యలక్ష్మిబుచ్చిరెడ్డి లు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు సాధించిన ఫలితాలను పాఠశాల ఏ విధంగా అభివృద్ధి చెందింది కాలక్రమేణా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించాము అనే విషయాలను అకాడమిక్ విషయాలను అన్నిటిని పాఠశాల ఫలితాలను సాధిస్తున్న విజయాలను క్లుప్తంగా వివరించారు. మిత్రులు ఇచ్చిన సహాయ సహకారాలతో, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో 2016 వ సంవత్సరంలో స్లేట్ హైస్కూల్ ఇంగ్లీష్ మీడియం ప్రారంభం చేయడం జరిగిందని తెలిపారు. స్లేట్ హైస్కులు నేటికీ పది సంవత్సరాలు పూర్తి కావస్తుందని, ఈ పది సంవత్సరాల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఓర్చుకొని తల్లిదండ్రుల సహాయంతో ఇంతవరకు వచ్చామని వివరించారూ.పాఠశాల ప్రారంభం చేసిన నాటి నుండి పాఠశాల అసెంబ్లీలో ఎన్నో కల్చరల్ ఆక్టివిటీస్ తరగతి గదిలో నిర్వహించే బోధనా కృత్యాలను విద్యార్థులు ఏ విధంగా బోధిస్తే విద్యను సులభంగా నేర్చుకుంటారు అనే పద్ధతులను ఎప్పటికప్పుడు మేము నేర్చుకుంటూ మా ఉపాధ్యాయులు కూడా ఏ రోజుకు ఆరోజు నేర్చుకుని బోధిస్తున్నారని అన్నారు. అదేవిధంగా ఇప్పుడున్న సాంకేతికతను కూడా ఉపయోగించుకొని పాఠశాలలో పానల్ బోరడ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. నాన్ లోకల్ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని రెసిడెన్షియల్ కూడా స్థాపించామని నాన్ లోకల్ నుంచి వచ్చిన దాదాపు 100 మంది విద్యార్థులు హాస్టల్లో ఉంటూ చదువుకుంటున్నారని తెలిపారు. ఈరోజుల్లో విద్యార్థులు మొబైల్ ఫోన్లు, రకరకాల టెక్నాలజీ డివైసెస్ ని వాడుతూ పాడవుతున్నారని సాధ్యమైనంత వరకు వాటిని దూరంగా ఉంచాలని విద్యపై శ్రద్ధ వహించేలా పేరెంట్స్ కు సూచించారు. మేము అందించిన సహాయ సహకారాలను అందిపుచ్చుకొని పాఠశాలను ఈ స్థాయిలో ఉంచారని పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ రెడ్డి, డైరెక్టర్ తిరుపతిరెడ్డి,ప్రిన్సిపల్ స్వప్న రాజ్యలక్ష్మిలను కొనియాడారు.విద్యార్థిని విద్యార్థులు చేసిన సాంస్క ృతిక నృత్యాలు అబ్బురపరిచాయి. విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమానికి విచ్చేసి వారి పిల్లలు చేసిన సాంస్క ృతిక కార్యక్రమాలను సంతోషంగా అస్వాధించారు. సాంస్క ృతిక నృత్యాలు అనగా కేవలం సినిమా పాటలే కాకుండా తెలంగాణ యాస భాష సాంస్క ృతిక ప్రాముఖ్యత ఉట్టిపడేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మంథని మున్సిపల్ పీఠం హస్తగతం

- 11వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఘనవిజయం ఒక్క సీటుతో సరిపెట్టుకున్న బిఆర్ఎస్,ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్
- కాంగ్రెస్ పార్టీ విజయంతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు
- శ్రీధర్ బాబు సారథ్యంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలపట్టం



మంథని, ఫిబ్రవరి13 (మనంన్యూస్): మంథని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి,మున్సిపల్ పీఠాన్ని హస్తగతం చేసుకుంది.రాష్ట్రఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సారథ్యంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టారు. మంథని మునిసిపాలిటీలో మొత్తం 13 వార్డులు ఉండగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 11 చోట్ల విజయం సాధించారు. శుక్రవారం మంథని జూనియర్ కళాశాలలో జరిగిన కౌంటింగ్ లో మెజార్టీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ సాధించడంతో మంథని మున్సిపాలిటీ కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్ళింది. మంథని ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రతిష్టాత్మకంగా మున్సిపల్ ఎన్నికలను తీసుకోవడంతో ఆ పార్టీ అభ్యర్థులు 11 మంది విజయ బాటలో కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు.ప్రధాన ప్రతిపక్ష పార్టీ బిఆర్ఎస్ ఒక స్థానానికి పరిమితం కాగా బిజెపి ఖాత తెరవలేదు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ఒక స్థానాన్ని కైవసం చేసుకుంది. మంథని మున్సిపల్ ఒకటవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కుర్ర లింగయ్య, రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకల కమల్, మూడవ వార్డు టిఆర్ఎస్ అభ్యర్థి మాచిడి రాజు గౌడ్, నాలుగో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మద్దికట్ల స్రవంతి,ఐదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముస్కుల సహేందర్ రెడ్డి,ఆరవ వార్డు ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి పోతరవేన శ్రీలత-క్రాంతి,ఏడవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జంబోజు శ్రీమతి- సమ్మయ్య,8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లైసెట్టి రజిత-రాజు 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మారుపాక నిహారిక-నాగరాజు, పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెంటరీ రాజేందర్,11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓడ్నాల శ్రీనివాస్,12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల లక్ష్మి-సమ్మయ్య,13వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి



ఎల్లంకి వంశీధర్ లు గెలుపొందారు. మంథని మున్సిపాలిటీలో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 11 వార్డుల్లో ఘనవిజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు అభ్యర్థులతో కలిసి బాణాసంచాలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఓట్ల లెక్కింపు(కౌంటింగ్)రోజున మంథని పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,గట్టి భద్రత చర్యలు చేపట్టారు.

# విజయ గర్వంతో కాదు.. బాధ్యతతో డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా

- అన్నిరంగాల్లోనూ డివిజన్ ను అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తా
- నూతన 8వ డివిజన్ కార్పొరేటర్ పర్లపల్లి పుష్పలత-బాపూరావు



గోదావరిఖని, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 8వ డివిజన్ నుంచి కార్పొరేటర్ అభ్యర్థిగా పోటీ చేసిన నాపై నమ్మకం ఉంచి గెలిపించిన డివిజన్ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు పర్లపల్లి పుష్పలత-బాపూరావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డివిజన్ అభివృద్ధి అంటే కేవలం మాటల్లో కాదని, చేతల్లో చూపిస్తానని, డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. డివిజన్ ప్రజలందరి సహకారంతో 8వ డివిజన్ ను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేసేందుకు శాయశక్తులా కృషి చేస్తానని, ఈ గెలుపునకు అహర్నిశలు కృషి చేసిన డివిజన్ ప్రజలకు, కుటుంబ సభ్యులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ధన్యావాదాలు తెలుపుతున్నామని, విజయ గర్వంతో కాదు... బాధ్యతతో డివిజన్ అభివృద్ధికి సేవ చేస్తానని మరోసారి 8వ డివిజన్ కార్పొరేటర్ గా విజయం సాధించిన పర్లపల్లి పుష్పలత-బాపూరావు స్పష్టం చేశారు.

# ఎరువుల ఉత్పత్తికి సంపూర్ణ సహకారం



- ఎరువుల కర్మాగారాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

గోదావరిఖని, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): నిర్దేశిత లక్ష్యం మేరకు ఎరువుల ఉత్పత్తి చేసి రాష్ట్రానికి సరఫరా చేసేందుకు అవసరమైన సంపూర్ణ సహయ సహకారాలు జిల్లా యంత్రాంగం నుంచి ఆర్ఎఫ్సిఎల్ కు అందిస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండంలోని ఎరువుల కర్మాగారం, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆర్ఎఫ్సిఎల్ ప్లాంట్ లో జిల్లా కలెక్టర్ సెంట్రల్ కంట్రోల్ రూమ్ ప్రిల్లింగ్ టవర్, బ్యాగింగ్, లోడింగ్ డిస్పాచ్ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రస్తుత యాసంగి సీజన్లో తెలంగాణ రాష్ట్రానికి 2,14,223 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినందుకు ఆర్ఎఫ్సిఎల్ అధికారులను కలెక్టర్ అభినందించారు. రైతులకు వ్యవసాయ సీజన్లో సమయానుకూలంగా తగిన పరిమాణంలో యూరియా అందుబాటులో ఉంచినందుకు సంస్థ యాజమాన్యం సిబ్బంది చేసిన కృషిని ప్రశంసించారు. ఉత్పత్తి, రవాణా పరిస్థితులను సమీక్షించిన అనంతరం, పీక్ డిమాండ్ సమయంలో తెలంగాణ రైతులకు యూరియా నిరంతర సరఫరా జరుగేలా ప్లాంట్ను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆర్ఎఫ్సిఎల్ యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తామని, స్థిరమైన ఉత్పత్తి మరియు సమయపాలిత ఎరువుల సరఫరా ద్వారా రైతు సమాజానికి మద్దతుగా పనిచేస్తామని పునరుద్ఘాటించింది. అనంతరం గోదావరిఖని జనరల్ ఆసుపత్రి సందర్శించిన కలెక్టర్ గ్రౌండ్ ఫ్లోర్ జరుగుతున్న రిన్నోవేషన్ పనులను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు నిలబడి వేచి చూసే అవసరం రాకుండా అదనపు కుర్చీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి ఆవరణలో ఎక్కడ దుమ్ము లేవకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. డ్రెస్ స్టోర్ లో ఎక్కడ కూడా మందుల కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని, అవసరమైన రాక్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డా రాజు, డా అరుణ కృపా భాయ్, టిజి ఎంఐడిసి ఈఈ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విజయానికి చిరునామా శ్రీనుబాబు



- అన్ననాయకత్వం తమ్ముడి వ్యూహం

మంథని, ఫిబ్రవరి13 (మనంన్యూస్): వరుస విజయాలలో మార్క్ రాజకీయం... మంథని మున్సిపల్ ఎన్నికల్లో చివరి 5 రోజులు చాలా కీలకం! ఆ ఐదు రోజులు అన్ని తానై నడిపించిన శ్రీనుబాబు నేడు మున్సిపల్ గెలుపులో కీలకపాత్ర పోషించాడు.వార్డుల వారిగా ఓటర్ల జాబిత తెచ్చుకోని ఏ స్థానంలో ఎలా కాంగ్రెస్ అభ్యర్థుల ప్రచారం ముందుకు తీసుకపోవాలి,ఏయే అంశాలపై ప్రచారంలో ముందుకు సాగాలి అనే అంశంపై కీలక చర్చలు జరిపిన తీరు కార్యకర్తలలో జోష్ నింపింది. మున్సిపల్లోని కొన్ని వార్డులలో శ్రీను బాబు ఎంట్రీ తర్వాతే ప్రచారంలో మార్పు కనిపించింది. మున్సిపల్ విజయం తర్వాత శ్రీను బాబు వ్యూహల పై రాజధానిలో చర్చ నడవడం... కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థులను గెలిపించే క్యాంపేయినర్ లిస్టో శ్రీనుబాబు పేరు రావడం అభిమానులలో చాలా సంతోషం ఇచ్చింది.

పార్టీ లైను ప్రకారం కష్టపడిన ప్రతీ కార్యకర్త పోటీని తన పోటీగా తీసుకోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన శ్రీనుబాబుకు అధిష్టానం నుండి అభినందనలు వెల్లువడుతన్నాయి. మున్సిపల్ పరిధిలో కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున శ్రీధర్ బాబు,శ్రీనుబాబు మాకు నాయకులు అవ్వడం మా అదృష్టం అంటూ నిరాజనాలు పడుతున్నారు.

## దుద్దిళ్ల శ్రీనుబాబు వ్యూహం అసాధారణం

ఏ ఎన్నికైన శ్రీనుబాబు ఎంట్రీతో దాని రూపమే మారిపోతుంది.ప్రతీ ఓటరు డాట పై విశ్లేషణ అయినతో మాత్రమే సాధ్యం.ఎన్నికల సమయంలో రోజు 22 గంటలు పనిచేసే శ్రీనుబాబు పనితీరు చూసి తనతో ఉండే కార్యకర్తలు సహితం అలసిపోక తప్పదు. అందుకే శ్రీనుబాబు చుట్టు ఉండే కార్యకర్తలు సహితం తమ సార్ మాకు ఆదర్శం అంటూ ఎన్నోసార్లు చెప్పారు. శ్రీనుబాబు పదునైన ఆలోచనల ముందు ప్రత్యర్థి సహితం ఫీదా కాక తప్పదు. ఎన్నికలంటే ప్రజల భావోద్వేగం..వారి కష్టాలలో మనం ఉన్నప్పుడే పెద్దఎత్తున ఆశీర్వదిస్తారు. అంటూనే కార్యకర్తలకు ఏది మంచి,ఏది చెడో గొప్పగ వివరించి నాయకత్వాన్ని బలోపేతం చేయడంలో సక్సెస్ అయిన శ్రీనుబాబు రాబోయే రోజులలో గొప్ప స్థానంలో ఉండాలని కోరుకుంటున్నారు.



# వాహనాల తనిఖీ

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 13 మనంన్యూస్: ప్రధాన రహదారిపై ముల్కనూర్ ఎస్సై రాజు వాహనాల తనిఖీ చేపట్టారు.

శుక్రవారం రోజున హనుమకొండ నుమకొండ నుండి సిద్దిపేట్ వైపు వెళ్లే కొత్తపల్లి శివారు ప్రధాన రహదారిపై డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల పత్రాల లపై ఎస్ఐ తనిఖీ చేపట్టి వాహనదారులు లైసెన్సు కలిగి ఉండాలని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడప రాదని, అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# డబుల్ బెడ్ రూం ఇండ్లలో నివసించకపోతే రద్దు

- అర్హులైన ఇతరులకు కేటాయింపు
- హౌసింగ్ కార్పొరేషన్ ఎండి శ్రీ విపి గౌతం స్పష్టీకరణ



**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 మనం ప్రతినిధిః** డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో లబ్ధిదారులు నివసించక పోతే, వాటి కేటాయింపు ను రద్దు చేసి అర్హులైన ఇతరులకు మంజూరు చేస్తామని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి. పి. గౌతమ్ స్పష్టం చేశారు. వివిధ దశల్లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన పఠాన్ చెరు అసెంబ్లీ నియోజక వర్గం లోని పలు డబల్ బెడ్ రూమ్ కాలనీ లను సందర్శించి, పనుల పురోగతిని సమీక్షించారు. హౌసింగ్ కార్పొరేషన్ చీఫ్ ఇంజనీర్ ఎం.చైతన్య కుమార్, సంగారెడ్డి ప్రాజెక్టు డైరక్టర్ సి. చలపతి రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రవీందర్, డి.నర్సయ్య తదితరులతో కలిసి కర్దనూరు, పోచారం, అమీన్ పూర్, రామేశ్వరం బండ తదితర ప్రాంతాల్లో పర్యటించి ఆయా కాలనీల్లోని స్థితిగతులను తెలుసుకున్నారు. తొలుత కర్దనూనూర్ లో సుమారు 9 ఎకరాల విస్తీర్ణం లో దాదాపు రూ. 140 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న కాలనీ లోని పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేసి నివాస యోగ్యంగా తీర్చిదిద్దాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఇక్కడ ప్రధానంగా మౌలిక వసతుల పనులు మాత్రమే మిగిలి ఉన్నందున, వాటన్నిటిని పూర్తి చేసి, వచ్చే నెలలో లబ్దిదారులకు కేటాయించేలా చూడాలన్నారు. శంకరపల్లి ప్రధాన రహదారిలో, అవుటర్ రింగ్ రోడ్డుకు అత్యంత సమీపంలో ఉన్న ఈ కాలనీ మంచి ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని, కాలనీలో మెరుగైన వసతులతో పాటు, ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చూడాలని సూచించారు. మొదటి ఫేస్ లో పూర్తి చేసి లబ్ధిదారులకు కేటాయించిన 540 ఇండ్ల కాలనీని ఆకస్మికంగా తనిఖీ చేసి, లబ్ధిదారులే నివసిస్తున్నారా, లేదా అన్న అంశం పై సమాచారాన్ని తెలుసుకున్నారు. ఇక్కడ చాలామంది నివసించటం లేదని, వారు రాకుంటే రద్దు చేస్తామని స్పష్టం చేస్తూ, ఇకపై ఆకస్మికంంగా తనిఖీ లు చేస్తామన్నారు. స్థానికులతో మాట్లాడుతూ, వెల్ఫేర్ అసోసియేషన్ వారు సీసీ కెమెరా లు ఏర్పాటు చేసుకుని, సెక్యూరిటీ సిబ్బందిని కూడా నియమించుకోవడం పట్ల అభినందించారు. ఆయ బ్లాక్ లో ఏ ఫ్లాట్ లో ఎవరు ఉంటున్నారన్న లిస్టును కూడా ఏర్పాటు చేసుకోవడాన్ని ప్రశంసిస్తూ,ప్రభుత్వం నిర్మించి ఇచ్చిన ఇండ్లలో నివసించకుండా కేవలం తాళాలు వేసుకుని, లేదా అద్దెకు ఇవ్వడం వంటి చర్యలకు పాల్పడితే కఠింగా వ్యవహరించ నున్నామని ఎండి గౌతం పేర్కొన్నారు. ఇదే విషయాన్ని బల్డింగ్ అసోసియేషన్ వారు సభ్యులందరికీ గట్టిగా చెప్పాలని, ఇప్పటికే ఈ కాలనీల్లో నివసించని వారి వివరాలను తెలుసు కున్నామని, ఇకపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి, ఇండ్లలో ఉండని వారికి ఇండ్లను రద్దు చేస్తామని అన్నారు. అనంతరం పోచారంలో మూడు ఎకరాల విస్తీర్ణంలో సుమారు 62 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 720 ఇండ్ల నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈ పనులన్నీ వచ్చే నెలలో పూర్తి కానున్న నేపథ్యంలో, పాఠశాలలు, అంగన్ వాడీ సెంటర్, కమ్యూనిటీహాల్ వంటివి కూడా నిర్మించాలని అధికారులకు సూచించారు. పిమ్మట అమీన్ పూర్ లో ప్రాంతంలో ఇప్పటకే లబ్ధిదారులకు కేటాయించినడబుల్ బెడ్ రూం కాలనీలో విస్తృతంగా పర్యటించి, నిర్మాణంలో ఉన్న ఇండ్ల పనులపై సమీక్షించారు. ముఖ్యంగా ఎంతో సుందరంగా, ప్రతి వీధిలోను ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా పచ్చని మొక్కలు, పాఠశాల వంటివి ఏర్పాటు చేసినప్పటికీ ఇంకా అనేక మంది ఇక్కడ నివాస ముండకుండా వేరే చోట ఉంటున్నారంటూ స్థానికులు చెప్పారు. దీనిపై స్పందిస్తూ, ఇండ్ల కేటాయించిన వారికి ఇక్కడి నివాసం ఉండటానికి ఇష్టపడకపోతే, రద్దు చేసి, ఇండ్లు కావాలని వేచి చూస్తున్న ఇతర పేదలకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని అందరికీ అర్థం అయ్యేలా నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రామేశ్వరం బండ లోని జెఎన్ ఎన్ యుఆర్ ఎం కాలనీలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# సంగారెడ్డి సదాశివపేట ప్రజలందరికీ ధన్యవాదాలు





టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 మనంప్రతినిధిః** సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఘన విజయాన్ని అందించిన ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు అని పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలు కు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నానని జగ్గారెడ్డి అన్నారు నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి సదాశివపేట మున్సిపాలిటీ ఇలా అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్ర అభివృద్ధి చేస్తానని ఇంతటి విజయ మందించిన రెండు మున్సిపాలిటీల ప్రజలకు మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం



రెండు స్థానంలో బీఆర్ఎస్ మూడో స్థానంలో బిజెపి
జిల్లా వ్యాప్తంగా మొత్తం 65 మున్సిపల్ స్థానాలు
నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో
47 స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం
12 బీఆర్ఎస్, బిజెపి 5, స్వాతంత్ర అభ్యర్థి 1 స్థానాలలో గెలుపు
జిల్లా వ్యాప్తంగా విజయోత్సవ సంబరాలు



**ఉమ్మడి మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 (మనం బ్యూరో)ః** నాగర్ కర్నూల్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు శుక్రవారం నాటికి తెరపడింది. ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నడుమ ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల ఫలితాలు ముగిశాయి. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా కొల్లాపూర్, కల్వకుర్తి, నాగర్ కర్నూల్ మొత్తం 65 మున్సిపల్ స్థానాలు ఉన్నాయి. అందులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు 47 స్థానాలు కైవసం చేసుకుని మొదటి స్థానంలో నిలిచారు. రెండో స్థానంలో ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ 12 గెలవగా, మూడో స్థానంలో బిజెపి 5, స్వతంత్ర అభ్యర్థి ఒకటి గెలిచారు. జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ అధికార పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు ఓటేసి అత్యధిక మెజారిటీతో గెలిపించారు. రెండో స్థానంలో బీఆర్ఎస్ పార్టీ 12 స్థానాలు కైవసం చేసుకోగా, మూడో స్థానంలో ఒక్క కల్వకుర్తి డివిజన్లో మాత్రమే ఐదు స్థానాలలో విజయం సాధించారు. అదేవిధంగా కల్వకుర్తిలో స్వాతంత్ర అభ్యర్థి ఒకరు గెలిచారు. గెలుపు అనంతరం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలలో మునిగితేలారు. శుక్రవారం రోజుకు మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ముగియడంతో వాతావరణం అంతా ఒకసారి చల్లబడినట్లయింది. కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికల్లో పదో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఒక్క ఓటుతో ఉత్కంఠ భరితంగా విజయం సాధించారు.

ఏదేమైనా ఎప్పటికీ మున్సిపల్ ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# గజ్వేల్‌లో బిఆర్ఎస్ జోరు

- చైర్మన్ వైస్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీకె

**గజ్వేల్ ఫిబ్రవరి 13 మనం న్యూస్:** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ 11 స్థానాలు గెలిచి జోరు అందుకుంది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో గెలుపొందగా బిజెపి ఒక స్థానం ఇండిపెండెంట్ ఒక స్థానంలో గెలుపొందారు. శుక్రవారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైన కౌంటింగ్ సెంటర్ వద్ద అన్ని పార్టీలకు సంబంధించిన నాయకులు భారీ ఎత్తున తరంగాలు జరిగింది. ఆయా పార్టీలకు సంబంధించిన అభ్యర్థులకు వెళ్లడంతో ఒక్కరు ఒకరుగా అక్కడి నుండి వెళ్లిపోయి విజయోత్సవాలను నిర్వహించుకున్నారు. గజ్వేల్ మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను జరిగిన ఎన్నికల్లో ఆయా సభ్యులు ఈ విధంగా మెజారిటీ సాధించడం జరిగింది. 1.కప్ప మమత పోచయ్య బిఆర్ఎస్ 1వ వార్డు66 ఓట్ల మెజార్టీ రాగా 2.గోలి మమత సంతోష్ బిఆర్ఎస్ 2వ వార్డ్ 529, 3.కాముని మురళి బి ఆర్ ఎస్ 3వార్డు 146, 4.రొట్టెల శ్రీనివాస్ బిజెపి 4వ వార్డు49, 5.మన్నే రూప వెంకటేష్ 5వ వార్డు బిఆర్ఎస్ 308, 6.బొగ్గుల స్వప్న సురేష్ 6వ వార్డ్ బి ఆర్ ఎస్ 762, 7. మన్నే విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ 7వ వార్డు 87, 8.గుగ్లోత్ రమేష్ కాంగ్రెస్ 8వ వార్డు136, 9.ఉపేందర్ రెడ్డి కాంగ్రెస్9వ వార్డు 540, 10.కోట బాబు రాజు బి ఆర్ ఎస్ 10వ వార్డు32, 11.కొలిచేలిమేల భవానీ బిఆర్ఎస్ 11వ వార్డు20, 12.నరసింహా రెడ్డి కాంగ్రెస్12వ 166, 13.మర్కంటి భాగ్యలక్ష్మి బిఆర్ఎస్ 13వ వార్డు 366, 14.గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ కాంగ్రెస్ 15. నక్క సంతోషి రాములు కాంగ్రెస్147, 16. కళ్యాణ్ కర్ పద్మా భాయి నర్సింగ రావు బిఆర్ఎస్798, 17.నాయిని సత్యలక్ష్మి కాంగ్రెస్639, 18. మామిడి శ్రీదర్ బి ఆర్ ఎస్ 221, 19. గంగిశెట్టి చందన బిఆర్ఎస్ 870, 20.అత్తెల్లి శ్రీనివాస్ ఇండిపెండెంట్ 447 మెజార్టీ సాధించడం జరిగింది. స్పష్టమైన మెజారిటీ 11స్థానాలను కైవసం చేసుకున్నందున అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులను బిఆరెస్ పార్టీ అభ్యర్థులు చేపట్టనున్నారు.

# ప్రజల మనసులు గెలుచుకోవాలి తప్ప దాడికి పాల్పడడం సిగ్గుచేటు

**గజ్వేల్, ఫిబ్రవరి 13 మనం న్యూస్ః** మునిసిపల్ ఎన్నికల్లో విజయం సాధించడంతో ఓర్వలేక దాడి చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు తీవ్రంగా ఖండించారు. ప్రతి ఒక్కరూ ప్రజల మనసులను గెలుచుకొని గెలుపొందాలి తప్ప దాడికి పాల్పడడం సిగ్గుచేటు అని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటనలు సిగ్గుచేటని ఇలాంటి సంఘటన పునావుతమైతే సహించేది లేదన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసా వహించాలి తప్ప దాడులకు పాల్పడడం చాలా హేయమైన చర్యగా వర్ణించారు. ఓడిపోయిన వ్యక్తులకు బాధ ఉండడం సహజమే కానీ దాడుల రూపంలో ఇతరులపై చూపిస్తే అది సరైన పద్ధతి కాదని ఇలాంటి చర్యలు ఎవరు అయినా ప్రోత్సహించకూడదని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ఈ చర్యను ముక్తకంఠంతో ఖండించాలని అప్పుడే ఇంకొకరు ఇలాంటి దాడులకు పాల్పడకుండా ఉంటారన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ భర్త పై దాడి

**గజ్వేల్, ఫిబ్రవరి 13 మనం న్యూస్ః** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ కి సంబంధించిన రెండో వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గోలి మమత గెలుపొందడం జరిగింది. గెలిచిన అనంతరం వార్డులో ప్రజలను కలిసేందుకు వెళ్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోలి మమత భర్త అయిన సంతోష్ పై ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సేహనాజ్ భర్త సమీర్ తన అనుచరులతో కలిసి ఒకసారిగా దాడి దిగాడు. దానితో వెంటనే అప్రమత్తమైన సంతోష్ అనునేయులు కూడా ప్రతిఘటించడంతో కొద్దిపాటి ఘర్షణ చోటుచేసుకుంది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోలి సంతోష్ మాట్లాడుతూ అనవసరంగా తమపై దాడికి దిగడం జరిగిందని, తాము వార్డులో వెళుతుండగా ఒక్కసారిగా దాడి చేయడంతో గాయాలయాన్ని అలాగే తాము ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం సైతం ధ్వంసం చేశారని తెలిపారు. అలాగే తమ కార్యకర్త అయిన అతని ఫోన్లు కూడా తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని, ఇలాంటి చర్యలకు పాల్పడం చాలా హేయమైందని ఆయన అన్నారు. ఒక్కసారిగా ఈ సంఘటన చోటు చేసుకోవడంతో బిఆర్ఎస్ కార్యకర్తలు గుమ్మి గురడంతో పోలీసులు సంఘటన స్థలం చేరుకొని ఇరు వర్గాలను చేతులతో జరిగింది.

# చేవెళ్ల మున్సిపాలిటీలో కాంగ్రెస్ హవా

- 18 స్థానాల్లో 11 స్థానాలు కాంగ్రెస్
- బీఆర్ఎస్ 4, బీజేపీ3 స్థానాలు కైవసం
- చైర్మన్ పీఠం దక్కించుకున్న కాంగ్రెస్



**చేవెళ్ల, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)** చేవెళ్ల మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకుంది. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ 16వ వార్డు కౌన్సిలర్, చైర్మన్ అభ్యర్థి దేవర వెంకట్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. అయితే ఈ ఎన్నికల్లో ఫలితాలను ముందే ఊచించనట్లుగానే ఫలితాలు వచ్చాయి. 11 కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ కు 4 నాలుగు, బీజేపీకి 3 తన ఖాతాల్లో వేసుకుంది. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్, భాజపా పార్టీల నాయకులు ఊహించనట్లుగానే ఫలితాలు రావడంతో సంబరాల్లో మునిగిపోయాయి. చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో పలువురు రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు బాణా సంచాలు పేల్చి, స్వీట్లు తినిపించుకున్నారు.

**వార్డుల వారీగా ఫలితాలు ఇలా**

1వ వార్డులో దూత మల్లేష్(253) ఓట్లతో, 2వ వార్డులో డప్పు సువర్ణ చందు 198 ఓట్లతో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా 3వ వార్డు కరికే మీనాక్షీ 217 ఓట్ల మెజార్టీతో బీజేపీ గెలుపు, 4వ వార్డు బక్కరెడ్డి మాధవి 388 ఓట్లతో కాంగ్రెస్, 5వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి 126 ఓట్లతో, 6వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సోలిపురం సుచిత 13ఓట్లతో, 7వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి కుర్వ మంగమ్మ 147ఓట్లతో, 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దవాల్ గారి గోపాల్ రెడ్డి 317 ఓట్లు, 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాళ్లపల్లి నర్సింలు 106 ఓట్లతో, 10వ వార్డు పెద్దోళ్ల దయాకర్ 200 ఓట్లు మెజార్టీతో బీజేపీ,11వ వార్డు పైండ్ల మధుసూదన్ రెడ్డి 390 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్, 12వ వార్డు మనీషా 13 ఓట్లతో బీజేపీ, 13వ వార్డు రాములుగౌడ్ 411 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్, 14వ వార్డు మద్దెల శ్రీనివాస్ 78 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్,15వ వార్డు బండారు శైలజా ఆగిరెడ్డి 333 ఓట్లతో కాంగ్రెస్, 16వ వార్డు దేవర సమతా వెంకట్ రెడ్డి 707 ఓట్ల అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్,17వ వార్డు మూడవత్ కృష్ణ నాయక్ 374 ఓట్ల మెజార్టీతో కాంగ్రెస్, 18వ వార్డు కళ్యాణీ 93 ఓట్లతో మెజార్టీతో కాంగ్రెస్ పొందాయి. సంబరాల్లో నాయకులు. టపాసులు పేల్చుతూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం స్వీట్లు తినిపించుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దీంతో కొంతమేర చేవెళ్లలో ట్రాఫిక్ జామ్ అయ్యింది.

# దేశీయ అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలపై సమగ్ర చర్చ



**దుగ్గొండి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్)ః** గిర్నిబావి గ్రామపంచాయతీ కార్యాలయంలో గిర్నిబావి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్పైసెస్ బోర్డ్ అఫ్ ఇండియా తో మార్కెట్ లింకేజీలపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి స్పైసెస్ బోర్డ్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ డైరెక్టర్ జ్యోతిష్, వేగులు డీపీఎం వరలక్ష్మి, ఏపీఎం అధికారులు, ఉద్యాన శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులు, గ్రామ సర్పంచ్ పి. వెంకటేశ్వర్లు, డైరెక్టర్ పెండ్యాల లలిత, వైస్ ప్రెసిడెంట్ పెండ్యాల కర్ణాకర్, కార్యదర్శి సిరిపెల్లి గిరిబాబు, బోర్డు సభ్యులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సమావేశంలో మిర్చి, పసుపు పంటల ఉత్పత్తి, నాణ్యత ప్రమాణాలు, గ్రేడింగ్, ప్యాకేజింగ్, విలువ ఆధారిత ఉత్పత్తులు మరియు దేశీయ-అంతర్జాతీయ మార్కెట్ అవకాశాలపై సమగ్రంగా చర్చించారు. స్పైసెస్ బోర్డ్ ద్వారా రైతులకు లభించే నమోదు సదుపాయాలు, సబ్సిడీలు, శిక్షణ కార్యక్రమాలు, ఎగుమతి ప్రోత్సాహక పథకాల గురించి అధికారులు వివరించారు. రైతులు ఎఫ్పీసీఎల్ ద్వారా సమూహంగా ఉత్పత్తి చేసి, నేరుగా కొనుగోలుదారులతో అనుసంధానం కావడం ద్వారా మెరుగైన ధరలు పొందవచ్చని సూచించారు. హార్టికల్చర్ మరియు వ్యవసాయ శాఖ అధికారులు ఆధునిక సాగు పద్ధతులు, పంటల సంరక్షణ, పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ పై పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామ సర్పంచ్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల ఆదాయాన్ని పెంపొందించేందుకు ఇలాంటి సమావేశాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఎఫ్పీసీఎల్ ప్రతినిధులు రైతుల సమగ్ర అభివృద్ధి కోసం మార్కెట్ లింకేజీలను బలోపేతం చేస్తామని తెలిపారు.

# సంగారెడ్డిలో కాంగ్రెస్ హవా

- జగ్గారెడ్డి మాట నిలబెట్టిన అభ్యర్థులు.
- 10 స్థానాలు దక్కించుకున్న బి.ఆర్.ఎస్.
- 2,3, వార్డ్ లో బిజెపి గెలుపు

**సంగారెడ్డి, ఫిబ్రవరి 13 (మనంప్రతినిధి)ః** సంగారెడ్డి మున్సిపాలిటీలో జగ్గారెడ్డి పంతాన్ని నిలబెట్టుకున్నారు మొత్తంగా సంగారెడ్డి మున్సిపాలిటీ 38 వార్డుల్లో గా ను కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్పోటీలో నిలవగా అత్యధికంగా 22 స్థానాలను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలుపొందారు. టిఆర్ఎస్ పార్టీ 10 స్థానాలకు సరిపెట్టుకొని రెండో స్థానంలో నిలిచింది. ఇదిలా ఉండగా ఎవరు ఊహించని విధంగా స్వతంత్ర అభ్యర్థులు బరిలో నిలిచిన ముగ్గురు అభ్యర్థులు కౌన్సిలర్ గా గెలుపొందడం విశేషం బిజెపి పార్టీ నుంచి ఇద్దరు అభ్యర్థులు కౌన్సిలర్గా గెలుపొందారు నాలుగో స్థానంలో నిలిచిన ఎంఐఎం పార్టీ కేవలం ఒక్క సీటుకు పరిమితమై కాంగ్రెస్ పార్టీ నుంచి బలపరిచిన అభ్యర్థులు ఎక్కువగా గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నుండి చైర్మన్ అభ్యర్థిగా బలపరిచిన జగ్గారెడ్డి అనుచరుడు వనిత కూన సంతోష్ ఎన్నిక లాంచనుప్రాయం అయింది. వైస్ చైర్మన్ గా షఫీ ఆఫీస్ ఎన్నిక కానున్నట్టు తెలుస్తుంది. 1 కుమ్మరి కృష్ణ కాంగ్రెస్ 2 నాయి కోటి స్వాతి బీజేపీ 3 జగన్ బిజెపి 4 శోభారాణి కాంగ్రెస్ 5 నిమ్మ పర ఎంఐఎం 6 నవాజ్ కాంగ్రెస్ 7 వంశి యాదవ్ కాంగ్రెస్ 8 సురేష్ బి ఆర్ ఎస్ 9 శ్రీలత శ్రీశైలం యాదవ్ కాంగ్రెస్ 10 శైలేష్ రెడ్డి కాంగ్రెస్ 11 దశరథ్ రెడ్డి టిఆర్ఎస్ 12 పొన్నం రాజేందర్ రెడ్డి టిఆర్ఎస్ 13



బేగరి వీణ కాంగ్రెస్ 14 వెంకటరమణ స్వతంత్ర



అభ్యర్థి 15 సుస్మిత ప్రశాంత్ కాంగ్రెస్ 16 కొత్తపల్లి నాని బి ఆర్ ఎస్ 17 తలారి జ్యోతి కాంగ్రెస్ 18 ప్రీతి స్వతంత్ర అభ్యర్థి 19 గుర్రం ఝాన్సీ రమేష్ కాంగ్రెస్ 20 అమీర్ సుల్తానా కాంగ్రెస్ 21 తోపాజి వీణ హరీష్ కాంగ్రెస్ 22 శ్రీకాంత్ గౌడ్ కాంగ్రెస్ 23 కూన వనిత సంతోష్ కాంగ్రెస్ 24 సుల్తానా కాంగ్రెస్ 25 ఫయాజ్ సుల్తానా కాంగ్రెస్ 26 షఫీ కాంగ్రెస్ 27 నక్క నాగరాజ్ గౌడ్ టిఆర్ఎస్ 28 సంగీత మహేష్ కాంగ్రెస్ 29 శ్రీకాంత్ బి ఆర్ ఎస్ 30 మనిషా కాంగ్రెస్ 31 జగ్గరి సతీష్ రెడ్డి కాంగ్రెస్ 32 నాయి కోటి అశ్విన్ కాంగ్రెస్ 33 రవీందర్ కాంగ్రెస్ 34 అపర్ణ స్వతంత్ర అభ్యర్థి 35 కొడకంచి నరసమ్మ కాంగ్రెస్ 36 లాడే మనిషా బి ఆర్ఎస్ 37 జలంధర్ బి ఆర్ఎస్ 38 జఫ్యోద్దీన్ బి ఆర్ఎస్. అభ్యర్థులు గెలుపొందారు. సంగారెడ్డి మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది.



# కాంగ్రెస్ క్లీన్ స్వీప్

**ఐదు మున్సిపాలిటీలూ కైవసం**
**స్పష్టమైన ఆధిక్యం**
**కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు**
**ఖమ్మం జిల్లాలో ఖాతా తెరవని బిజెపి**

ఖమ్మం, ఫిబ్రవరి 13(మనం బ్యూరో) : ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసింది. అన్ని మున్సిపాలిటీలనూ కైవసం చేసుకుంది. ఐదు మున్సిపాలిటీల్లోనూ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. దీంతో కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. మొత్తం 117 వార్డులకు గాను ఒక వార్డును కాంగ్రెస్ ఏకగ్రీవం చేసుకుంది. 116 వార్డులకు ఎన్నికలు జరుగగా కాంగ్రెస్ 83, బిఆర్ఎస్ 23, సిపిఎం 3, సిపిఐ 4 వార్డుల్లో విజయం సాధించాయి. ఇండిపెండెంట్లు 6 వార్డులను గెలుచుకున్నారు. బిజెపి ఒక్క సీటునూ గెలుచుకోలేదు.

ఖమ్మం జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఏదులాపురంలో 32 వార్డులకు కాంగ్రెస్ 24, కాంగ్రెస్ 24, బిఆర్ఎస్ 2, సిపిఎం 2, సిపిఐ 4, ఇండిపెండెంట్ 1 వార్డును గెలుచుకున్నాయి.

వైరా మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు గాను కాంగ్రెస్ 12, బిఆర్ఎస్ 5, సిపిఎం 1, సిపిఐ 1, ఇండిపెండెంట్ 1 వార్డును గెలుచుకున్నాయి.

సత్తుపల్లి మున్సిపాలిటీలో మొత్తం 23 వార్డులకు కాంగ్రెస్ 17, బిఆర్ఎస్ 6 వార్డులను గెలుచుకున్నాయి.

కల్లూరు మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులకు గాను కాంగ్రెస్ 12, బిఆర్ఎస్ 7, ఇండిపెండెంట్ 1 వార్డును గెలుచుకున్నాయి.

మధిర మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ 18, బిఆర్ఎస్ 1, ఇండిపెండెంట్లు 3 వార్డులు గెలుచుకున్నాయి.

**కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు**

మున్సిపాలిటీల్లో స్పష్టమైన విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నాయి. అన్ని మున్సిపాలిటీల్లోనూ పార్టీ ఆధిక్యాన్ని ప్రదర్శించడంతో కాంగ్రెస్ కార్యకర్తలు స్వీట్లు పంచుకున్నారు. బాణాసంచా కాల్చారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## తుమ్మలను కలిసిన గుమ్మడి నరసయ్య



దమ్మపేట, ఫిబ్రవరి 13(మనం న్యూస్): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గండుగులపల్లిలోని మంత్రి తుమ్మల నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు ఆత్మీయంగా చర్చించుకున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాలతో పాటు పలు ప్రజా సమస్యలపై ఈ భేటీలో చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

నిరాడంబరతకు నిలువుటద్దంగా నిలిచే మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య,మంత్రి తుమ్మల నివాసానికి రావడం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది.ఈ కార్యక్రమంలో ఫోత్రు రంగా రావు, మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,దొడ్డ ప్రసాద్, మన్యం అప్పారావు, ఎర్ర వసంతరావు, కాసాని నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## సుజాతనగర్లో ఉత్కంఠభరితంగా ఓట్ల లెక్కింపు

- నాలుగు డివిజన్లలో విజేతలు ఖరారు



సుజాతనగర్ ఫిబ్రవరి 13 (మనం న్యూస్) : సుజాతనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉత్కంఠభరిత వాతావరణంలో ముగిసింది. ప్రారంభం నుంచి చివరి రౌండ్ వరకు ఆధిక్యాలు మారుతూ ఉత్కంఠ నెలకొనగా, తుదకు డివిజన్ వారీగా విజేతలు ఖరారయ్యారు. 20వ డివిజన్లో సిపిఐ అభ్యర్థి మూడు గణేష్ విజయకేతనం ఎగురవేశారు. 21వ డివిజన్లో సిపిఎం అభ్యర్థి శ్రావణి, 22వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి లింగం పుష్పవతి, 23వ డివిజన్లో కాంగ్రెస్ అభ్యర్థి బానోత్ అనిత విజయం సాధించారు. ఫలితాల ప్రకటనతో ఆయా డివిజన్లలో అభ్యర్థుల అనుచరులు సంబరాలు జరుపుకుని, శుభాకాంక్షలు తెలియజేశారు. పలుచోట్ల పటాకులు కాల్చి, మిఠాయిలు పంచుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు

# కొత్తగూడెంలో హంగ్

**ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం**

**కాంగ్రెస్‌కు 22 డివిజన్లు**
**సిపిఐకి 22 డివిజన్లు**
**బిఆర్ఎస్‌కు 8, స్వతంత్రులు ఆరుగురు**
**బిజెపికి 1, సిపిఎంకు 1 డివిజన్**



ఖమ్మం, ఫిబ్రవరి 13(మనం బ్యూరో): భద్రాద్రి జిల్లాలోని ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అత్యంత ప్రతిష్టాత్మకమైన కొత్తగూడెం కార్పొరేషన్లో హంగ్ ఏర్పడింది. ఏ పార్టీకి పూర్తి మెజార్టీ రాలేదు. కాంగ్రెస్, సిపిఐ పోటాపోటీ పడ్డాయి. ఇరు పార్టీలు తలో 22 డివిజన్లలో విజయం సాధించారు. 8 డివిజన్లలో బిఆర్ఎస్, 6 డివిజన్లలో ఇండిపెండెంట్లు విజయం సాధించారు. ఇప్పుడు మేయర్ పీఠం దక్కాలంటే బిఆర్ఎస్, ఇండిపెండెంట్లు కీలకం కానున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్లో కాంగ్రెస్ 22 డివిజన్లలో విజయం సాధించింది. తొలుత స్పష్టమైన మెజార్టీ వైపు దూసుకెళ్లిన కాంగ్రెస్ క్రమక్రమంగా ఢీలా పడింది. 22 డివిజన్లతోనే సరిపెట్టుకుంది. సిపిఐ కూడా 22 డివిజన్లతోనే సరిపెట్టుకుంది. బిజెపి పాల్వంచలో ఉన్న ఒక డివిజన్‌ను గెలుచుకుంది. కాంగ్రెస్‌తో జతకట్టిన సిపిఎం సుజాతనగర్ ప్రాంతంలోని 21వ డివిజన్‌ను గెలుచుకుంది. బిఆర్ఎస్ 8డివిజన్లలో విజయం సాధించింది. ఏ పార్టీకీ స్పష్టమైన మెజార్టీ రాకపోవడంతో హంగ్ ఏర్పడింది. మేయర్ పీఠం దక్కించుకోవడానికి ఎవరెవరు జత కడతారనే దానిపై చర్చోపచర్చలు జరుగుతున్నాయి. సిపిఐకి మద్దతు ఇస్తామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకటించినట్లు వార్తలు వచ్చాయి. సిపిఎం మాత్రం కాంగ్రెస్‌తోనే ఉండనుంది. 4వ డివిజన్లో బిజెపి అభ్యర్థి చెరుకు భాగ్యలక్ష్మీ తాము అధిష్టానం చెప్పినట్లుగా నడుచుకుంటామని ప్రకటించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కూడా తాము న్యూట్రల్‌గానే ఉంటామని, ఎవరికీ మద్దతు ఇవ్వబోమని 'మనం'తో పేర్కొన్నారు.

**ఇల్లందు, అశ్వారావుపేట కాంగ్రెస్ కైవసం**

ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. రెండింటిలోనూ స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది. ఇల్లందులో మొత్తం 24 వార్డులకు గాను కాంగ్రెస్ 19, బిఆర్ఎస్ 3 వార్డులను గెలుచుకున్నాయి. 3 వార్డుల్లో ఇండిపెండెంట్లు విజయం సాధించారు. అశ్వారావుపేట మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డులకు గాను కాంగ్రెస్ 17, బిఆర్ఎస్ 2, బిజెపి 1 వార్డును గెలుచుకున్నాయి. రెండు వార్డుల్లో ఇండిపెండెంట్లు గెలుపొందారు.

## పాత పాల్వంచలో మరోసారి సత్తా చాటిన కొత్వాల

**మాజీ మంత్రి వనమాతో పోటీలో కొత్వాలకే విజయం**



పాల్వంచ, ఫిబ్రవరి 13(మనం న్యూస్): కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో పాత పాల్వంచలో కొత్వాల తన సత్తా నిరూపించారు. ఈ నెల 11 తేదీన జరిగిన ఎన్నికల్లో పాల్వంచ 46 వ డివిజన్ కొత్వాల సతీమణి విమలా దేవి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థినిగా పోటీ చేశారు. శుక్రవారం జరిగిన కౌంటింగ్ లో ఆమె తన సమీప ప్రత్యర్థి సిపిఐ అభ్యర్థిని మహ్మద్ జిలానీ బేగం పై 442 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. కాంగ్రెస్ అభ్యర్థిని విమలాదేవికి 1005 ఓట్లు రాగా.. సిపిఐ అభ్యర్థి మొహ్మద్ జిలానీ బేగంకి 563 ఓట్లు, బారాస అభ్యర్థిని పరిటాల శ్రీలతకి 367 ఓట్లు వచ్చి మూడవ స్థానంలో నిలిచారు. ఈ ఎన్నికల్లో కొత్వాల మేన మామ, మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, ఆయన కుమారులు వనమా రాఘవేంద్ర రావు, వనమా రామక్రిష్ణ కుటుంబసభ్యులు కొత్వాల కు వ్యతిరేకంగా బీ ఆర్ ఎస్ అభ్యర్థికి మద్దతుగా విశేషంగా ప్రచారం గావించినప్పటికీ.. కొత్వాల కే గెలిపు వరించింది.

**పాల్వంచలో కొత్వాల విమలాదేవి విజయోత్సవ ర్యాలీ**

46వ డివిజన్ నుండి విజయం సాధించిన కొత్వాల విమలాదేవి, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు లు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనుబోస్ కళాశాల కౌంటింగ్ కేంద్రం నుండి పాత పాల్వంచ వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, సన్నిహితులు, కొత్వాల అభిమానులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్



- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్‌ను సందర్శించిన కలెక్టర్

ఖమ్మం, ఫిబ్రవరి 13(మనం న్యూస్): జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ జోరు

- డీసీసీ కార్యాలయంలో సంబరాలు
- ముఖ్య అతిథులుగా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ఖమ్మం, ఫిబ్రవరి 13(మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ ప్రజలు కాంగ్రెస్ కే పట్టం కట్టారని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో నూతి సత్యనారాయణ గౌడ్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, టిపిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఆర్‌టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్క శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు రాపర్తి శరత్,మిక్కిలినేని మంజుల నరేంద్ర, జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి అనిల్ కుమార్,కిలారి వెంకటరమణ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజాపాలన గావిస్తూ అమలు చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా నాటకపోయాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయిందని కారు కూతలు కూస్తున్న ప్రతిపక్ష నేతలకు నాయకులకు ఈ ఎన్నిక ఒక చెంపపెట్టువంటిదని అన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్లగలిగామని అన్నారు. గ్రామాలే కాకుండా పట్టణాల్లోనూ కాంగ్రెస్ ఆదిపత్యమే నడుస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఇది గమనించి అభివృద్ధికి సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్,విప్లవ కుమార్, ముక్రం,వాసిం, ఫరీద్ ఖాద్రి, బచ్చలకూరి నాగరాజు, వీరయ్య గౌడ్, బొమ్మ ఉదయ్, కిరణ్, బెజ్జం గంగాధర్,ప్రతిభారెడ్డి,చంద్రిక, లక్ష్మీ, మంగ, సుగుణ భవాని,నీలవేణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సాహితి 10వ వార్షికోత్సవ వేడుకలు



ఖమ్మం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 13(మనం న్యూస్): ఖమ్మం బురహాన్‌పురంలోని సాహితి జూనియర్ కాలేజి 10వ వార్షికోత్సవం శుక్రవారం నాడు ఐఖ ఫంక్షన్ హాల్లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా ఖమ్మం డి.ఐ.ఇ.ఓ కె.రవిబాబు, రిటైర్డ్ కల్లూరు ప్రభుత్వ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ కుతుంబాక శ్రీనివాస రావు ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రిన్సిపాల్ కె.వెంకన్న స్వాగతోపన్యాసంతో విద్యాసంవత్సరం లో సాదించిన ప్రగతి నివేదికను సమర్పించారు. డిఐఇఓ కే.రవిబాబు మాట్లాడుతూ విద్యతో పాటు నైతిక విలువలు బోధించాలని, చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలలో కూడా ప్రావీణ్యం కల్పించి వారిని ఉత్తమములుగా తయారు చేయటానికి లెక్చరర్స్, యాజమాన్యం పాటుపడా లని సూచించారు. సాంకేతిక రంగంలో వస్తున్నా విప్లవ త్మాకమైన మార్పులకు అనుగుణంగా అదునా తన పద్ధతులను అవలంభించి విద్యాబుద్ధులు నేర్పాలని సూచించారు. విద్యార్థులు మత్తుపదారా లకు బానిస కావద్దని, మంచి భవిష్యత్‌ను ఆగం చేసుకోవద్దని, విద్యార్థులందరు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలనీ, చదువుతో పాటు తమలో దాగి ఉన్న ప్రతిభను చూపాలని, తల్లిదం డ్రులను మోసం చేయద్దు అని పేర్కొన్నారు. అనుకున్న లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని, మొబైల్ ఫోన్ అనే మహామరి నుండి బయటకు రావాలని, బండి నడిపేటప్పుడు జాగ్రతలు తీసుకోవాలని పేర్కొన్నారు. కష్టపడి ఇష్టంతో చదవాలని కోరారు. కుతుంబాక శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి విద్యార్థులు ఎంతోమంది కార్పొరేట్ విద్యలో సమిదులై వెళ్తున్నారని, విద్యార్థులని తీర్చిదిద్దే అధ్యాపకులను గౌరవించా లని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిధి చేతులమీదుగా మెమెంటో లను బహుకరించారు. కాలేజీలో సినియర్ లెక్చరర్ అయిన ప్రభాకర్‌ను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరి కరస్పాండెంట్ శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్ డైరెక్టర్ కొండె వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన బ్యాంక్ మిత్రలకు బహుమతులు

**తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రతాప్ రెడ్డి...**



దుగ్గొండి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): దుగ్గొండి ఖాతాదారులకు గ్రామాలలో ఎల్లవేలలా అందుబాటులో ఉంటూ బ్యాంక్ సేవలను చురుగ్గా అందించి ప్రతిభను కనబర్చిన ఐరిక్స్-టీజీబీ బ్యాంక్ మిత్రలు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ కె.ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, బహుమతులను అందుకున్నారు. శుక్రవారం హన్మకొండలోని వరంగల్ ఆర్ వో ఆఫీస్ కు టీజీబీ చైర్మన్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరం దుగ్గొండి మండలంలోని గిర్నిబావిలో గల టీజీబీ మందపల్లి శాఖ పరిధిలో బ్యాంక్ మిత్రలుగా సేవలందిస్తున్న మధిర మందపల్లి గ్రామానికి చెందిన రౌతు సౌందర్య, వెంకటాపురం గ్రామానికి చెందిన బొమ్మగాని మమత, చాపలబండ గ్రామానికి చెందిన కొనుకటి మమత ఎస్ బీఐ లైఫ్ నేను సైతంలో ప్రతిభను కనబర్చగా చైర్మన్ ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రాలను బహుమతులను వారు అందుకోవడం జరిగింది. అదేవిధంగా ఆయా జిల్లాలలోని ఆయా మండలాలకు చెందిన ఐరిక్స్-బ్యాంక్ మిత్రలు బ్యాంక్ సేవల పట్ల వారు ప్రతిభను కనబరుస్తూ ఎస్ బీఐ లైఫ్ నేను సైతం ప్రోగ్రాంలో రాణించగా చైర్మన్ పేరుపేరునా పిలుస్తూ ప్రశంస పత్రాలను ఆందిచడం జరిగింది.

ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ కె. ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బ్యాంక్ మిత్రలు గ్రామస్థాయి ఖాతాదారుల వద్ద నమ్మకంతో ఉంటూ వారి అమూల్యమైన సేవలను అందిస్తూ బ్యాంక్ కు మరింత మంచి పేరును తెచ్చి పెట్టాలన్నారు. ఆయా రకాల ఇన్సూరెన్స్, పాలసీలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తూ ఇన్సూరెన్స్ పాలసీలను చేయించే బాధ్యత బ్యాంక్ మిత్రులదే అన్నారు. గ్రామంలో ఉన్న పేదలను గుర్తించి వారి స్తోమతకు తగ్గ ఎస్ బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లను చేయించాలని, బ్యాంక్ లో ఖాతాలేని వారిని టీజీబీ బ్యాంక్ లో బ్యాంక్ ఖాతాలను చేయించాలని, కేవైసీలు చేయించాలని, పొదుపు పట్ల మరింత అవగాహన పెంపొందించి వారి అభివృద్ధికి తోడ్పడే బాధ్యత బ్యాంక్ మిత్రలందరికీ సూచించారు. అదేవిధంగా బ్యాంక్ మిత్రులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలను అందిస్తూ వారి సేవలకు అంతరాయం కలగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేసిన ఐరిక్స్ ఛానల్ మేనేజర్లయిన కొర్ర నర్సింహ, పసునూరి శోభన్ తోపాటు మిగతా ఐరిక్స్ ఛానల్ మేనేజర్లను టీజీబీ చైర్మన్ ఎంతగానో ప్రశంసించారు. కార్యక్రమంలో ఆర్ఎం చైతన్యకుమార్, ఎస్ బీఐ లైఫ్ సంతోష్ రెడ్డి, ప్రశంసాపత్రాలను అందుకున్న బ్యాంక్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి సేవలో ఉప్పల కుటుంబం



రంగారెడ్డి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): కలియుగ ప్రత్యక్ష దైవం పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధమైన తిరుమల తిరుపతి స్వామి వారిని తన 29 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా కుటుంబ సమేతంగా టి పీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త , కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ప్రధమ మహిళ ఉప్పల స్వప్న , కుమారుడు ఉప్పల సాయి కిరణ్ ,కోడలు శర్వారీ ,చిన్న కుమారుడు ఉప్పల సాయి తేజ , సతీష్ ,ఉదయ శ్రీ , సావిత్ కుమార్ తదితరులు దర్శించుకున్నారు.

# సరూర్ నగర్ శ్రీ త్రివేణి పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



రంగారెడ్డి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): సరూర్ నగర్ శ్రీ త్రివేణి పాఠశాలలో శుక్రవారం ఉత్సాహభరితమైన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్‌కు ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ జియోగ్రఫీ విభాగం సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. మహమ్మద్ అక్తర్ అలీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత, విద్యా ప్రగతి పెంపొందుతుందన్నారు. విద్యార్థులు తమ అభ్యాసంపై బాధ్యత తీసుకునేలా ప్రోత్సహించే ఈ కార్యక్రమాన్ని ఆయన ప్రశంసించారు.విద్యార్థులు సృజనాత్మక నమూనాలు, ప్రాజెక్టులు ప్రత్యక్ష ప్రదర్శనల ద్వారా తమ అభ్యాస ప్రయాణాన్ని, విద్యా పురోగతిని తల్లిదండ్రులకు స్పష్టంగా వివరించారు. ఈ సమావేశానికి పాఠశాల చైర్మన్ కే. గోవర్ధన్ రెడ్డి, కరస్పాండెంట్ సునీల్ కుమార్ లు అధ్యక్షతన వహించారు. ఈ కార్యక్రమంలో టీచర్ కౌన్సిల్ అంజుమ్ ఫిర్దౌస్, ప్రిన్సిపాల్ యోగేశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డ్యూటీ ఫ్రీ మద్యం బాటిల్లు తరలిస్తున్న 15 మంది అరెస్ట్



రంగారెడ్డి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): ఇతర రాష్ట్రాల నుంచి డ్యూటీ ఫ్రీ మద్యాన్ని తరలిస్తున్న 15 మంది నిందితులను ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుంచి 99 మద్యం బాటిల్లు, మూడు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన మీర్ పేట ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మీర్ పేట ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎన్.శ్రీనివాసరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గోవా, ఢిల్లీ ఇతర రాష్ట్రాల నుంచి తెలంగాణ రాష్ట్రానికి డ్యూటీ ఫ్రీ మద్యం బాటిలను తరలిస్తున్న నాలుగు కేసుల్లో ఉన్న 92 మద్యం బాటిలను రాష్ట్ర టాస్క్ ఫోర్స్ బృందంతో ఎక్సైజ్ పోలీసులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. డ్యూటీ ఫ్రీ మధ్యాన్ని తరలిస్తున్న మూడు వాహనాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు 15 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. మద్యాన్ని ప్రైవేటు టాక్సీ వాహనాలలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

# ఆర్టీసీ సూపర్‌వైజర్ ట్రైనీ పరీక్ష మోడల్ పేపర్ విడుదల

## టీఎస్ఎల్‌పీఆర్‌బీ చైర్మన్ వి.వి శ్రీనివాసరావు



హైదరాబాద్, ఫిబ్రవరి 13(మనం, ప్రత్యేక ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఖాళీగా ఉన్న ట్రాఫిక్ సూపర్‌వైజర్ ట్రైనీ, మెకానికల్ సూపర్‌వైజర్ ట్రైనీ పోస్టుల భర్తీకి సంబంధించి అభ్యర్థులకు టీఎస్ఎల్‌పీఆర్‌బీ శుభవార్త చెప్పింది. ఈ మేరకు టి ఎస్ ఎల్ పి ఆర్ బి చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పరీక్షా విధానంపై అవగాహన పెంచుకునేందుకు వీలుగా, గతంలో నిర్వహించిన రాత పరీక్షలకు సంబంధించిన పాత ప్రశ్నపత్రాలను మండలి అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. మార్చి 29వ తేదీన (ఆదివారం) రెండు విడతల్లో ఈ రాత పరీక్షలు జరగనున్న నేపథ్యంలో, అభ్యర్థుల సౌకర్యార్థం పాత ప్రశ్నపత్రాలను పీడీఎఫ్ రూపంలో వెబ్‌సైట్‌లో ఉంచామన్నారు. ఈ ఏడాది జనవరి 21న విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు నిర్వహిస్తామని, అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని సన్నద్ధం కావాలని చైర్మన్ సూచించారు. ఆసక్తి గల అభ్యర్థులు మండలి అధికారిక వెబ్‌సైట్ సందర్శించి వీటిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.పరీక్షలు మార్చి 29న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్‌లో నిర్వహించనున్నామని చైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఆ ప్రకటనలో తెలియజేశారు.



## వ్యాఘ్ర వాహనంపై సోమస్కందమూర్తి

తిరుపతి, ఫిబ్రవరి 13 మనం న్యూస్ : తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం ఉదయం శ్రీ సోమస్కంధమూర్తి వ్యాఘ్ర వాహనంపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తి వ్యాఘ్రం వంటిది. భక్తితో ఏ జీవుడి హృదయం శివునికి వేదికవుతుందో ఆ జీవుడి క్రూరపాపకర్మలు, మదమోహ, మాత్సర్యాదులు సంహరించబడతాయి. వాహనసేవలో ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో గా భక్తులు పాల్గొన్నారు.

# దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఇస్తా

- మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద



రంగారెడ్డి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్): ఆధ్యాత్మికత ద్వారానే ప్రశాంత వాతావరణ నెలకొంటుందని, దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందిస్తానని మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద పేర్కొన్నారు. ఆర్కేపురం డివిజన్ వాసవికాలనీలోని అష్టలక్ష్మి దేవాలయంలో మూడు దశాబ్దాలు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవలు, నిర్వహణ ప్రమాణాలు, పారదర్శకతకు గుర్తింపునిస్తూ అష్టలక్ష్మి దేవాలయానికి హెచ్ వైఎం ఇంటర్నేషనల్ సంస్థ ద్వారా ఐఎస్ఓ 9001:2015 సర్టిఫికేట్ ప్రధాన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. హెచ్ వై ఎం ఇంటర్నేషనల్ సంస్థ ఎండి శివయ్య నేతృత్వంలో చైర్ పర్సన్ నేరెళ్ల శారద చేతుల మీదుగా దేవాలయం ఫౌండర్ చైర్మన్ గౌరిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, చైర్మన్ సోమ సురేష్ కుమార్ లకు సర్టిఫికెట్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేవాలయం నిర్వాహకులు పురోహితులు క్రమశిక్షణతో దేవాలయాన్ని అభివృద్ధి చేసి భక్తులకు కావలసిన మౌలిక వసతులను కల్పించడం పట్ల అభినందనలు తెలియజేశారు. అష్టలక్ష్మి అమ్మవారికి సేవ చేసుకునే భాగ్యాన్ని తనకు కూడా కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ దేవాలయం అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ పేరును అష్టలక్ష్మి దేవాలయం పేరుగా మార్చడానికి ప్రతిపాదనలు పంపించామని త్వరలోనే పేరు మార్పిడి జరుగుతుందన్నారు. దేవాలయానికి విశిష్టమైన గుర్తింపు ఇవ్వడం మూడు దశాబ్దాలుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు, ఆధ్యాత్మిక సేవలు, నిర్వహణ ప్రమాణాలు, పారదర్శకతకు చిహ్నం అన్నారు. దేవాలయ అభివృద్ధికి తోడ్పడిన మహారాజ పోషకులు, దాతలు, కమిటీ సభ్యులు, భక్తుల సమిష్టి కృషికి లభించిన ఫలితమని అన్నారు. ఈ సందర్భంగా శారద దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నిర్వాహకులు ఆమెను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కోశాధికారి ఐత అంజయ్యగుప్తా, కార్యదర్శి గంప జగన్, కార్యదర్శి దాసేపల్లి శ్రీనివాస్, చిలక మధుర ఉపేందర్ రెడ్డి, తమ్మన శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల బీజేపీలో మున్సిపల్ టికెట్ దక్కలేదు కానీ ప్రజల తీర్పు దక్కింది..!




జగిత్యాల ఫిబ్రవరి 13(మనం న్యూస్): జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ సమీకరణాలు తారుమారయ్యేలా సంచలన ఫలితాలు వెలువడ్డాయి. 22వ వార్డులో బీజేపీ టికెట్ ఆశించిన అరవ లక్ష్మి (బిట్టు) టికెట్ రాకపోవడంతో రెబల్గా బరిలోకి దిగారు.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ఆమె ఘన విజయం సాధించడం స్థానిక రాజకీయాల్లో హాట్ టాపిక్గా మారింది. 26వ వార్డులో బీజేపీ సిట్టింగ్ కౌన్సిలర్ పులి రమ (శ్రీధర్) చివరి నిమిషంలో బీజేపీ టికెట్ దక్కక తీవ్ర నిరాశకు గురయ్యారు. ఈ ఇద్దరికీ టికెట్ ఆశలు ఉండగానే చివరి క్షణాల్లో బీజేపీ టికెట్ను వేరే వారికి కేటాయించడంతో బాధతో కన్నీరు పెట్టుకున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి.

తల్లులకు టికెట్ నిరాకరణతో ఆవేదన చెందిన కొడుకులు కన్నీళ్లు పెట్టుకున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారి స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగిన ఈ ఇద్దరూ ప్రజల మద్దతుతో ఘనవిజయం సాధించడం ఇప్పుడు జగిత్యాల రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ టికెట్ కంటే ప్రజల విశ్వాసమే పెద్దదని ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా పనులు త్వరగా పూర్తి చేయాలి



- సీనియర్ నాయకులు శరత్ చంద్ర.

రంగారెడ్డి ఫిబ్రవరి 13(మనం న్యూస్): చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలని మూసి రివర్ పక్కన గల శివాలయం వద్ద కాలినడక బాట పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొగ్గరపు శరత్ చంద్ర పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేసి భక్తులకు సౌకర్యం కలవకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, ప్రభు, శ్రీకాంత్, టింకు, వెంకటాచారి, రాజేందర్, ప్రకాష్, బంటి, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# అలా అన్నవాళ్లంతా వచ్చారు? పోయారు?

'రేవంత్ రెడ్డి నేనే రాజు' వ్యాఖ్యలపై కేటీఆర్ కౌంటర్

ఆయనతో పోల్చుకుంటే మీరేంతా?

తెలంగాణ సాధించిన కేసీఆర్‌నే కామారెడ్డిలో ప్రజలు ఓడించిండ్రు?

అలా అనుకున్న వారు ఎందరో గాలికి కొట్టుకుపోయిండ్రు? : కేటీఆర్




హైదరాబాద్, మనం ప్రతినిధి : తెలంగాణకు 'నేనే రాజు.. నేనే మంత్రి' అన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ... 'నేనే రాజు నేనే మంత్రి' అనుకునే పిచ్చి తుగ్లక్‌లు చాలామంది ఉంటారని, చరిత్రలో కూడా ఒక తుగ్లక్ ఉండేవాడని ఎద్దేవా చేశారు.

అలా అనుకున్నవారు ఎందరో గాలికి కొట్టుకుపోయారని హితవు పలికారు. ఎవ్వరూ కూడా ప్రజల చైతన్యాన్ని తక్కువగా అంచనా వేయవద్దని అన్నారు. ఈ దేశంలో ఇందిరాగాంధీ, ఎన్‌టీఆర్ వంటి నాయకులు సైతం ఓడిపోయారని గుర్తు చేశారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ వంటి మహనేతని సైతం కామారెడ్డిలో దురదృష్టవశాత్తూ ప్రజలు ఓడించారని అన్నారు. అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3వ స్థానానికి వచ్చారని, ఆయన గుర్తు చేశారు. ఇలా నేనే రాజు నేనే మంత్రి అని రేవంత్ రెడ్డిలా విర్రవీగిన వాళ్లు వచ్చారు, పోయారని... కానీ, దేశం, ప్రజల చైతన్యం అలాగే ఉందని అన్నారు.

ఇదిలాఉంటే, బీఆర్ఎస్‌లో గెలిచి, పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో తాము పూర్తి స్పష్టతతో ఉన్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. త(మ)న ప్రభుత్వంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అంత విశ్వాసం ఉంటే పార్టీ మారిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి, తిరిగి ఉప ఎన్నికలకు రావాలని ఆయన సవాల్ చేశారు. పదిచోట్ల ఉప ఎన్నికలు వస్తే? ఎవరూ ఎంటి అనేది ప్రజలు అప్పుడు తేల్చుతారని ఆయన పేర్కొన్నారు.

# బుట్టెంగారి మాధవరెడ్డి ఘోర ఓటమి

- మూడుచింతలపల్లి పరిధిలోని కేశవాపూర్ నుంచి బీఆర్ఎస్ తరపున పోటీ
- 50 ఓట్ల తేడాతో ఓడిపోయిన మాధవరెడ్డి

హైదరాబాద్, మనం ప్రతినిధి : బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకి బుట్టెంగారి మాధవరెడ్డిని తన సొంత గ్రామంలో అక్కడి ప్రజలు మట్టి కరిపించారు. బీఆర్ఎస్ టికెట్‌పై పోటి చేసిన ఆయనకు అటు పార్టీతో పాటు ఓటర్లు సైతం మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు షాకిచ్చారు. గతంలో బీసీలకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కేసు వేసిన 'రెడ్డి జాగృతి' అధ్యక్షుడు బుట్టెంగారి మాధవరెడ్డికి మూడుచింతలపల్లి మున్సిపాలిటీ ఎన్నికలు ఓ గుణపాఠంగా మారయని ఇక్కడి ప్రజలు చెప్తున్నారు. గతంలో బీఆర్ఎస్వీ నేతగా, జాగృతిలో సైతం కీలకంగా పనిచేసిన మాధవరెడ్డి, తన స్వంత గ్రామమైన కేశవాపూర్ 10వ వార్డు నుంచి బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసిన ఆయన తన సమీప అభ్యర్థి చేతిలో 50 ఓట్ల తేడాతో ఆయన ఓడిపోయారు. బుట్టెంగారి మాధవరెడ్డిని గెలిపించాలని కోరుతూ మాజీ మంత్రి మల్లారెడ్డితో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, పార్టీలకు అతీతంగా ఇతర పార్టీల నేతలు భారీ ఎత్తున మద్దతూ ఇచ్చారు. మనవాడు గెలివాలి అంటూ కూడా ప్రచారం చేశారని, అయినప్పటికి ఓడారని, ఇది మేము ముందే ఊహించామని కొందరు స్థానిక నేతలు చెప్తుండటం విశేషం.

# ఈ తీర్పు కాంగ్రెస్ ప్రజావ్యతిరేకతకు నిదర్శనం

- బీఆర్ఎస్ గెలుపును అడ్డుకోలేకపోయిన కాంగ్రెస్ : హరీశ్ రావు

హైదరాబాద్, మనం ప్రతినిధి : ముఖ్యమంత్రి నుంచి మొదలు, మంత్రులు సహా యావత్ ప్రభుత్వ యంత్రాంగం ఒక్కటై కొట్లాడినా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపును అడ్డుకోలేకపోయారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. అధికార దుర్వినియోగం, డబ్బు రాజకీయాలు, బెదిరింపులు అన్నింటినీ తట్టుకుని గెలిచిన బీఆర్ఎస్ అభ్యర్థుల విజయం కాంగ్రెస్ అప్రజాస్వామిక పాలనకు చెంపపెట్టు అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..దాదాపు 700 పైగా వార్డుల్లో బీఆర్ఎస్ గెలుపు సాధించడం యాదృచ్ఛికం కాదన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వంపై రోజురోజుకూ పెరుగుతున్న ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శనం అని పేర్కొన్నారు. పల్లె, పట్టణం తేడా లేకుండా రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి మందగించింది. ఎన్నికల హామీలు గాలిలో కలిసిపోయాయి. సంక్షేమ పథకాలు అటకెక్కాయి. అందువల్లనే పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటు అనే కొరడాతో ప్రజలు బుద్ధి చెప్పారు. కాంగ్రెస్ను గద్దె దించే శక్తి ఒక్క బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని, భవిష్యత్తులో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని మొన్న పంచాయితీ ఫలితాలు, తాజా మున్సిపల్ ఫలితాలు కుండబద్దలు కొట్టి చెప్పాయన్నారు. అధికార పక్షం దౌర్జన్యాలను ఎదుర్కొని, ప్రతిపక్షంలో ఉంటూ సాధించిన ఈ ఫలితాలు బీఆర్ఎస్ పార్టీకి కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయి. పాలన గాలికి వదిలి.. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేయకుండా కాలం గడుపుతున్న రేవంత్ సర్కారు భరతం పడుతూనే ఉంటం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ఫైఫల్యాలను ఎండగడుతూనే ఉంటం. ప్రజల ఆశీస్సులతో తెలంగాణలో గులాబీ జెండా ఎగురేసేందుకు నిర్విరామ పోరాటం చేస్తూనే ఉంటామన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు, దౌర్జన్యాలకు ఎదురొడ్డి కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా గెలిచి సత్తా చాటిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సైనికులందరికి హృదయపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు..

# 30 శాతానికి పైగా స్థానాలు గెలుచుకున్నాం

- కొత్తగూడెంలో సీపీఐ పార్టీకి బీఆర్ఎస్ ఓపెన్ ఆఫర్
- తెలంగాణలో మే(తా)మే ప్రత్యామ్నాయం..
- మరోసారి స్పష్టంగా ప్రజలు తీర్పు : కేటీఆర్



హైదరాబాద్, మనం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మంచి ఫలితాలను సాధించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గత ఏడాది చివరలో జరిగిన పంచాయతీ, ఇప్పుడు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు రాబట్టామని అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో 4 వేలకు పైగా స్థానాలు గెలుచుకున్నామని, ఇప్పుడు 2,500 మున్సిపల్ వార్డుల్లో 750 వరకు గెలుచుకుంటున్నామని అన్నారు. మొత్తంగా 30 శాతానికి పైగా సీట్లు గెలిచామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార బలాన్ని ఉపయోగించి కొన్ని స్థానాలను దక్కించుకుందని ఆరోపించారు. గద్వాలలో ఒక వార్డులో నాలుగుసార్లు రీకౌంటింగ్ చేయించి కాంగ్రెస్ పార్టీ ఒక్క ఓటుతో గెలిచినట్లు ప్రకటించారని... గద్వాల, చౌటుప్పల్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని గెలిచారని ఆరోపించారు. కొన్నిచోట్ల తమ కౌన్సిలర్లను ఎత్తుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడానికి కాంగ్రెస్ అనేక తంతాలు పడుతోందని అన్నారు. 116 మున్సిపాలిటీల్లో తాము సొంతంగా 15 నుంచి 16 గెలుచుకున్నామని కేటీఆర్ వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఈ ఎన్నికల కోసం వీరోచిత పోరాటం చేశారని ప్రశంసించారు. ప్రజలు కూడా ధైర్యంగా బయటకు వచ్చి ఓటేశారని, కానీ కాంగ్రెస్ పార్టీ మోసంతో ఎక్కువ స్థానాలు గెలుచుకుంటోందని అన్నారు.

### సీపీఐ పార్టీకి కేటీఆర్ ఓపెన్ ఆఫర్..

కొత్తగూడెం కార్పొరేషన్లో 60 స్థానాలకు గాను సీపీఐ 29 సీట్లు గెలుచుకుందని, తాము 8 నుంచి 10 చోట్ల గెలిచామని కేటీఆర్ అన్నారు. సింగరేణిలో జరుగుతున్న అక్రమాలకు వ్యతిరేకంగా పోరాటం చేసేందుకు కొత్తగూడెంలో తాము బేషరతుగా సీపీఐకి మద్దతిస్తామని ఆయన ప్రకటించారు. ఈ మేరకు ఎమ్మెల్యే సాంబశివరావుతో మాట్లాడినట్లు చెప్పారు. సింగరేణిలో రూ.6 వేల కోట్ల బొగ్గు కుంభకోణం జరిగిందని, దీనిని అడ్డుకునేందుకు మీతో కలిసి వస్తామని సీపీఐకి ఓపెన్ ఆఫర్ ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ కలిసి సింగరేణికి అన్యాయం చేస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ దోపిడీ చేస్తుంటే బీజేపీ ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు.

### మేమే ప్రత్యామ్నాయం..

తెలంగాణలో బీఆర్ఎస్ మాత్రమే ప్రత్యామ్నాయమని ప్రజలు నిన్న పంచాయతీ, నేడు మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో స్పష్టం చేశారని కేటీఆర్ అన్నారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ మాత్రమే సమస్యలపై పోరాడుతుందని ప్రజలు తేల్చి చెప్పారని అన్నారు. కలిసొచ్చే లౌకికవాద పార్టీలను కలుపుకును ముందుకు సాగుతామని ఆయన అన్నారు. ఇదే ఉత్సాహంతో జీహెచ్ఎంసీ, జిల్లా పరిషత్ ఎన్నికల్లో పోటీ చేస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మంచి భవిష్యత్తు ఉందనడానికి ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు. ఓడిపోయిన వారు నిరాశపడవద్దని ఆయన సూచించారు. అధికార పార్టీ అంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో 80 నుంచి 90 సీట్లు గెలుచుకోవాలని అన్నారు. బీఆర్ఎస్ 15, హంగ్ 30 మున్సిపాలిటీలు పోను కాంగ్రెస్ ఎన్ని గెలుచుకుందో ఆలోచించాలని అన్నారు.



# మాకు రాజకీయాల్లో కాదు.. దోపిడీల్లోనూ అనుభవం లేదు

## టీవీకే పార్టీ అధినేత విజయ్

సేలం, ఫిబ్రవరి 13 : ఎన్నికల ప్రకటనకు ముందే తమిళనాడు రాజకీయాలు రసవత్తరంగా మారాయి. టీవీకే పార్టీకి రాజకీయాల్లో అనుభవం లేదంటూ ప్రత్యర్థుల నుంచి వస్తున్న విమర్శలపై నటుడు, ఆ పార్టీ అధినేత విజయ్ గట్టి కౌంటర్ ఇచ్చారు. తమకు దోపిడీల్లోనూ అనుభవం లేదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా అధికార డీఎంకేపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

సేలంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో విజయ్ మాట్లాడారు. 'నా ఓటు.. నా హక్కు. ఎవరూ దాన్ని కొనలేరు' అంటూ ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 'ఎన్నికల సమయంలో అనేక మంది వచ్చి మీకు వేల రూపాయలు ఇస్తారు. అది మీ డబ్బే.. దాన్ని తీసుకోండి. సొమ్ము తీసుకున్న తర్వాత.. గట్టిగా విజిల్ వేయండి' అని విజయ్ తన పార్టీ గుర్తును ప్రస్తావించారు. ఈ పోరాటం డీఎంకే, టీవీకే మధ్య ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

హామీలపై ప్రభుత్వం ప్రజలకు అసత్యాలు చెబుతూనే ఉందని విమర్శించారు. రాష్ట్రంలోని మహిళలకు భద్రత ఉందంటూ సీఎం గొప్పలు చెబుతున్నారు.. మరి వారిపై నేరాలు ఎందుకు పెరుగుతున్నాయని ప్రశ్నించారు.

ఈ సందర్భంగా తాను ఏ పార్టీని దెబ్బతీయాలనే ఉద్దేశంతో రాజకీయాల్లోకి రాలేదని, రాష్ట్ర ప్రజల కోసం మాత్రమే వచ్చానని టీవీకే అధినేత స్పష్టం చేశారు. రాజకీయాల్లో అనుభవం గురించి వచ్చిన విమర్శలపై మాట్లాడుతూ.. 'నా రాజకీయ అనుభవంపై అనేక మంది ప్రశ్నిస్తున్నారు. నన్ను ప్రశ్నించేవారికి మోసం చేయడంలోనే అనుభవం ఉంది. మాకు అందులో అనుభవం లేదు' అని కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌తో పొత్తు పనిచేయదంటూ ముఖ్యమంత్రి స్టాలిన్ గతంలో చేసిన వ్యాఖ్యలను విజయ్ ప్రస్తావించారు.

**ర్యాలీలో.. గుండెపోటుతో వ్యక్తి మతి**

టీవీకే పార్టీ అధ్యక్షుడు విజయ్ ప్రచార సభలో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. తమిళనాడులోని సేలంలో జరిగిన ఎన్నికల ర్యాలీకి పెద్ద ఎత్తున అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. విజయ్ మాట్లాడుతుండగా.. ఓ వ్యక్తి స్ప ృహ కోల్పోయాడు. వెంటనే ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.

అతడు గుండెపోటుతో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడిని మహారాష్ట్రకు చెందిన సూరజ్ (37)గా గుర్తించారు. ఉపాధి నిమిత్తం అతడు కొన్నేళ్ల క్రితం కుటుంబంతో సహా సేలానికి వచ్చాడు. కొంత కాలంగా అతడు గుండె సంబంధిత సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబసభ్యులు వెల్లడించారు.

మరోవైపు కరూర్ తొక్కిసలాట వంటి పరిస్థితులు తలెత్తకుండా విజయ్ ర్యాలీల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. 5 వేల మందికి మాత్రమే పరిమితి ఉంటే.. దాదాపు 7వేల మందిని తరలించారని చెప్పారు. ఆ వ్యక్తి మృతికి గల కారణం తెలిసిన వెంటనే ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామన్నారు.

# చైనా సైనిక అధికారులే లక్ష్యంగా సీఐఏ వల

వాషింగ్టన్, ఫిబ్రవరి 13: చైనాలో జిన్‌పింగ్ ప్రభుత్వం సైన్యంలో చేపడుతోన్న ప్రక్షాళనను అమెరికా అవకాశంగా మార్చుకోవాలని చూస్తోంది. అవినీతికి పాల్పడేవారిపై చైనా కఠిన చర్యలు తీసుకుంటోంది. అంతేగాకుండా రాజకీయ విధేయత చూపకుండా.. వ్యతిరేకంగా గళం విప్పుతున్నవారిని అణచి వేసే చర్యలు చేపడుతున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో చైనా అధికారులే లక్ష్యంగా అమెరికా నిఘా సంస్థ సీఐఏ వల విసురుతోంది. మాండరిన్ భాషలో ఒక రిక్రూట్‌మెంట్ వీడియోను విడుదల చేసింది. అంతర్జాతీయ మీడియా కథనాల ప్రకారం.. ఆ వీడియోలో ఒక వర్చువల్ చైనా అధికారి మాట్లాడుతున్నట్టుగా ఉంది. అతడు దేశంలోని పరిస్థితుల పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తంచేశాడు. ''మన నాయకులు వారి ప్రయోజనాలను కాపాడుకోవడంపైనే దృష్టిపెడతారు. విలువలకు కట్టుబడి ఉండటానికి, నా కుటుంబానికి మెరుగైన జీవితం కోసం సీఐఏను సంప్రదించాను'' అని పేర్కొన్నాడు. ఆ నిఘా సంస్థ డైరెక్టర్ మాట్లాడుతూ.. చైనా అధికారులు, పౌరులకు మెరుగైన భవిష్యత్ కోసం అవకాశాలు అందిస్తూనే ఉంటామని పేర్కొన్నారు. చైనాలో గూఢచారులను నియమించుకునేందుకు అమెరికా ఈ ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది.

ఇటీవల చైనాలో అత్యంత శక్తిమంతమైన సైనికాధికారి పదవి కోల్పోయారు. అవినీతితో పాటు కీలకమైన అణ్వాయుధాల రహస్యాలను అగ్రరాజ్యానికి లీక్ చేశారన్న ఆరోపణలు రావడంతో ఆయనపై దర్యాప్తు జరుగుతోంది. మరో జనరల్ లియు జెన్‌లీని కూడా ప్రభుత్వం తొలగించింది. కొన్నేళ్లుగా చైనా జనరళ్లు ఏదో ఒక వివాదంలో చిక్కుకొని పదవులు కోల్పోతున్నారు. అంతకుముందు మావో జెడాంగ్ హయాంలో ఇలాంటి ప్రక్షాళనలు చోటుచేసుకున్నాయి. కాగా.. ఈ వీడియోపై చైనా తీవ్రంగా స్పందించే అవకాశాలున్నాయి.



## ఇరాన్ దిశగా అమెరికా యుద్ధ నౌకలు



వాషింగ్టన్, ఫిబ్రవరి 13 : అమెరికా-ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతోన్న నేపథ్యంలో ఆ దేశంపై చర్యలకు అమెరికా సిద్ధమవుతోంది. ఇందులోభాగంగా ఇప్పటికే భారీస్థాయిలో అమెరికా సైన్యం ఇరాన్‌ను చుట్టుముట్టింది. తాజాగా అమెరికా విమాన వాహక నౌక యూఎస్ఎస్ జెరాల్ ఆర్ ఫోర్డ్ కరేబియన్ సముద్రం నుంచి ఇరాన్ వైపు కదిలినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. మే ప్రారంభం వరకు ఈ నౌక అక్కడే ఉండనున్నట్లు న్యూయార్క్ టైమ్స్ నివేదించింది. తాజాగా జెరాల్ ఆర్ ఫోర్డ్‌తోపాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రూయాన్స్ డెస్ట్రాయర్లు, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీలను ఇరాన్ వైపు తరలిస్తుండడంతో అమెరికా ఏ క్షణాన దాడి చేస్తుందోనన్న భయాందోళనలు నెలకొన్నాయి. ఇటీవల అమెరికా వెనెజువెలాపై దాడి చేసి, మదురోను బంధించిన సమయంలోనూ యూఎస్ఎస్ జెరాల్ ఆర్ ఫోర్డ్ విమాన వాహక నౌక నుంచే యుద్ధ విమానాలు దాడిలో పాల్గొన్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఒమన్ వేదికగా ఇరాన్, అమెరికా మధ్య పరోక్ష చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ ఈ చర్చలు విఫలమైతే దాడులకు దిగుతామని అగ్రరాజ్యం సంకేతాలిచ్చింది. ఈ నేపథ్యంలో యూఎస్ విమాన వాహక నౌక ఇరాన్ దిశగా కదలుతుండడం పశ్చిమాసియాలో ఆందోళనలు లేవనెత్తుతోంది.

# నెహ్రూ 'పంచశీల ఒప్పందం' అందుకేనేమో...

## చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్



డెహ్రాడూన్, ఫిబ్రవరి 13: స్వాతంత్ర్యం తర్వాత భారత్-చైనా సంబంధాల గురించి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహన్ కీలక వ్యాఖ్యలు చేశారు. సరిహద్దుల్లో శాంతి, స్థిరత్వం కోసమే అప్పటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 1954లో పంచశీల ఒప్పందం చేసుకొని ఉంటారన్నారు. డెహ్రాడూన్‌లో ఓ కార్యక్రమంలో పాల్గొన్న అనిల్ చౌహాన్ భారత్-చైనా చారిత్రక సంబంధాలపై ప్రసంగించారు. ఆ ఒప్పందంలో భాగంగానే టిబెట్‌ను చైనాలో భాగమని భారత్ గుర్తించిందన్నారు.''బ్రిటిషర్లు వెళ్లిపోయిన తర్వాత.. సరిహద్దు ప్రాంతాలను నిర్ణయించుకునే అవకాశం భారత్కు వచ్చింది. తూర్పున మెక్‌మోహన్ రేఖ, లద్దాఖ్‌లోని ప్రాంతాల గురించి నెహ్రూకు అవగాహన ఉండి ఉండొచ్చు. కానీ, దీని (టిబెట్ సరిహద్దు ప్రాంతంలో)పై కాదు. అందుకే ఆయన చైనాతో పంచశీల ఒప్పందంపై ముందుకెళ్లారని భావిస్తున్నా.ఇదే చైనీయుల విషయానికొస్తే.. టిబెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని వారు సరిహద్దుల నుంచి లాసా (టిబెట్లోని నగరం), షిన్జియాంగ్‌లకు వెళ్లిపోయారు. ఈ ప్రత్యేక ప్రాంతం రెండు దేశాలకు ఎంతో ముఖ్యమైనదిగా మారింది. అందుకే చైనీయులు ఇక్కడ స్థిరత్వాన్ని కోరుకున్నారు. ఆ సమయంలో భారత్ కూడా చైనాతో మంచి సంబంధాలు కొనసాగించాలని భావించింది. ఈ క్రమంలోనే 1954లో టిబెట్‌ను చైనాలో భాగంగా గుర్తించింది. పంచశీల ఒప్పందంపై ఇరు దేశాలు సంతకాలు చేశాయి'' అని సీడీఎస్ చౌహాన్ వివరించారు.

పొరుగు దేశాలు ఒకరి అంతర్గత వ్యవహారాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదని, శాంతియుతంగా ముందుకు సాగాలనే ఉద్దేశంతో భారత్-చైనాల మధ్య 1954లో పంచశీల ఒప్పందం (ఐదు సూత్రాలు) జరిగింది. నాటి భారత ప్రధాని నెహ్రూ, చైనా ప్రధాని చౌ ఎన్‌లైలు సంతకాలు చేశారు. అయితే, చైనా వైఖరి చూస్తుంటే ఈ ఒప్పందం కేవలం వాణిజ్యం కోసమేనని అర్థమవుతోందని.. సరిహద్దు అంశంలో ఇది ఏమాత్రం ప్రతిబింబించలేదని సీడీఎస్ అభిప్రాయపడ్డారు. ఇప్పటికీ.. వాస్తవాధీన రేఖ సున్నిత ప్రాంతంగా ఉన్న విషయాన్ని గుర్తుచేశారు.

## అమెరికా విడుదల చేసిన మ్యాప్‌పై పాక్ గగ్గోలు..



ఇస్లామాబాద్, ఫిబ్రవరి 13: భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది. చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగించేలా చేశారు.

కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగించాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు. మ్యాప్ షేర్ చేయగానే తాము వెంటనే అగ్రరాజ్య అధికారులను సంప్రదించామని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి వెల్లడించడమే ఇందుకు నిదర్శనం. కాగా.. కశ్మీర్ విషయంలో భారత్ తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. ఎప్పటికీ కశ్మీర్ భారత భూభాగమేనని తేల్చిచెప్పింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజనాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు.

# ఎన్నికలకు ముందు.. మహిళల ఖాతాల్లో రూ.5వేలు

చెన్నై , ఫిబ్రవరి 13: తమిళనాడు శాసనసభకు ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరగనున్నట్లు ప్రచారం జరుగుతోన్న నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మహిళలకు గుడ్ న్యూస్ చెప్పారు. కలైంగర్ పథకం కింద ఒక్కొక్కరికి రూ.5,000 చొప్పున రాష్ట్రంలోని 1.3 కోట్ల మంది మహిళల ఖాతాల్లో డబ్బు జమ చేసినట్లు ప్రకటించారు. ఈ మొత్తంలో రూ.2,000 సమ్మర్ స్పెషల్ అని పేర్కొన్నారు. ప్రతినెలా మహిళలకు అందించే రూ.1000 ఆర్థిక సహాయాన్ని ముందుగానే అందించినట్లు తెలిపారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలలో స్త్రీలకు ఇవ్వాల్సిన రూ.3 వేలకు మరో రూ.2000 కలిపి మొత్తం రూ.5 వేలు మహిళల ఖతాలలో జమ చేసినట్లు స్టాలిన్ తెలిపారు. మహిళలకు ఆర్థిక మద్దతు, సంక్షేమం, సాధికారత, స్వయంఉపాధి కల్పించడం ఈ పథకం ఉద్దేశమన్నారు. ఎన్నికల పేరుతో కొందరు ఈ పథకాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాను మాత్రం ఈ విషయంలో వెనక్కి తగ్గనని అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కొనసాగాలంటే త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీకి మద్దతివ్వాలని మహిళలను అభ్యర్థించారు.

# ఇంకా నిర్ణయం తీసుకోలేదు..

- గాజా శాంతిమండలిపై
- నిర్ణయం తీసుకోలేదు
- భారత విదేశాంగ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్



ఢిల్లీ, ఫిబ్రవరి 13: గాజా పునర్నిర్మాణం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'శాంతి మండలి'ని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగం కావాలని భారత్‌కు ఇప్పటికే ఆహ్వానం అందింది. అయితే ఈ ప్రతిపాదనపై తాము ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని తాజాగా భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. ఇక, స్విట్జర్లాండ్‌లోనలి దావోస్ వేదికగా గత నెలలో ట్రంప్ ఈ శాంతిమండలిని ప్రారంభించారు. గాజాలో శాంతి నెలకొల్పేందుకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ఈ మండలికి ట్రంప్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

**మోడీ రాజకీయ భవిష్యత్తుపై ట్రంప్ వ్యాఖ్యల వీడియో.. స్పందించిన భారత్**

ప్రధాని మోడీ రాజకీయ జీవితంపై గతంలో ట్రంప్ చేసిన వ్యాఖ్యల వీడియో తాజాగా సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. దీనిపై రణధీర్ జైస్వాల్ స్పందించారు. 'నేను ఆ వీడియో చూడలేదు. అయితే ఆ వీడియో నిజంగా ఉంటే.. అది నిజమైనా, అబద్ధమైనా దానిపై తగిన చర్యలు తీసుకుంటాము' అని అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడంపై గతేడాది భారత్‌పై ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అధ్యక్షుడు వైట్‌హౌస్‌లో మాట్లాడుతూ.. ప్రధాని మోడీ గొప్ప వ్యక్తి అని ప్రశంసిస్తూనే.. 'ఆయన రాజకీయ భవిష్యత్తును నాశనం చేయడం ఇష్టం లేదు' అని వ్యాఖ్యానించారు. తాజాగా భారత్-అమెరికా మధ్య మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతుండటం గమనార్హం.

## రహ్మాన్ విజయం.. ప్రజల విశ్వాసానికి చిహ్నం

### బంగ్లా ఫలితాలపై ప్రధాని మోడీ పోస్ట్



బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో తారిఖ్ రహ్మాన్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్పీ) విజయం పట్ల స్పందిస్తూ భారత ప్రధాని నరేంద్రమోడీ రహ్మాన్కు శుభాకాంక్షలు తెలియజేశారు. బంగ్లాలో ప్రజాస్వామ్యయుత ప్రభుత్వానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని మోడీ హామీ ఇచ్చారు. 'బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఎన్పీని ఘన విజయం దిశగా నడిపించిన తారిఖ్ రహ్మాన్ కు అభినందనలు. మీ నాయకత్వంపై బంగ్లా ప్రజల విశ్వాసానికి ఈ గెలుపు నిదర్శనం. ప్రజాస్వామ్య, ప్రగతిశీల సమ్మిళిత బంగ్లాదేశ్కు భారత్ ఎల్లప్పుడూ మద్దతుగా నిలుస్తుంది. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతం, ఉమ్మడి లక్ష్యాలపై ముందుకువెళ్లేందుకు మీతో కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నాం'' అని ప్రధాని తన 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు.

# బంగ్లా సార్వత్రిక ఎన్నికల్లో బీఎన్పీ విజయం

**ఢాకా, ఫిబ్రవరి 13 : బంగ్లాదేశ్ పార్లమెంటు ఎన్నికల్లో బంగ్లాదేశ్ నేషనలిస్టు పార్టీ (బీఎన్పీ) విజయం సాధించింది. మొత్తం 299 పార్లమెంటు స్థానాలకు జరిగిన పోలింగులో మిత్రపక్షాలతో కలిపి 212 స్థానాల్లో విజయం సాధించినట్లు ఆ పార్టీ ప్రకటించింది. 70 సీట్లకు పరిమితమైన జమాత్-ఏ-ఇస్లామీ పార్టీ ఓటమిని అంగీకరించింది. 299 పార్లమెంట్ స్థానాలు ఉన్న బంగ్లాదేశ్లో ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలంటే 150 మంది సభ్యుల సంఖ్యాబలం అవసరం. ఈ క్రమంలో ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమవుతున్నట్లు బీఎన్పీ వెల్లడించింది. ఆ పార్టీ నేత తారిఖ్ రహ్మాన్ తదుపరి ప్రధానిగా బాధ్యతలు చేపట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి.**

### సంబంధాలు మెరుగు పడేనా? భారత్‌కు మేలు జరిగేనా?

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మూడొంతుల మెజార్టీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతోన్న 60 ఏండ్ల తారిఖ్ రహ్మాన్ తదుపరి ప్రధానిగా దేశ పగ్గాలు అందుకోనున్నారు. ఒకప్పుడు విమర్శకుల చేత 'డార్క్ ప్రిన్స్'గా మాటలు పడిన రహ్మాన్ కు ఈ విజయం ఓ కొత్త ఆరంభమే అని చెప్పాలి. ఈ పరిణామం మనకు మేలు చేస్తుందా? అనేది చర్చనీయాంశమైంది.

### జియావుర్ రహ్మాన్, ఖాలిదా జియా కొడుకే..

బంగ్లాదేశ్ మాజీ అధ్యక్షుడు జియావుర్ రహ్మాన్, మాజీ ప్రధాని ఖాలిదా జియా కుమారుడే తారిఖ్ రహ్మాన్. 2002-2006 మధ్య ఖాలిదా జియా అధికారంలో ఉన్న సమయంలో రహ్మాన్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించారు. ఆ సమయంలోనే ఆయనపై పలు అవినీతి కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వానికి సమాంతరంగా పాలన సాగిస్తున్నారనే ఆరోపణలు కూడా వచ్చాయి. దీంతో అమెరికా సహా బంగ్లా విపక్షాలు ఆయనను 'డార్క్ ప్రిన్స్'గా అభివర్ణించాయి. హసీనా అధికారంలోకి వచ్చిన తర్వాత రహ్మాన్ ఓ కేసులో అరెస్టయి బెయిల్ పై విడుదలయ్యారు. ఆ తర్వాత అనారోగ్యానికి గురై చికిత్స నిమిత్తం 2008లో లండన్ కు వెళ్లిపోయారు. అప్పటినుంచి అక్కడే నివసిస్తూ అక్కడినుంచే బీఎన్పీ కార్యకలాపాలను పర్యవేక్షించారు. గతేడాది డిసెంబరులో తల్లి ఖాలిదా జియా అనారోగ్యానికి గురవడంతో 17 ఏండ్ల తర్వాత మళ్లీ సొంతగడ్డపై అడుగుపెట్టారు. తల్లి మరణానంతరం పార్టీ పగ్గాలు అందుకున్నారు. నిరసనలు, హింసాత్మక ఘటనలతో అస్థిరంగా మారిన దేశంలో మళ్లీ ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని తీసుకొచ్చే దిశగా విస్తృత ప్రచారం చేపట్టారు. 'బంగ్లా ఫస్ట్' నినాదంతో యువతను ఆకర్షించారు. అవి ఫలించి తాజా ఎన్నికల్లో ఘన విజయాన్ని దక్కించుకుంది.

### భారత్ స్నేహ వీచిక..

ఇటీవల కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. షేక్ హసీనా గద్దె దిగడం, మైనార్టీలైన హిందువులపై బంగ్లాదేశ్‌లో దాడులు ఇరుదేశాల బంధాన్ని ఊగిసలాటలో పడేశాయి. రెండు దేశాల మధ్య గత 18 నెలలుగా ద్వైపాక్షిక సమావేశాలు జరగలేదు. ఈ పరిణామాల వేళ ఎన్నికల్లో రహ్మాన్ విజయం కీలకంగా మారింది. ఈ క్రమంలోనే చైనా, పాకిస్థాన్ కంటే ముందుగానే బంగ్లాదేశ్లో నూతన నాయకత్వాన్ని స్వాగతిస్తూ భారత ప్రధాని పోస్ట్ చేశారు. ప్రజాస్వామ్య, ప్రగతిశీల బంగ్లాదేశ్ కు భారత్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. మోడీ పోస్టు పట్ల సానుకూలంగా స్పందించిన బీఎన్పీ ధన్యవాదాలు తెలిపింది.

### రహ్మాన్ రాక సానుకూలమే కానీ..

ఈ ఎన్నికలను భారత్ ముందునుంచీ నిశితంగా గమనించింది. ముఖ్యంగా జమాత్-ఏ-ఇస్లామీ పార్టీని తారిఖ్ రహ్మాన్ దూరం పెట్టడం భారత్ కు కలిసొచ్చింది. ఆ పార్టీ ప్రాబల్యం లేకపోతే.. న్యూఢిల్లీ విషయంలో రహ్మాన్ సానుకూలంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఖాలిదా జియా కాలంలో ద్వైపాక్షిక సంబంధాలు అంతంతమాత్రంగానే ఉండేవి. నాడు బంగ్లాదేశ్ మనతో పూర్తిగా బంధం తెంచుకోలేదు కానీ.. మిత్రపక్షంగా మాత్రం కొనసాగలేదు. అయితే, ఇప్పుడు రహ్మాన్ నేతృత్వంలో పరిస్థితి మునుపటిలా ఉండకపోవచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. రహ్మాన్ విదేశీ విధానాలు ఖాలిదాకు భిన్నంగా ఉండటమే ఇందుకు కారణం. భారత్ ప్రయోజనాలను గౌరవిస్తామని స్వయంగా ఆయనే ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. తాను 'రీసెట్' కోరుకుంటున్నానని, అయితే, అది రెండు దేశాల నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందని అన్నారు. ఇక, ఉగ్రవాదంపై పోరుకు సహకరిస్తామని, తీస్తా నదీ జలాల సమస్యను పరిష్కరించుకుంటామని, హిందూ మైనార్టీలకు రక్షణ కల్పిస్తామని ఎన్నికల ముందు ఆయన హామీ ఇచ్చారు. సరిహద్దు నియంత్రణ విషయంలో రహ్మాన్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్న దానిపై భారత్ దృష్టిపెట్టాల్సిన అవసరముంది. ఎందుకంటే, పశ్చిమబెంగాల్, అస్సాంలో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో అక్రమ వలసదారుల అంశమే ఎన్నికల్లో కీలకంగా మారింది. భారత్, బంగ్లాదేశ్ 4,100 కిలోమీటర్ల మేర సరిహద్దును పంచుకుంటున్నాయి. 2024 జూన్ తర్వాత నుంచి దాదాపు 1000కి పైగా చొరబాటు ఘటనలు చోటుచేసుకున్నాయి.

### మనతో వాణిజ్యమూ కీలకాంశమే..

భారత్, బంగ్లాదేశ్ మధ్య ఏటా 14 బిలియన్ డాలర్ల ద్వైపాక్షిక వాణిజ్యం జరుగుతోంది. అయితే, ఇందులో దాదాపు 10 బిలియన్ డాలర్ల వరకు మనకు వాణిజ్య మిగులే ఉంటోంది. మన దేశం నుంచి బంగ్లాదేశ్ టీ, కాఫీ, ఆటో విడిభాగాలు, విద్యుత్, ఉక్కు, స్టీల్, ప్లాస్టిక్, పత్తి వంటివి దిగుమతి చేసుకుంటోంది. బంగ్లా పత్తి దిగుమతుల్లో 80శాతం మన దేశం నుంచే వెళ్తోంది. ఇది ఆ దేశ ఆర్థికవ్యవస్థకు అత్యంత కీలకం. కాబట్టి దేశ ప్రయోజనాలను దృష్టిలోపెట్టుకుని భారత్ తో రహ్మాన్ దౌత్య సంబంధాలు సానుకూలంగా నెరిపే అవకాశాలే ఎక్కువ.



### హసీనాను అప్పగించాలని అప్పగింతను కోరతాం

భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాను తమకు అప్పగించాలని కోరతామని బీఎన్పీ వెల్లడించింది. 'ఇది రెండు దేశాల విదేశాంగ శాఖలు నిర్ణయించాల్సిన అంశం. విచారణ ఎదుర్కొనేందుకు ఆమెను స్వదేశానికి పంపించాలని భారత ప్రభుత్వాన్ని కోరతాం' అని ఆ పార్టీ ప్రతినిధి సలాహుద్దీన్ అహ్మద్ అన్నారు. విద్యార్థుల ఆందోళనలతో ప్రధాని పదవి వీడిన షేక్ హసీనా.. 2024 ఆగస్టు నుంచి భారత్లోనే ఉంటున్నారు. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారనే కేసుల్లో స్వదేశంలోని 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్' ఆమెకు మరణ శిక్ష విధించింది. వేరే ఇతర కేసుల్లోనూ ఆమెకు శిక్షలు పడ్డాయి. గతంలోనూ ఆమె అప్పగింతకు సంబంధించి అభ్యర్థనలు వచ్చాయి. హసీనాను అప్పగించాలని బంగ్లాదేశ్ చేసిన అభ్యర్థనను పరిశీలిస్తున్నామని భారత్ ఇప్పటికే చెప్పిన సంగతి తెలిసిందే.

# హస్తం.. సునామి..!





- అంచనాల తారుమారు
- పుర ఎన్నికల్లో కంగుతిన్న బి ఆర్ ఎస్
- పేటలోను కారు పార్టీకి తప్పని పరాభవం
- ఊహించని ఫలితాలతో కాంగ్రెస్ శ్రేణుల నూతన ఉత్సాహం
- గులాబీకి దక్కిన తిరుమలగిరి పురపీఠం

**సూర్యాపేట, ఫిబ్రవరి 13 (మనం ప్రతినిధి):** ప్రధాన రాజకీయ పార్టీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజ్ లో జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. ఫలితాలలో సూర్యాపేట జిల్లా లో కాంగ్రెస్ పార్టీ సునామి సృష్టించింది అని చెప్పవచ్చు. జిల్లాలో ఉన్న ఐదు మున్సిపాలిటీలో నాలుగు మున్సిపాలిటీలు అధికార పార్టీ కాంగ్రెస్ ఆవా కొనసాగింది ఇందులో భాగంగా కౌంటింగ్ మొదలు పెట్టినప్పటి నుండి ప్రతి రౌండ్లో అధికార పార్టీ కాంగ్రెస్ అభ్యర్థులు ఆదిత్య దిశగా కొనసాగుతూ ఉండడం ఎప్పటికప్పుడు తమ ఆధిపత్యాన్ని చూపించడం గమనార్హం... అంచనాలు తారుమారు చేసి ఏకంగా జిల్లాలో హుజూర్నగర్ కోదాడ నేరేడుచర్ల సూర్యాపేట నాలుగు మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ అభ్యర్థులు విజయం సాధించారు ఈ ఫలితాలను చూసి రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చర్యానికి గురవుతున్నారు. దీనితో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన ఉత్తేజం నింపినట్లు అయింది. ముఖ్యంగా సూర్యాపేట నియోజకవర్గం నుడి ప్రాతినిధ్యం వహిస్తున్న మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఇలాగా అయిన మేజర్ మున్సిపాలిటీ సూర్యాపేట లో 48 వార్డులు ఉండగా ఇందులో కేవలం 11 మాత్రమే ప్రధాన ప్రతిపక్షమైన గులాబీ పార్టీ అభ్యర్థులకు గెలవడం ఆశ్చర్యానికి గురిచేసింది కాంగ్రెస్ పార్టీ ఏకంగా 31 వార్డులను ఖాతాలో వేసుకోవడం గమనార్హం మిగిలిన తిరుమలగిరి మున్సిపాలిటీ మాత్రం ప్రధాన ప్రతిపక్షమైన కారు పార్టీ కైవసం చేసుకుందని చెప్పవచ్చు. ఇందులో 15 స్థానాలకు గాను ఐదు స్థానాలు అధికార కాంగ్రెస్ పది స్థానాలు కారు పార్టీ గెలుపు బాగుట ఎగరేసింది. దీంతో మున్సిపల్ పుర పీఠం గులాబీ పార్టీ వర్షమైంది.

### పేటలో కంగుతున్న గులాబీ పార్టీ

సూర్యాపేట మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షమైన గులాబీ పార్టీ సర్వేలకు అందని విధంగా ప్రజలు తీర్పు ఇవ్వడంతో కంగుతిన్నారు. కనీసం 20 సీట్లు కూడా కారు పార్టీకి దక్కని పరిస్థితి దాపురించింది. అంతేకాకుండా బి ఆర్ఎస్ రాష్ట్ర పార్టీలో కీలక నేతగా ఉన్న మాజీమంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న. సూర్యాపేటలో సైతం ఇలాంటి పరిస్థితి ఏర్పడడం తో ప్రధాన ప్రతిపక్షమైన బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఫలితాలను చూసి కంగు తిన్నారు.

### తిరుమలగిరి పుర పీఠం గులాబీ కైవసం

జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్ల లెక్కింపులో భారీ మెజార్టీతో తమ అభ్యర్థులు హవా కొనసాగిస్తుంటే. తిరుమల మున్సిపాలిటీలో మాత్రం కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది ఈ మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా కేవలం ఐదు స్థానాల్లో మాత్రమే హస్తం పార్టీ అభ్యర్థులు విజయం సాధించారు. మిగిలిన 10 స్థానాలు కారు పార్టీ అభ్యర్థులు గెలిచి తిరుమలగిరి పురపీఠంపై జెండా ఎగరడం గమనార్హం.

### కాంగ్రెస్ శ్రేణుల నూతన ఉత్తేజం

మున్సిపల్ ఎన్నికల్లో పేట జిల్లా వ్యాప్తంగా అత్యధిక స్థానాలు గెలిచిన హస్తం పార్టీ శ్రేణులలో నూతన ఉతేజం మొదలైంది. కౌంటింగ్ హాల్ నుండి గెలుపొందిన అభ్యర్థులను జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్..అనే నినాదాలతో తమ అభ్యర్థులను గెలుపును ఆకాంక్షిస్తూ బాణాసంచాలు కాల్చి కేరింతలు కొట్టారు.

### ఐదు మున్సిపాలిటీ వారీగా గెలుపొందిన పార్టీలు

జిల్లాలో ఉన్న మున్సిపాలిటీల ఎన్నికల ఫలితాలు గెలుపొందిన పార్టీల వివరాలు ఇలా ఉన్నాయి.. సూర్యాపేట 48 వార్డులు ఉండగా 11 గులాబీ. 31 కాంగ్రెస్. బిజెపి 01. స్వతంత్రులు 05. కోదాడ 35. వార్డులో బిఆర్ఎస్ 03. కాంగ్రెస్ 28.ఇండిపెండెంట్లు 05 . హుజూర్నగర్ 28 వార్డులకు గాను బి ఆర్ఎస్ 04. కాంగ్రెస్ 19. సిపిఎం 01 . సిపిఐ 01. ఇండిపెండెంట్ అభ్యర్థులు 03 విజయం సాధించగా. నేరేడుచర్ల.15. వార్డుల్లో.05.బిఆర్ఎస్ 09. కాంగ్రెస్. జనసేన 01. తిరుమలగిరి మున్సిపాలిటీలో 15 వార్డులు ఉండగా 10 గులాబీ పార్టీ 05. కాంగ్రెస్. విజయం సాధించడం జరిగింది.

### పార్టీ ఏదైనా హ్యాట్రిక్ విజయం వీరిదే

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలు ఏవైనా తాము ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డు ప్రజలను ఎన్నో ఏండ్లుగా నిత్యం సేవలందిస్తూ గుర్తింపు పొందిన వార్డు కౌన్సిలర్లు ఈసారి తమ హవా కొనసాగించారు. ఇందులో 48 వ. వార్డుకు చెందిన వెలుగు సంతోషి వెంకన్న. 45వ. వార్డు గండూరి పావని కృపాకర్. 35. వ వార్డు. జ్యోతి శ్రీవిద్య కరుణాకర్. 38.వార్డు. గండూరి రాధిక రమేష్. తాము విజయం సాధించడమే కాకుండా తమ సతీమణులను బరిలో నిలిపి ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ విజయం సాధించి తమ సత్తా చాటారు.

# గ్రామ సమస్యలను పరిష్కరించుటకు కృషి



- సర్పంచ్ చిలుకల మంజుల

**తుంగతుర్తి, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** గొట్టిపర్తి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుటకు రాజకీయాలకతీతంగా కృషి చేస్తామని సర్పంచ్ చిలుకల మంజుల అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో మొదటి గ్రామసభ నిర్వహించి ,సమస్యలను వార్డు సభ్యులు, ప్రజల నుండి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వార్డు సభ్యులు మాట్లాడుతూ గత కొన్ని నెలల నుండి వీధుల్లో వీధిలైట్లు లేక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో గ్రామంలోని వీధుల్లో కోతుల బీభత్సం నిర్వహిస్తూ ప్రజలను భయభ్రాంతులను చేస్తున్నాయని తక్షణమే రాజకీయాలకతీతంగా గ్రామస్తులంత కలిసి కోతుల నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. అలాగే వీధి కుక్కలు భయంకరమైన రోగాలతో సతమతమవుతున్నాయని, కుక్కల రోగాలు నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. పాఠశాల ఆవరణలో గేటు లేకపోవడంతో, యువత ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని, చర్యలు తీసుకోవాలని పలు ఉపాధ్యాయులు, గ్రామస్తులు కోరారు. ప్రస్తుతం గ్రామపంచాయతీ సుమారు 5 లక్షల రూపాయల నిధులు వచ్చినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యవర్గం ఆదేశాల మేరకు అభివృద్ధి పనులు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శేఖర్, ఉప సర్పంచ్ అన్న బోయిన శ్రీకాంత్ కేతిరెడ్డి రవీందర్ రెడ్డి ,కేతిరెడ్డి లతా రెడ్డి గుమ్మడవెల్లి సోమన్న, వార్డు సభ్యులు అరుణ, రజిత, ఐలమ్మ ,పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతర ఏర్పాట్లు పరిశీలించిన డి.ఎస్.పి



**మేళ్లచెరువు ఫిబ్రవరి 13 మనం న్యూస్:** మేళ్లచెరువులోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఈనెల 15 నుండి 19వ తేదీ వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లను శుక్రవారం కోదాడ డిఎస్పి శ్రీనివాసరెడ్డి పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలోని క్యూలైన్లు విఐపి దర్శనం క్యూలైలను తదితర వివరాలు తెలుసుకున్నారు. సాధారణ భక్తులకు ఇబ్బందులు లేకుండా దర్శన ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. దేవాలయ ప్రాంగణం అంతా భక్తి భావంతో ఉండేటట్లు చూసుకోవాలని డిఎస్పి అన్నారు. ఆయన వెంట ఎస్ఐ పరమేష్, ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ళ శంబిరెడ్డి, ఆలయ ధర్మకర్తలు ఉన్నారు.

# ఘనంగా మోడల్ స్కూల్ వార్షికోత్సవం

- విద్యార్థులకు వీడ్కోలు సమావేశం
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు మెమొంటోలు
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- సెలవులు వాడుకొని ఉపాధ్యాయులకు ఘన సన్మానం అవార్డుల ప్రధానం




**పెన్ పహాడ్, ఫిబ్రవరి 13 (మనం న్యూస్):** మండలంలోని అనాజిపురం ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాల (మోడల్ స్కూల్) వార్షికోత్సవాన్ని, విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ప్రిన్సిపాల్ కోడి లింగయ్య అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు 2025-26 విద్యా సంవత్సరంలో వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, సర్టిఫికెట్స్, మెమొంటోలను అందజేశారు ఈ సందర్భంగా ఎస్ ఎ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి టాప్లో నిలిచిన విద్యార్థులకు, అదేవిధంగా అకాడమిక్ ఇయర్లో అత్యధికంగా హాజర నమోదు చేసిన విద్యార్థులకు ఓవరాల్ స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, స్పోర్ట్స్ స్టార్ అవార్డ్తో పాటు, బెస్ట్ టీచర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, పాఠశాలకు సెలవులు పెట్టకుండా నిరంతరం హాజరై విద్యార్థుల బోధనకు కృషి చేసిన ఉపాధ్యాయులు ఎం లక్ష్మీనారాయణకు పిజిటి బోటనీ బెస్ట్ టీచర్ గా అవార్డును అందించారు వివిధ కేటగిరిలో ప్రతిభ కనబరిచిన 65 మంది విద్యార్థులకు మిడిల్ స్కూల్, లెవెల్ హై స్కూల్ లెవెల్, కాలేజ్ లెవెల్ లో సర్టిఫికెట్స్, మెమొంటోస్, అవార్డులను అందించారు పదో తరగతి విద్యార్థులకు కిందిస్థాయి తరగతుల విద్యార్థులు, ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థులు ఘనంగా వీడ్కోలు పలికారు వీడ్కోలు సమావేశంలో భాగంగా విద్యార్థులు చేపట్టిన వివిధ రకాల డ్యాన్సులు, స్కిట్స్, నృత్యాలు, సంస్కృతి కార్యక్రమాలు, సీనియర్ విద్యార్థులు అందించిన అనుభవాలు, పాఠశాలలో విదులు నిర్వహిస్తున్న సోషల్ సబ్జెక్ట్ ఉపాధ్యాయులు సూర్య గౌడ్ ఆలపించిన పాటలు పలువురిని అలరించి, ఆకట్టుకున్నాయి దీంతో స్కూల్లో పండగ వాతావరణం నెలకొన్నది అనంతరం ప్రిన్సిపాల్ లింగయ్య మాట్లాడుతూ ఈ వార్షికోత్సవ, వీడ్కోలు వేడుకలు పాఠశాల ప్రగతికి ప్రతిభకు తార్కానంగా నిర్వహిస్తాయన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం

- చిన్నతనం నుండే విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలి
- తుంగతుర్తి సర్పంచ్ మల్లె పాక సాయి బాబా



**తుంగతుర్తి, ఫిబ్రవరి 13, (మనం న్యూస్):** స్వయం అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం విద్యార్థులు చిన్న తనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతో పాటు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచు కోవాలని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబా అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీ విద్యా భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవం వేడుకలలో పాల్గొని మాట్లాడారు, ప్రతి విద్యార్థి కృషి పట్టుదల క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏది ఉండదని అన్నారు.నేటి బాలలే రేపటి పౌరులని రాబోవు కాలంలో విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పింది మంచిగా విని చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉండి ఉపాధ్యాయులు చెప్పే బోధనను శ్రద్ధగా విని కష్టపడి ఇష్టంతో చదవాలన్నారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వేషధారణ తో మెయిన్ రోడ్డుపై కార్ల కాన్వాయ్ తో సందడి చేసి అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వేషధారణతో తరగతి గదిలోకి ప్రవేశించి చక్కగా విద్యాబోధన చేశారు, వీరి వేషధారణ పలువురిని ఆకట్టుకుంది పాఠశాల ప్రిన్సిపాల్ గా కే సాత్విక, కరస్పాండెంట్ లు గా ఎం యశ్వంత్, ప్రెసిడెంట్ గా డి, యశ్విత, వైస్ ప్రెసిడెంట్ గా ఏ అశ్విని, ప్రధానమంత్రిగా ఆర్ నాగేంద్ర, ముఖ్యమంత్రిగా జి కార్తీక్, ఉప ముఖ్యమంత్రిగా కే గణేష్, వైద్య శాఖ మంత్రిగా జి శ్వేతా శ్రీ, ఐటీ మినిస్టర్ గా పి విజిత, అటవి శాఖ మంత్రిగా వి వెలుగు శ్రీ, ఎంపీగా సిద్ధార్థ, ఎమ్మెల్యేగా రోహన్, కలెక్టర్ గా ఎండిషా ఆలం, డీఈవోగా బి జెస్సికా, ఎంఈఓ గా సాయి శ్రీ, డాక్టర్ గా సాయి చరణ్, ఉప్పుల సాయి శ్రీ తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ పి మల్లయ్య, డైరెక్టర్స్ గోపాల్, ఎండి నజీర్, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, ఈరోజీ, రమేష్, అనిత, సునీత, సరిత, రాధా, మున్ని, స్వప్న, మాధవి తో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామంలో సీసీ కెమెరాల అవగాహన




**మహదేవ్పూర్, ఫిబ్రవరి 13 మనం న్యూస్:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం సూరారం గ్రామంలో గ్రామస్తులతో మహదేవ్పూర్ ఎస్సై పవన్ కుమార్ సమావేశంనిర్వహించారు. గ్రామ భద్రతను మరింత బలోపేతం చేయడంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు యొక్క ప్రాముఖ్యతపైప్రజలకుఅవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై పవన్ కుమార్ మాట్లాడుతూ, గ్రామంలో జరిగేచోరీలు,వివాదాలు మరియు ఇతర అనుమానాస్పద సంఘటనలను నియంత్రించడానికి సీసీకెమెరాలు అత్యంత ఉపయోగకరమని తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణతో పాటు, నేరస్థులను త్వరితగతిన గుర్తించడం సులభమవుతుందని వివరించారు. అలాగే గ్రామంలోని ముఖ్య ప్రదేశాలు, రహదారులు, చౌరస్తాలు మరియు దేవాలయాల పరిసర ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.గ్రామ భద్రత కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకుని సీసీ కెమెరాల ఏర్పాటు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎస్సై పవన్ కుమార్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది మరియు గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

- డి ఆర్ డి ఓ
- రికార్డ్ మెయింటెనెన్స్ లేదని ఆగ్రహం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 13 మనం న్యూస్:** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డి ఆర్ డి ఓ మేని శ్రీనివాస్ అగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 15వ విడత2024-25 సంవత్సరం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిఆర్డిఓ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాబ్ కార్డ్ జారీ సక్రమంగా జరగాలి, జాబ్ జాబ్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి వందరోజుల పనులు కల్పించాలి, మాస్టర్స్ రికార్డ్ సక్రమంగా లేకపోవడం, ఉపాధి హామీ పనులను ఆన్లైన్ చేయకపోవడం పై అగ్రహంవ్యక్తం చేశారు. మండల పరిధిలోని గ్రామాలలో 71155755 రూపాయల నిధులు పనులలో మట్టి పనులకు49988251 రూపాయలతో నిధులు వినియోగి ంచుకోగా, 21167504 రూపాయలతో సిమెంట్ పనులు చేయగా నిర్లక్ష్యం వహించి దుర్వినియోగం చేసిన2946 రూపాయలను రికవరీ భాగంగా గట్ల నర్సింగాపూర్ ఫీల్ అసిస్టెంట్, పై 500 రూపాయలు, రత్నగిరి ఫీల్ అసిస్టెంట్ పై 500 రూపాయలు, కొప్పూర టెక్నికల్ అసిస్టెంట్ 1455 రూపాయలు, రసూల్ పల్లె టెక్నికల్ అసిస్టెంట్ పై 491 రూపాయలు రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిఆర్డిఓ శ్రీనివాస్ రెడ్డి, ఉపాధి హామీ విజిలెన్స్ ఆఫీసర్ నరసింహారెడ్డి, ఏపీవో కుమార్ స్వామి, పంచాయతీ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయొద్దు

- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**సంగారెడ్డి ఫిబ్రవరి 13 మనంప్రతినిధి:** ఆందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 20 వార్డులకు గాను ఈ మున్సిపల్ పట్టణ ప్రజలు , ఓటర్ మహాశయులు కౌన్సిలర్ అభ్యర్థులను 16 మందిని గెలిపించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పదేళ్ల తర్వాత జోగిపేట మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరడం ప్రజలు మనకు ఇచ్చిన ఈ అవకాశానికి వారికి మనం ఎప్పుడు రుణపడి ఉండాలని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.గత 15 రోజులుగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా నామినేషన్లు ఎన్నికల ప్రచారం, పోలింగ్ ప్రక్రియ అన్ని ప్రశాంతంగా ముగిశాయి. చివరి ఘట్టం కౌంటింగ్ ఆ ప్రక్రియ శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఎన్నికల లో భాగంగా ఉదయం 7 గంటల నుండి కౌంటింగ్ ఫలితాలను లెక్కించడం మొదలుపెట్టారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ఎన్నికలలో ఓటర్లు ఎవరికి పట్టం కట్టారు.. అనే తీవ్ర ఉత్కంఠతకు తెర పడ్డట్లు అయింది. తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రాతినిధ్యం వహిస్తున్న అందోల్ నియోజకవర్గంలోని జోగిపేట్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ హవా జోరుగా కొనసాగింది. ఆందోల్ - జోగిపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించటం లో కార్యకర్తలను , ముఖ్య నాయకులను, అభ్యర్థులను, వార్డు ప్రజలను ఓటర్ మహాశయులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ.. గులాబి నాయకులు ఎన్ని కుట్రలు పన్నిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాల అరులైన ప్రతి ఇంటింటికి చేరడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకున్నారని.. ఆ అభిమానాన్ని ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికలతో పాటు, ప్రస్తుతం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంలో వారి ఆశీర్వాదాలు కాంగ్రెస్ పార్టీకి ఉన్నాయనేది ఇది పూర్తి నిదర్శనం అన్నారు. ప్రజలు మనపై నమ్మకం ఉంచి మిమ్మల్ని కౌన్సిలర్ గా ఇంతటి భారీ ఘనవిజయాన్ని కట్టబెట్టిన వార్డు ప్రజలకు, ఓటర్లకు ఈ ఆందోల్ జోగిపేట మున్సిపాలిటీ పాలకవర్గం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చడంతో పాటు జోగిపేట మున్సిపల్ ను ఐదేళ్లలో అభివృద్ధిలో జిల్లాలోనే నెంబర్ వన్ స్థానంలో ఆదర్శవంత మున్సిపల్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకోవాలన్నారు. ఇంతటి ఘనవిజాన్ని కట్టబెట్టిన ప్రజలందరికీ మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈనెల 16వ తేదీన ఈ జోగిపేట మున్సిపల్ పాలకవర్గం కొలువు తీరనునట్లు ఆయన వెల్లడించారు.

## జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన

# మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



**జగిత్యాల పిబ్రవరి 13( మనం ప్రతినిధి):** జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎస్ కె ఎన్ ఆర్ డిగ్రీ కళాశాలలో జిల్లాలోని 5 మున్సిపాలటీలకు సంబ ంధించి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ తీరును జనరల్ అబ్సర్వర్ జనరల్ అబ్జర్వర్ ఖర్టాడే కాళీచరణ్ సుదామా రావు, జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్లు నిశితంగా పరిశీలించి ఎప్పటి కప్పుడు తగు సూచనలు అందించారు. ఇందులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయడం వల్ల కౌంటింగ్ ప్రక్రియ సాయంత్రం 6 గంటలకల్లా ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. 5 మున్సిపాలిటీల కౌంటింగ్ కోసం 46 టేబుల్స్ 46 కౌంటింగ్ సూపర్వైజర్లు 138 కౌంటింగ్ అసిస్టెంట్లు మరియు 46 మైక్రో అబ్సర్వర్ల ను నియమించి మొత్తంగా 3 రౌండ్లలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లాలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన ప్రజలకు, స్పెషల్ ఆఫీసర్లకు, నోడల్ ఆఫీసర్లకు, మున్సి పల్ కమిషనర్లకు, సంబంధిత జిల్లా అధికార యంత్రాంగానికి, పోలీసు యంత్రాంగానికి , ఎన్నికల్లో పాల్గొన్న సిబ్బందికి, మీడియాకు మ రియు ఎన్నికల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రశాంతంగా ముగిసిన ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ




**జగిత్యాల, ఫిబ్రవరి 13( మనం ప్రతినిధి ):** జిల్లాలోని ఐదు మున్సిపాలిటీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎస్పీ తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన మూడంచెల భద్రతతో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రానికి వంద మీటర్ల దూరం నుంచే భద్రతా వలయాన్ని ఏర్పాటు చేసి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని నిషిధించామని తెలిపారు. సెక్షన్ 163 అమల్లో ఉన్నందున ఎలాంటి విజయోత్సవాలు, ర్యాలీలు, బాణాసంచా కాల్చడం, డీజే వినియోగం, బైక్ ర్యాలీలు, ఇతర ర్యాలీలతో పాటు, గుంపులుగా తిరగడం నిషేధించామన్నారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రతి అంశంలోనూ అప్రమత్తంగా ఉండి,ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడం, శాంతిభద్రతలను కాపాడుకోవడంలో అత్యంత అంకితభావం, వృత్తి నైపుణ్యంతో తమ బందోబస్తు విధులను నిర్వర్తించిన అన్ని యూనిట్ ఆఫీసర్లను, పోలీస్, హోంగార్డ్ సిబ్బందిని ఈసందర్భంగా ఎస్పీ అభినందించారు.

# మతాలు మధ్య చిచ్చులు పెడితే సహించేది లేదు

- దేశాయి నెట్వర్క్ అధినేత బిజెపి నాయకులు జిల్లా కోఆర్డినేటర్ గుర్రాజరావు దేశాయ్



నందవరం ఫిబ్రవరి 13 మనం న్యూస్ః నందవరం మండల కేంద్రమైన దేశాయ్ నెట్వర్క్ అధినేత బిజెపి నాయకులు జిల్లా కోఆర్డినేటర్ గుర్రాజరావు దేశాయ్ స్థానిక నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మిగనూరు కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో కోతల బావి ఆంజనేయస్వామి దేవాలయం స్థలం అన్యాక్రాంతం కావడం వలన అందరికీ తెలిసిన విషయమే అయితే, నిన్నటి రోజున ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ వివాదాస్పదమైన మాటలు సరికాదు. ఆయన మాటలలో వివాదాస్పదమైన మాటలు గొడవలకు దారి తీసే విధంగా ఒక ప్రజా ప్రతినిధి ఇలాంటి మాటలు మాట్లాడడం సరైనవి కావు అని అన్నారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ ఎందుకు మాట్లాడడం లేదని ఆయన ఎందుకు మౌనంగా ఉన్నారో తెలియాలి, కోనేరు నాగేంద్రప్రసాద్ ఎక్కడ మతాల గురించి కానీ కులాల గురించి గానీ మాట్లాడిన విషయము ఎక్కడ లేదని అన్నారు. దేవాలయాల భూములు ఎక్కడ అన్యాక్రాంతం కాకుండా ఉండాలని ఆయన మాట్లాడడం జరిగింది. మరి దేనికి ఇంతలా వైస్ చైర్మన్ ఎందుకు మాట్లాడుతున్నట్టు వైస్ చైర్మన్ ఒకటే ప్రశ్న అడుగుతున్నా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజలు అన్ని కులాలు అన్ని మతాలవారు ప్రశాంతంగా సహజీవనముగా ఉన్నాము అది మీరు తెలుసుకొని మాట్లాడండి. ఈ రోజు కోతుల భావి ఆంజనేయస్వామి దేవాలయం 200 సంవత్సరాల పురాతనమైన దేవాలయం అప్పట్లో దేశాయ్ కుటుంబ సభ్యులు సర్వేనెంబర్ 321 /2, దాదాపుగా 208 చదరపు గజాలు స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. దీనిపై విశ్వహిందూ పరిషత్తు వాళ్లు 2017 లోని అప్పుడు కలెక్టర్ కి డాక్యుమెంట్ రద్దు చేయాలని వినతిపత్రం ఇచ్చారు. కానీ అప్పుడున్న మున్సిపల్ కమిషనర్ ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఆ స్థలాన్ని కబ్జాదారులకు నెట్టేయాలని ప్రయత్నించారు. ప్రస్తుతం ఉన్న మున్సిపల్ కమిషనర్ కి ఒక్క మాట ఆ స్థలంలో ఉన్నటువంటి షాపులను తీయవలసిన కారణమేమిటి అతి ఉత్సాహంతో ఆ షాపులను తొలగించాలని ఆలోచన ఎందుకు వచ్చింది. మీరు రోడ్డు డెవలప్మెంట్ అంటున్నారు ఆ సర్వే నెంబర్ లో గ్రామకంఠం 321 /2 దాదాపుగా శివ సర్కిల్ నుండి కూరగాయల మార్కెట్ వరకు 74 ఎకరాల స్థలం వుంది రోడ్ల విస్తరణ చేసినప్పుడు 60,అడుగులు కానీ 100,అడుగులు కానీ విశాలంగా అభివృద్ధి చేయొచ్చు కదా ఆయన అన్నారు. కమిషనర్ అభివృద్ధి చేస్తామంటే ఏ కులాలు ఏ మతాలు ఎవ్వరు ఏటువంటి వారైనా మీకు అడ్డురారు. కానీ ఒక్క కోతల బావి ఆంజనేయస్వామి స్థలంలో రోడ్డు వెడల్పు చేస్తారా ఫినిషింగ్ వేసేటప్పుడు మీ అధికారి కూడా వచ్చారు ఆ అధికారిని అడిగాము ఆయన రోడ్డు వెడల్పు చేస్తామని అన్నారు.అక్కడ మున్సిపల్ కు సంబంధించిన స్థలం కాదు అక్కడ కోతల బావి ఆంజనేయస్వామి స్థలమని ఉంది మరి మీరు ఎలా చేస్తారు అని అడిగితే ఆయన దగ్గర సమాధానం లేదు కానీ మీరు అధికారులు మీరు ఏమైనా చేయొచ్చు మేము కూడా హిందువుల దేవాలయాలకు సంబంధించిన కబ్జాకురైనటువంటి స్థలాలు ఏ ఒక్కటి కూడా వదలము అని ఆయన తెలియజేశారు. మా కూటమి ముఖ్యమంత్రి సాక్షిగా మా హిందువులు ఏమైనా అనుకుంటే సాధించి తీరుతాం అని అన్నారు. హిందువుల ఇండ్లని ముట్టడిస్తాం అంటే ఏ ఒక్క హిందువు ఊరుకోరు ఎవరైనా సరే ఎక్కడైనా సరే హిందువులను తక్కువ చేసి మాట్లాడితే మా కూటమి ముఖ్యమంత్రి సాక్షిగా వారి తాట తీస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బి ఎల్.నారాయణ, మాజీ సర్పంచ్ రామన్న గౌడ్,మండల సీనియర్ నాయకులు హాలహర్వి భీమన్న,మిట్ట సోమపురం రామలింగప్ప,బిజెపి నందవరం నాయకులు కల్లెలు శివ,మెకానిక్ శీను,దానెల్,రజక సంఘం నాయకులు హనుమన్న పాల్గొన్నారు.

# గుర్రాలను నియంత్రించలేరా



మహానంది, ఫిబ్రవరి13,మనంన్యూస్ః రహదారి వెంట ప్రమాదాలకు కారణమవుతున్న గుర్రాలను నియంత్రించలేరా అంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. మహానంది క్షేత్రానికి సమీపంలో నిత్యం దాదాపు 10 పైనే గుర్రాలు రోడ్డుపై తిరుగుండటంతో ప్రమాదాలు జరిగిన విషయం అందరికి తెలిసిందే. అయితే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాగరణ రోజు తో పాటు రదోత్సవం వరకు నిత్యం వాహన రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. అయితే గుర్రాలు రోడ్డుపై ఒక్కసారి పరిగేడితే అక్కడి పరిస్థితి ఎలావుంటుందో చెప్పనక్కరలేదు. రెండవ సమన్వయ కమిటీ సమావేశంలో గుర్రాలను నియంత్రించాలని ఉన్నత స్థాయి అధికారి ఆదేశాలు చేసిన స్థానిక అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడం వాహన దారుల పట్ల ఎంత నిర్లక్షణ ధోరణితో వున్నారో అర్ధమవుతుంది. ఇప్పటికైనా గుర్రాల యజమానులతో మాట్లాడి మహాశివరాత్రి ఉత్సవాలు దిగ్విజయంగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలని వాహన దారులు కోరుతున్నారు.

# అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన మంత్రి టీజీ భరత్



కర్నూలు ఫిబ్రవరి 13మనం న్యూస్ః బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ రెండు బిల్లులు ప్రవేశపెట్టారు. మున్సిపల్ శాఖ మంత్రి నారాయణకు బదులుగా మంత్రి టీజీ భరత్.. ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల బిల్లు 2026ను, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనముల 2వ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. బిల్లులు సభ ఆమోదం పొందినట్లు డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ప్రకటించారు.

# స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పణ



మహానంది, ఫిబ్రవరి13,మనంన్యూస్ః మహాశివరాత్రి బ్రహ్మ బ్రహ్మోత్సహల సందర్భంగా శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివార్ల కు పట్టు వస్త్రాలను అందజేశారు. శుక్రవారం హైదరాబాదు కు చెందిన వారణాసి రామ్మోహన్ రావు, విజయలక్ష్మి దంపతులు పట్టు వస్త్రాలను ఆలయ కార్యనిర్వాహనాదికారి శ్రీనివాస రెడ్డి కి అందజేశారు.ప్రతి సంవత్సహారం స్వామి అమ్మవార్ల కల్యాణానికి ఆనవాయితీగా పట్టువస్త్రాలు అందజేస్తున్న విషయం తెలిసిందే.ఈ సందర్భంగా వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మలు దాతలను వేదమంత్రోచ్చారణ మధ్య ఆశీర్వచనం చేసి స్వామివారి మెమెంటో తో పాటు ప్రసాదాలను అందజేశారు.

# అసభ్య పదజాలంతో ఇంటి పన్నులు వసూలు చేస్తున్నపంచాయతీ సెక్రెటరీ

- పంచాయతీ సెక్రెటరీ పై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత



జూపాడుబంగ్లా ఫిబ్రవరి 13 (మనం న్యూస్): జూపాడుబంగ్లా మండలంలోని బంగ్లా గ్రామం నందలి బైరెడ్డి నగర్ కు చెందిన బి జిలికాబి, వయస్సు 65 సంవత్సరాలు ఈమెకు అసెస్మెంట్ నెంబర్ 505 ఇంటిలో నివసిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు, అయితే ఇంటి పన్ను విషయమై గ్రామపంచాయతీ సెక్రెటరీ అయినటువంటి ఫాతిమా భి, ఇంటి పన్ను కట్టాలని అడగగా మా అబ్బాయి బయటికి వెళ్లాడు వచ్చిన వెంటనే కట్టుతం మేడం అని చెప్పగా. ఏమి మీ అబ్బాయి వచ్చే కట్టాలా మీ దగ్గర 750 రూపాయలు కూడా లేవా మీ అబ్బాయి ఒక కాంట్రాక్టర్ కథ కొంచెం అన్న తెలివి ఉండి బ్రతకాల సిగ్గులేని బతుకు బతకకూడదు. నీ అంతు చూస్తా మీ ఇంటిని ఎంపీడీవోకు చెప్పి జట్టు చేయిస్తా అంటూ 65 ఏళ్ల పెద్దవిడా అని చూడకుండా ఆమె వయసుకు విలువ ఇవ్వకుండా అసభ్య పదజాలాలతో ఆమెను మానసికంగా వేధించింది. ఆమె కొడుకు ఇంటికి రాగా జరిగిన సంగతి చెప్పసాగింది. అయితే అప్పటికే ఆ ఇంటి పన్ను కట్టినట్టు పన్ను రసీదు తన తల్లికి చూపించగా ఆ పన్ను రసీదులో ఈరోజు కట్టించుకున్న 13 తారీకు కు బదులు 15 ఫిబ్రవరి 2026, కట్టిన రెండు రోజులు తారీకులు చూసి తన తల్లిని తన బంధువులను తీసుకొని ఎంపీడీవో గోపికృష్ణ,కు తన తల్లికి జరిగిన అవమానం ఏ ఇతరులకు గర్వకూడదని. పంచాయతీ సెక్రెటరీ ఫాతిమా భి, పై చర్యలు తీసుకొని తనని వెంటనే సస్పెండ్ చేయాలని. లేనిపక్షంలో కలెక్టర్ దుస్థితికి తీసుకెళ్తామని. ఎంపీడీవోను కోరారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ గోపికృష్ణ, మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యాలయ సిబ్బంది ప్రతి ఒక్క గ్రామ ప్రజలతో ప్రేమపూర్వకంగా మెలగాలని పెద్దలకు గౌరవం ఇచ్చి మర్యాదపూర్వకంగా ప్రతి ఒక్క సిబ్బంది నడుచుకోవాలని. ఈ విధంగా చేసిన జూపాడు బంగ్లా గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఫాతిమా భి, పై వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారు.

# బాల్య వివాహం సాంఘీక దురాచారం



- జిల్లా బాలల రక్షణ సంఘం గీతావాణి

మంత్రాలయం , ఫిబ్రవరి 13,మనం న్యూస్ః బాల్య వివాహం ఒక సాంఘీక దురాచారమని జిల్లా బాలల రక్షణ సంఘం సభ్యులు గీతావాణి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చిలకలదోన గ్రామంలోని స్వర్ణగ్రామ కార్యాలయంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుమిత్రమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాల్య వివాహ విముక్తి 100 రోజుల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేశారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహం ఒక అసాంఘిక దురాచారం అని , దీనివలన బాలికలకు విద్యా ,రక్షణ ఆరోగ్యం అభివృద్ధి , ఆటంకం కాకుండా వారి కలలను సహకారం చేసుకునే అవకాశం దూరం చేస్తుందన్నారు. బాలికలను విద్య వైపు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ ఇష్రత్ భాష, అంగన్వాడి టీచర్లు జయమ్మ మౌనిక , గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని
# కంకనదారణ



మహానంది, ఫిబ్రవరి13,మనంన్యూస్ః మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మహానందీశ్వర స్వామివారికి కంకనదారణ చేశారు. ఉత్సవాలలో భాగంగా శ్రీకామేశ్వరీ దేవి సమేత మహానందీశ్వర స్వామివారికి కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా ఈఓ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, శాంతారామ్ భట్, హనుమంతు శర్మ, ప్రధాన అర్చకులు అర్జున్ శర్మ, అర్చకులు, పరిచారకుల వేద మంత్రోత్సరణ మధ్య ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి కంకనదారణ చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ సుబ్బారెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అధికారి పార్టీ నాయకులు రైతులు సమస్యలను పట్టించుకోరు

- సొంత నిధులతో పనులు ప్రారంభించిన రైతన్నలు
- నందవరం టు హాలహర్వి రోడ్డు ముళ్ళ కంపలను తొలగిస్తున్న రైతులు

నందవరం ఫిబ్రవరి 13 మనం న్యూస్ః నందవరం మండలంలోని నందవరం గ్రామానికి చెందిన రైతన్నలు నందవరం రోడ్డు టు హాలహర్వి వెళ్లే రహదారిని మూడు కిలోమీటర్ల దాకా రైతులు సొంత నిధులతో ముళ్ళు కంపులను తొలగించడం జరిగింది రైతులు మాట్లాడుతూ రాజకీయ నాయకులకు రైతులు కష్టాలను పట్టించుకోవడంలేదని వాళ్లు అవసరాలు కోసమే మాత్రమే మమ్మల్ని ఉపయోగించుకుంటున్నారని రైతులు తెలియజేశారు సుమారుగా నాలుగు కిలోమీటర్ల దాకా నందవరం నుండి హాలహర్వి వెళ్లే రహదారిని ముళ్ళు కంపలను ఎవరూ పట్టించుకోవటం వలన ఎంతమంది రాజకీయ నాయకులు ఉన్నా కూడా రైతులు కష్టాలు ఎవరికీ పెట్టవు వాళ్ళు అవసరాల కోసమే మమ్మల్ని ఉపయోగించుకుంటున్నారని తెలియజేశారు ఇప్పటికైనా మా మీద దయవుంచి రోడ్డుకు ఉన్న ముళ్ళు కంపలను తొలగించి రోడ్డు మరమ్మతులు చేయించవలసినదిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో నందవరం గ్రామా రైతులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిజిఎం తనిఖీ



మహానంది, ఫిబ్రవరి13,మనంన్యూస్ః మండలంలోని బుక్కాపురం గ్రామంలో కరెంటు వాళ్ల పల్లెబాట కార్యక్రమాన్ని ఎస్ పి డి సి ఎల్ కు చెందిన 6 జిల్లాల సీజీఎం,చీఫ్ జనరల్ మేనేజర్ ఆదిశేషయ్య శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆయన పలువురు విద్యుత్ వినియోగదారులను విద్యుత్తుకు సంబంధించిన అంతరాయము, వాటికి సంబంధించిన కారణాలు విద్యుత్ శాఖ సిబ్బంది లేదా అధికారులు మీకు సహకరిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటుచేసిన కరెంటోల్ల పల్లె బాటవల్ల ఏమన్నా మీకు ఉపయోగాలు కనిపిస్తున్నాయా అని ప్రశ్నించారు. విద్యుత్తు సప్లై రాబోయే వేసవి సీజన్లో అధికంగా ఉంటుందని డిమాండు, సప్లై ఆధారంగా తాము గృహ మరియు వ్యవసాయ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని విద్యుత్ వినియోగదారులు కూడా తమ శాఖకు సంబంధించి సూచనలు సలహాలు చేస్తూ ఏవైనా సమస్యలుంటే అధి కారుల దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆచంటేశ్వరుని ఉత్సవాలకు పగడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశాం



ఆచంట ఫిబ్రవరి 13 మనం న్యూస్ ః నియోజకవర్గ కేంద్రమైన ఆచంటలో ఈశ్వరుని ఉత్సవాలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆచంటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు నెక్కంటి గజేశ్వర రావు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ శ్రీనివాస రంగరాజు అన్నారు శుక్రవారం పత్రికా విలేకరులతో వారు మాట్లాడుతూ ఫిబ్రవరి 17వ తేదీ వరకు మహ శివరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిద్ధంగా ఉన్నామని అన్నారు భక్తులు దర్శనానికి వీలుగా క్యూ లైన్లు బార్కెట్లు ఏర్పాటు చేశామని అన్నారు భక్తుల పుణ్యస్నానాలు ఆచరించేందుకు నీరు కొరత లేకుండా ఉందని తెలిపారు నిరంతరం విద్యుత్ సరఫరా ఉంటుందని అన్నారు అంతేకాక ముందస్తుగా జనరేటర్లు ఏర్పాటు చేశామన్నారు పారిశుధ్యం సమస్య లేకుండా సంబంధిత అధికారులు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షించే కార్మికులు ను ఏర్పాటు చేశామని అన్నా రు అంతేకాక ప్రజల అత్యవసర వైద్యం అందించేందుకు 104 మరియు 108 వాహనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు తెలుగు రాష్ట్రాల నలుమూలల నుండి ఆచంటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల భద్రత కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేశామని పోలీసులు నిఘా ఉంటుందని అన్నారు.

# గజ్జా పెద్ద రామయ్యమృతికి నివాళులర్పించిన మాజి ఎమ్మెల్యే అన్నా



పొదిలి, ఫిబ్రవరి 13 మనం న్యూస్ః మార్కాపురం జిల్లా పొదిలి మండలం నంది పాలెం యస్సి పాలెం నందు గజ్జా పెద్ద రామయ్య మృతి చెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు పెద్ద రామయ్య గారి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆ కుటుంబానికి ధైర్యం చెప్పారు.

# రక్షణ గట్టు పనులు చేపట్టి పంట చేలను రక్షించండి



కాట్రేనికోన, ఫిబ్రవరి 13 మనం ప్రతి నిధిః మండలంలో కొత్తపాలెం గండి నుంచి గచ్చకాయలపోర, రాఘవులు పేట వరకు రక్షణ గట్టు లేక సముద్రపు ఉప్పు నీరు సరాసరి రావడంతో పంట చేలు, కొబ్బరి తోటలకు తీవ్ర నష్టం జరుగుతుందని వైస్ ఎంపీపీ 2 సానబోయిన నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేసారు. కాట్రేనికోన మండల పరిషత్ సమావేశపు హాలు నందు శుక్రవారం ఎంపీపీ కోలాటి సత్యవతి అధ్యక్షతన మండల పరిషత్ వార్షిక బడ్జెక్టు సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాఘవులు పేట గచ్చకాయలపోర వంతెన వరకు రక్షణ గట్టు నిర్మాణ పనులకు, వంతన వద్ద పర్రభూమిలో ఇసుక మేటలు తొలగించేందుకు నిధులు మంజూరు చేసినా పనులు ముందుకు సాగలేదన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ముమ్మిడివరం ప్రాజెక్టు సిడిపిఓ ముదునూరి నిహారిక మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట రీత్య నేరమని, పాఠశాలలకు వెళ్లి అవగాహణ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. బాలికా విద్యను ప్రోత్సహించేందుకు ప్రతిభను కనభరిచిన ముగ్గురు విద్యార్థినులకు నగదు బహుమతులు అందచేసామన్నారు. 2026-27 మండల పరిషత్ వార్షిక బడ్జెక్టు అన్ని పద్దులు కలిపి రూ. 74,07,57,000 ఆదాయంగాను, రూ.74,07,24,200లు వ్యయం పోను రూ.32,800లు మిగులు అంచనాలతో రూపొందించిన బడ్జెట్ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.మండలం లో వేసవిలో త్రాగు నీటి సమస్యలు లేకుండా చేసేందుకు గ్రామ పంచాయతీ స్థాయిలో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కలిసి రావాలని విద్యుత్ మోటార్ లు తొలగింపు చేయనిదే తీర ప్రాంత గ్రామాల్లో వేసవి కాలంలో త్రాగు నీరు సరఫరాకు ఇబ్బంది అవుతుందని ఆర్ డబ్ల్యూ ఎస్ జె ఈ సుబ్రహ్మణ్యం తెలిపారు.పిల్లలకు నులిపురుగు నివారణకు మాత్రలు పంపిణి చేయడం జరుగుతుందని పల్లంకుర్రు వైద్యురాలు తెలిపారు. దానికి సంబంధించిన గోడ పత్రిక ను సమావేశంలో ఆవిష్కరించారు. ఎంపీటీసీ ల గౌరవ వేతనం పెండింగ్ లో ఉందని దానిని అందించేందుకు చర్యలు తీసుకోవాలని చెయ్యేరు ఎంపీటీసీ గుత్తుల మహాలక్ష్మి సమావేశంలో ఎంపీడీఓ దృష్టి కి తీసుకువచ్చారు. బొజ్జా వారి పేట గ్రామం లో నిలిచిపోయిన స్కూల్ నిర్మాణం చేయాలని, మండలం లో ఎరువులు అధిక ధరలకు విక్రయాలు జరగ కుండా చూడాలని, కందికుప్ప లో విద్యుత్ సమస్యలు పరిస్కారం చేయాలని కందికుప్ప ఎంపీటీసీ గెద్దాడ గుణ వేణు కుమార్ సమావేశంలో అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో డ్రైన్స్, ఇరిగేషన్, అధికారులుతీరు పట్ల అసంతృప్తి ని వ్యక్తం చేశారు అనంతరం వివిధ శాఖల అధికారులు వారి శాఖలకు సంబంధించిన వివరాలు సమావేశంలో తెలిపారు. డ్రైన్స్, ఇరిగేషన్, హార్టికల్చర్, ఎక్సైజ్, శాఖలు తో పాటుగా మొత్తం 6 శాఖల అధికారులు సమావేశానికి హాజరు కాలేదని ఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు సమావేశంలో తెలిపారు. వారి వివరాలు కలెక్టర్ వారికీ నివేదిక ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమం లో జడ్పీటీసీ నేల కిషోర్ కుమార్, తహసీల్దార్ రవి కిరణ్, ఎంపీడీఓ రాజేశ్వర్ రావు,ఏ ఓ సంఘ మిత్ర, మృదుల, మాజీ ఎంపీపీ ఏడిద అరుణ, జి వేణు, సుధాకర్, సురేష్, మునింద్ర, జి వి సత్యనారాయణ, సూర్య మహ లక్ష్మి, చంద్ర నాగరత్నం, ఆకాశం శ్రీనివాస్, బండారు యేసు, ర్యాలీ వీరబాబు, నాతి అలివేణి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## కెనడాపై యూఏఈ విజయం

### ఆర్యాన్ష్, సోహైబ్ హాఫ్ సెంచరీలు..

టీ20 ప్రపంచ కప్ లో యూఏఈ తొలి విజయం నమోదు చేసింది. కెనడాపై ఐదు వికెట్ల తేడాతో గెలిచింది. తొలుత బ్యాటింగ్ చేసిన కెనడా 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో యూఏఈ 19.4 ఓవర్లలో ఐదు వికెట్లను కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ఆర్యాన్ష్ శర్మ (74₹), సోహైబ్ ఖాన్ (51) అర్ధశతకాలతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. కెనడా బౌలర్లలో బిన్ జాఫర్ 3, కలీమ్, జస్కరణ్ సింగ్ ఒక్కో వికెట్ తీశారు.



## అదంతా అప్పుడండి.. ఇప్పుడు నేను మారిపోయాను: ఇషాన్ కిషన్

టీ20 ప్రపంచకప్ లో భాగంగా ఈనెల 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్, పాక్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో అందరి చూపు విచిత్రమైన యాక్షన్ తో బౌలింగ్ చేస్తున్న ఉస్మాన్ తారిక్ పైనే ఉంది. అయితే అతడిని ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని టీమ్ఇండియా బ్యాటర్ ఇషాన్ కిషన్ అన్నాడు. నమీబియాతో మ్యాచ్ అనంతరం అతడు విలేకర్లతో మాట్లాడాడు.

'మేం ఇప్పటికే అతడి (ఉస్మాన్ తారిక్) బౌలింగ్ ను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాం. మేం బంతిని చూస్తూ.. మా సహజసిద్ధమైన ఆటను ఆడాల్సిన సమయం వచ్చింది. మేం స్కోర్ బోర్డ్ మీద మంచి టోటల్ ఉంచాలనుకుంటున్నాం. కొన్ని వీడియోలు చూడటంతో అతడి బౌలింగ్ మీద మాకో అవగాహన వచ్చింది' అని ఇషాన్ కిషన్ అన్నాడు. న్యూజిలాండ్ సిరీస్ నుంచి తాము ఎంతో నేర్చుకున్నామని, ఆ ప్రదర్శన తమలో ఆత్మవిశ్వాసం నింపిందని ఇషాన్ కిషన్ అన్నాడు. 'పరుగులు సాధించడం బ్యాటర్లకు మంచి విషయం. గత సిరీస్ నుంచి మేం బాగా ఆడుతున్నాం. న్యూజిలాండ్ తో జరిగిన మ్యాచుల నుంచి మేం చాలా నేర్చుకున్నాం. ఆ సిరీస్ తో మాలో ఆత్మవిశ్వాసం పెరిగింది' అని ఇషాన్ కిషన్ వివరించాడు.

గతంలో తాను జోక్స్ తో ఎక్కువ కాలక్షేపం చేసేవాడినని.. ప్రస్తుతం తాను క్రికెట్కే ఎక్కువ సమయం కేటాయిస్తున్నానని ఇషాన్ కిషన్ అన్నాడు. 'నిజం చెప్పాలంటే నేను ఇప్పుడు మారిపోయిన మనిషినని అనుకుంటున్నాను. ఎందుకంటే నాకు జోకులంటే చాలా ఇష్టం. గతంలో నేను జోక్స్తో కాలక్షేపం చేసేవాడిని. కానీ ఇప్పుడు ఆ సమయాన్ని రెండు, మూడు గంటలకు తగ్గించాను. ప్రస్తుతం బ్యాటింగ్, నా వికెట్ కీపింగ్ మీదే ఎక్కువ దృష్టి పెడుతున్నాను. ఇది జట్టుకు, అలాగే నాకూ ప్రయోజనకరం. క్రికెట్ తర్వాతే ఏదైనా' అని కిషన్ పేర్కొన్నాడు.



## ఆసీస్‌ను చిత్తు చేసిన జింబాబ్వే

కొలంబో వేదికగా జరిగిన మ్యాచ్ లో ఆస్ట్రేలియాపై జింబాబ్వే 23 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 20 ఓవర్లలో 169/2 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఆసీస్ 19.3 ఓవర్లలో 146 పరుగులకే పరిమితమైంది. మాట్ రెన్షా (65) హాఫ్ సెంచరీ చేసినా ఫలితం లేకుండా పోయింది. తన జట్టును గెలిపించలేకపోయాడు. రెన్షాతోపాటు గ్లెన్ మ్యాక్స్ వెల్ (31), ట్రావిస్ హెడ్ (17) మినహా ఎవరూ రెండంకెల స్కోరు చేయలేదు. జింబాబ్వే బౌలర్ ముజర్బానీ (4/17) జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతడితోపాటు బ్రాడ్ ఇవాన్స్ 3.. మసకద్జ, బర్ల్ చెరో వికెట్ తీశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా ముజర్బానీ నిలిచాడు. టాస్ ఓడి బ్యాటింగ్ కు దిగిన జింబాబ్వేకు ఓపెనర్లు బ్రియాన్ బెన్నెట్ (64), మరుమణి (35) తొలి వికెట్ కు అర్ధశతక భాగస్వామ్యం నిర్మించారు. మరుమణి ఔటైనా.. రైయాన్ బర్ల్ (35), సికందర్ రజా (25₹)తో కలిసి బెన్నెట్ ఇన్నింగ్స్ ను నడిపించాడు. హాఫ్ సెంచరీ సాధించి చివరి వరకూ క్రీజ్ లో నిలిచాడు. దీంతో ఆసీస్ ఎదుట 170 పరుగులను లక్ష్యంగా ఉంచారు. ఆసీస్ బౌలర్లు స్టాయినిస్, గ్రీన్ ఒక్కో వికెట్ తీశారు. బౌలింగ్ చేస్తుండగా మరుమణి కొట్టిన బంతి స్టాయినిస్ చేతిని బలంగా తాకింది. దీంతో అతడు మైదానం వీడాడు. అయితే, లక్ష్య ఛేదన సమయంలో స్టాయినిస్ బ్యాటింగ్ కు వచ్చినా పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు.

## 'రంగస్థలం' ఇంపాక్ట్..
## జగపతి బాబు
### ఇంట్రెస్టింగ్ కామెంట్స్ వైరల్!



టాలీవుడ్ సినిమా దగ్గర కొన్ని ట్రెండ్ సెట్టింగ్ సినిమాల జాబితాలో ఖచ్చితంగా ఉండే అతి కొద్ది సినిమాల్లో మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా సమంత హీరోయిన్ గా దర్శకుడు సుకుమార్ తెరకెక్కించిన విలేజ్ రివెంజ్ డ్రామా రంగస్థలం తప్పకుండా వుంటుంది. అయితే ఈ సినిమాలో ప్రతీ ఒక్క నటుడు పోషించిన పాత్రలు తమ కెరీర్ నే ఓ రేంజ్ లో మలుపు తిప్పాయి. అలా గుర్తుండిపోయే పాత్రల్లో వెర్సటైల్ నటుడు జగపతి బాబు పోషించిన ప్రెసిడెంట్ గారు పాత్ర కూడా ఒకటి. దీనిపై జగపతి బాబు లేటెస్ట్ కామెంట్స్ వైరల్ గా మారాయి. తన కెరీర్లో చాలా తక్కువ పాత్రలు మాత్రమే తను గుర్తు పెట్టుకునే విధంగా ఉంటాయి అన్నట్టు తెలిపారు. గత 70, 80 సినిమాల్లో చూసుకుంటే ఐదారు సినిమాల్లో పాత్రలు మాత్రమే గుర్తుంటాయని ఆ తక్కువలో కూడా రంగస్థలం లో చేసిన పాత్ర కూడా ఒకటని తను తెలిపారు. అదే ఏడాదిలో వచ్చిన అరవింద సమేత లో రోల్ కంటే దీనినే పిక్ చేసుకుంటాను అని రీసెంట్ ఇంటర్వ్యూలో జగ్గూ భాయ్ తెలిపారు. సో రంగస్థలం క్రియేట్ చేసిన ఇంపాక్ట్ ఆ లెవెల్ అని చెప్పవచ్చు.

## సిద్ధుతో చేతులు కలుపుతున్న హసిత్..
## డబుల్ ఫన్ ఖాయం..?

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలీ తన తదుపరి భారీ ప్రాజెక్టుకు సిద్ధమవుతున్నారు. 'రాజ రాజ చోర'తో కమర్షియల్ హిట్ కొట్టి, 'స్వాగ్'తో వైవిధ్యమైన దర్శకుడిగా పేరు తెచ్చుకున్న హసిత్, ఈసారి 'స్టార్ బాయ్' సిద్ధు జొన్నలగడ్డతో జతకట్టబోతున్నారు. ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మాణంలో రాబోతున్న ఈ సినిమా ప్రస్తుతం స్క్రిప్ట్ దశలో ఉంది. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ సినిమా కథాంశం కూడా హసిత్ గోలీ మార్క్ వినోదంతో నిండి ఉంటుందని సమాచారం. అయితే ఈసారి కామెడీతో పాటు బ్యాక్ గ్రౌండ్ సెటప్ చాలా కొత్తగా ఉండేలా దర్శకుడు ప్లాన్ చేస్తున్నారు. సిద్ధు జొన్నలగడ్డ ఎనర్జీకి హసిత్ రాసుకున్న విభిన్నమైన పాత్ర తోడైతే బాక్సాఫీస్ వద్ద నవ్వుల జాతర ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. పూర్తి స్థాయి వినోదభరిత చిత్రంగా ఈ ప్రాజెక్టును రూపొందించేందుకు చిత్ర బృందం కసరత్తు చేస్తోంది. మరోవైపు సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ' ఫేమ్ స్వరూప్ తో చేస్తున్న సినిమాతో పాటు, సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ లో 'బ్యాడ్ యాజ్', 'కోహినూర్' వంటి చిత్రాలు లైన్లో ఉన్నాయి. వీటికి తోడు 'టిల్లు క్యూబ్' కూడా ఈ ఏడాదిలోనే పట్టాలెక్కే ఛాన్స్ ఉంది. ఇన్ని ప్రాజెక్టుల మధ్య హసిత్ గోలీ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుందో చూడాలి.



## మెరిసిన ఈ 'సీరియల్' బ్యూటీ ఎవరో తెలుసా?



మెగాస్టార్ చిరంజీవి నటించిన లేటెస్ట్ సెన్సేషన్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. సంక్రాంతి పండుగకు థియేటర్లలోకి వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి రికార్డులు క్రియేట్ చేసిందో మనందరికీ తెలిసిందే. దాదాపు 350 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి రీజనల్ ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది. ఇక ఇప్పుడు ఈ సినిమా ఫిబ్రవరి 11 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5 తెలుగులో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లో మిస్ అయిన వాళ్లు ఇప్పుడు ఇంట్లోనే చూసి ఎంజాయ్ చేస్తున్నారు.

ఈ సినిమాలో ఆడియెన్స్ను, ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్ను బాగా ఆకట్టుకున్న అంశాల్లో 'టీవీ సీరియల్' ట్రాక్ ఒకటి. సినిమా స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు బ్యాక్ గ్రౌండ్ లో ఒక సీరియల్ రన్ అవుతూ ఉంటుంది. అందులో మన శంకర వర ప్రసాద్ గారి పాత్రలో చిరంజీవి.. ఆ సీరియల్ గురించి, అందులోని క్యారెక్టర్ల గురించి చెప్పే డైలాగ్స్ చాలా ఫన్నీగా వర్కౌట్ అయ్యాయి. ఆయన లైఫ్ ఆ సీరియల్ తో లింక్ అయినట్లు చూపించడం ప్రేక్షకులకు బాగా నచ్చింది. అయితే, ఆ సీరియల్ లో 'సౌమ్య' అనే హీరోయిన్ పాత్రలో కనిపించిన అమ్మాయి ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఆమె ఎవరంటూ నెటిజన్లు గూగుల్, ఇన్ స్టాగ్రామ్ లో తెగ వెతికేస్తున్నారు.

ఆమె పేరే సాయి ప్రియా రెడ్డి. ఈమె ఇండస్ట్రీకి కొత్తేమీ కాదు, మనకు బాగా తెలిసిన మొహమే. గతంలో చైల్ ఆర్టిస్ట్ గా ఎన్నో పెద్ద సినిమాల్లో నటించింది. క్షేత్రం, నందీశ్వరుడు, పూలరంగడు, రెబెల్, మిర్చి, తడాఖా, జీనియస్, లక్కీ.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా సినిమాలే ఉన్నాయి. ఆ తర్వాత కొన్నాళ్లు గ్యాప్ ఇచ్చి, యూట్యూబ్ లో పలు వెబ్ సిరీస్ లు చేసి యూత్ లో మంచి క్రేజ్ సంపాదించుకుంది.

రీసెంట్ గా విశ్వక్ సేన్ నటించిన 'లైలా' సినిమాలో కూడా సాయి ప్రియా కనిపించింది. అందులో హీరోయిన్ ఫ్రెండ్ క్యారెక్టర్ లో మెరిసింది. సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉన్న ఈ బ్యూటీకి.. ఇప్పుడు ఏకంగా మెగాస్టార్ సినిమాలో నటించే మంచి ఛాన్స్ దక్కింది. ఆ సీరియల్ ఎపిసోడ్స్ ద్వారా తన నటనతో అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఈ బ్యూటీకి టాలీవుడ్ లో హీరోయిన్ గా లేదా కీ రోల్స్ చేసే అవకాశాలు పెరిగేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే పలు ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టుల్లో సాయి ప్రియా భాగం అయినట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం.



## మెగా హీరో ప్రేమకథకు ఎసరు పెట్టిన డైరెక్టర్..?

మెగా హీరో సాయిధరమ్ తేజ్ తన బ్రేకప్ పై చేసిన తాజా వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సుహాస్ నటించిన 'హే భగవాన్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో పాల్గొన్న తేజు, తన ప్రేమ కథకు దర్శకుడు రామ్ అబ్బరాజు ప్రత్యక్ష సాక్షి అని పేర్కొన్నారు. రామ్ అసిస్టెంట్ డైరెక్టర్ గా ఉన్నప్పటి నుంచే వీరిద్దరి మధ్య ఉన్న స్నేహం ఈ సరదా సంభాషణకు వేదికైంది.

తేజు మాట్లాడుతూ.. నా లవ్ స్టోరీ బ్రేకప్ అవ్వడానికి కారణం వీడే అంటూ రామ్ అబ్బరాజుపై సరదాగా బాంబు పేల్చారు. దీనికి రామ్ స్పందిస్తూ.. ఆవిడ ఒక హీరోయిన్ అని, ఆమె భాష కూడా తమకు రాదని హింట్ ఇచ్చారు. తమ మధ్య ఉన్న చనువుతో ఒకరిపై ఒకరు జోకులు వేసుకోవడంతో అక్కడ నవ్వులు పూశాయి.

ప్రస్తుతం 40లో ఉన్న తేజు ఇంకా పెళ్లి చేసుకోకపోవడంతో, ఆయన ప్రస్తావించిన ఆ హీరోయిన్ ఎవరై ఉంటారా అని నెటిజన్లు ఆరా తీస్తున్నారు. గతంలో తేజుపై వచ్చిన రూమర్లను ఈ వ్యాఖ్యలు మళ్ళీ గుర్తు చేయడమే కాకుండా, వీరిద్దరి మధ్య నడిచిన ఈ 'ట్రయాంగిల్' కామెడీ హాట్ టాపిక్ గా మారింది.

## 'హనుమాన్ జంక్షన్ 2' పై అర్జున్ కామెంట్స్..



మన తెలుగు సినిమా నుంచి వచ్చిన కొన్ని ఎవర్ గ్రీన్ ఎంటర్టైనర్ చిత్రాల్లో యాక్షన్ కింగ్ అర్జున్ అలాగే నటుడు జగపతి బాబు కాంబినేషన్ లో వచ్చిన మంచి ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రం హనుమాన్ జంక్షన్ కూడా ఒకటి. అందులో కామెడీ సీన్స్ కానీ ఎమోషన్స్ ఇలా అన్ని రకాలుగా తెలుగు ఆడియెన్స్ ని అలరించి ఎంతగానో ఆకట్టుకుంది. మరి ఇలాంటి కమర్షియల్ ఎంటర్టైనర్ కి సీక్వెల్ అంటే దానిలోని సోల్ ని పోగొట్టకుండా తీయడం ఒకింత కష్టమే.. మరి ఈ సీక్వెల్ పై అర్జున్ సార్జా లేటెస్ట్ గా ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. హనుమాన్ జంక్షన్ 2 చేయాలని తనకి కూడా ఉందని. దీనిపై జగపతి బాబుని కలిసినపుడు మాట్లాడిన సమయంలో తాను కూడా అదే అన్నాడు కానీ మంచి కథ సెట్ అవ్వాలని.. ఒకవేళ ఎవరైనా మంచి కథతో వస్తే తానే దర్శకత్వం వహించి నిర్మాణం వహించేందుకు సిద్ధం అని తన కూతురు ఐశ్వర్య అర్జున్ తెరంగేట్రం చేస్తున్న 'సీతా పయనం' సినిమా రిలీజ్ ఇంటర్వ్యూలో తెలిపారు. సో ఈ ఎంటర్టైనింగ్ సీక్వెల్ కి పాజిటివ్ వైబ్స్ ఉన్నాయి కానీ కథ సెట్ అవ్వాల్సి ఉంది.

## మెగా వారసుల నామకరణం చేసిన రామ్ చరణ్, ఉపాసన దంపతులు

మెగా పవర్స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు ఇటీవల కవల పిల్లలకు (బాబు మరియు పాప) జన్మనివ్వడం తో మెగా అభిమానుల్లో సందడి నెలకొంది. ఈ శుభకార్యం తో మెగా కుటుంబంలో వెలుగులు నిండాయి. తాజాగా ఈ చిన్నారుల బారసాల వేడుకను సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ జంట, తమ పిల్లలకు పెట్టిన అర్థవంతమైన పేర్లు అధికారికంగా వెల్లడించారు.

వారసుడికి 'శివ్రామ్' అని నామకరణం చేశారు. ఈ పేరు సాక్షాత్తు ఆ పరమశివుడు మరియు శ్రీరాముడి పేర్ల కలయికగా రూపొందింది. ఇది అపారమైన శక్తిని, భక్తిని మరియు ధర్మాన్ని సూచిస్తుంది. ఇక పాపకు 'అన్వీర దేవి' అనే పేరును ఖరారు చేశారు. ధైర్యం మరియు దైవిక శక్తి కలిగిన పేరుగా ఇది అభిమానుల మనసు గెలుచుకుంటుంది. రామ్ చరణ్ దంపతులకు ఇప్పటికే 'క్లిన్ కారా కొణిదెల' అనే కుమార్తె ... నుండి స్ఫూర్తి పొంది ఆ పేరును నిర్ణయించారు. ఇప్పుడు కవలలకు కూడా ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక విలువలు ఉట్టిపడేలా పేర్లు పెట్టడం పట్ల నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.



## నేచురల్ స్టార్‌తో వెంకీ అట్లూరి మూవీ.. సెట్ అయ్యేనా..?

దర్శకుడు వెంకీ అట్లూరి 'లక్కీ భాస్కర్' సినిమాతో బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేశారు. దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వచ్చిన ఈ చిత్రం కేవలం తెలుగులోనే కాకుండా తమిళ, మలయాళ, హిందీ భాషల్లో కూడా ఘనవిజయం సాధించింది. దీనితో వెంకీ అట్లూరి పేరు దేశవ్యాప్తంగా మారుమోగిపోయింది. ప్రస్తుతం ఆయన కోలీవుడ్ స్టార్ సూర్యతో 'సూర్య 46' అనే క్రేజీ ప్రాజెక్ట్ను పట్టాలెక్కించారు. ఇది వయసులో చాలా వ్యత్యాసం ఉన్న ఒక జంట మధ్య సాగే విభిన్నమైన ప్రేమకథగా రూపొందుతోంది. సూర్య సినిమా తర్వాత వెంకీ అట్లూరి నేచురల్ స్టార్ నానితో పనిచేసే అవకాశం ఉన్నట్లు ఇండస్ట్రీలో వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం నాని 'ది ప్యారడైజ్' షూటింగ్లో తలమునకలై ఉన్నారు. అయితే, ఈ సినిమా నిర్మాణం అనుకున్న దానికంటే కొంత ఆలస్యమవుతోంది. ఈ గ్యాప్లోనే వెంకీ అట్లూరి తన తదుపరి కథను నానికి వినిపించినట్లు, దానికి నాని కూడా సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

నాని ఇప్పటికే 'సాహో' ఫేమ్ సుజీత్తో ఒక భారీ యాక్షన్ చిత్రాన్ని లైన్లో పెట్టారు. ఒకవేళ వెంకీ అట్లూరి ప్రాజెక్ట్కు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, నాని ఏ సినిమాను ముందుగా పూర్తి చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. సుజీత్ మరియు వెంకీ సినిమాలను ఒకేసారి చేస్తారా లేక ఒకదాని తర్వాత ఒకటి చేస్తారా అన్నది వేచి చూడాలి.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No:19, IDA Balanagar, Medchal-Malkajgiri Dist, Hyderabad-500037.Telangana state and Published From : Samrat Complex, Block A , Flat No : 8A, Saifabad, OPP : A G Office, Beside: Aranya Bhavan, Hyderabad, Pin : 500004, Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952.